# ఫలితాల బడ్జెట్
# 2012 - 2013

## మహిళ, శిశు, వికలాంగుల మరియు
## వయోవృద్ధుల శాఖ


**వి. సునితా లక్ష్మా రెడ్డి**

ఇందిరా క్రాంతి పథం, పించన్లు, స్వయం సహాయక సంఘాలు, మహిళా అభివృద్ధి,
శిశు సంక్షేమం, వికలాంగుల మరియు బాలనేరస్థుల సంక్షేమ శాఖామాత్యులు

# విషయ సూచిక


| సంఖ్య | విషయం | పేజీ నెం. |
|---|---|---|
| 1. | మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ | 2-64 |
| 2. | వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ | 65-104 |
| 3. | బాల నేరస్థుల సంక్షేమం, సంస్కరణల సర్వీసులు, వీధి బాలల సంక్షేమం | 105-120 |

# అధ్యాయం - I

# 2012-13 ఫలితాల బడ్జెటు

# మహిళాభ్యుదయం మరియు శిశు సంక్షేమ శాఖ (శాఖాధిపతి)

# ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

## I. పరిచయము :

మహిళలు, శిశువుల అభివృద్ధి సంక్షేమాన్ని చూడడానికి దేశంలో ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసిన కొన్ని రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.

1973 నుండి మహిళా, శిశుసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టినప్పటికీ మహిళలు, పిల్లల పాలసీలను పటిష్టంగా రూపొందించి, అమలుపరచడం కోసం, వారి సంక్షేమం కోసం ఉద్దేశించిన వివిధ కార్యక్రమాల మూల్యనిర్ధారణ కోసం 1987లో సచివాలయంలో ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడమయింది.

ఈ శాఖ చేపట్టే వివిధ రకాలయిన పనులను స్థూలంగా మూడు అంశాల క్రింద వర్గీకరించడమయింది.

1. సమగ్ర శిశు అభివృద్ధి సేవల కార్యక్రమాన్ని (ఐ.సి.డి.ఎస్) అమలు చేయడం 387 ప్రాజెక్టులతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జనరంజకం చేయడం.
2. రక్షణ, సంరక్షణ అవసరమున్న మహిళలు, శిశువుల సంక్షేమం కోసం సంస్థలను నిర్వహించడం
3. మహిళ, శిశువులకు సంబంధించిన వివిధ సంరక్షణ/సంక్షేమ, సాధికార అంశాలను అమలుచేసి పర్యవేక్షించడం.

## II. వ్యవస్థ స్వరూపం :

శాఖకు రాష్ట్ర ప్రధాన కార్యస్థానంలో కమీషనరు / డైరెక్టరు అధిపతిగా ఉంటారు. ఆయనకు మహిళాభ్యుదయం, శిశు సంక్షేమశాఖలోని వివిధ అంశాలకు సంబంధించిన 18 విభాగాలతో 5 గురు జాయింట్ డైరెక్టర్లు, 5 గురు అసిస్టెంట్ డైరెక్టర్లు, ఇద్దరు అకౌంట్స్ ఆఫీసర్స్, ఇద్దరు అసిస్టెంటు అకౌంట్స్ ఆఫీసర్స్ సహాయపడతారు.

**ఎ. ప్రాంతీయ కార్యాలయాలు :**

విశాఖపట్టణం, ఏలూరు, ఒంగోలు, కర్నూలు, వరంగల్లు, హైదరాబాద్, ప్రధాన కార్యస్థానాలుగా ఆరు జోనులలో 6 గురు ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. వీరు వారి సంబంధిత జోనులలో మహిళలు, పిల్లలకు సంబంధించిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు పరచడాన్ని పర్యవేక్షిస్తారు. ప్రతి రీజియన్ అధికార పరిధి మూడు నుండి ఆరు జిల్లాల వరకు వుంటుంది.

**బి. ప్రాజెక్టు డైరెక్టర్ల కార్యాలయం :**

23 జిల్లాలలో జిల్లా మహిళా, శిశు అభివృద్ధి ఏజన్సీ జిల్లా ఐ.సి.డి.ఎస్. విభాగాలకు ప్రాజెక్టు డైరెక్టర్లు అధిపతులుగా వుంటారు. జిల్లాలోని మహిళా, శిశు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వివిధ పథకాలను ఐసిడిఎస్ కార్యక్రమాలను అమలు పరచడానికి మహిళా, శిశు సంక్షేమ సంస్థల పర్యవేక్షణలో డిడబ్ల్యు, సిడిఎ ప్రాజెక్టు డైరెక్టరుకు సహాయపడడానికి డిడబ్ల్యు, సిడిఎలో ఒక అసిస్టెంటు ప్రాజెక్ట్ డైరెక్టరు వుంటారు. ఒక్కొక్క జిల్లాలో 10 నుండి 24 వరకు ఐసిడిఎస్ ప్రాజెక్టులు వుంటాయి. ప్రతి ప్రాజెక్టుకు సిడిపిఓ అధిపతిగా వుంటారు.

**సి. ప్రాజెక్టులు :**

ప్రస్తుతం రాష్ట్రంలో 387 ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ప్రతి ప్రాజెక్టుకు ఒక సిడిపిఓ గానీ లేదా ఎసిడిపిఓ గాని అధిపతిగా వుంటారు. సెక్టర్లుగా పిలిచే చిన్న యూనిట్లద్వారా ఒక్కొక్క ప్రాజెక్టును నిర్వహించడమవుతుంది. సెక్టరుకు సూపర్‌వైజరు అధిపతిగా వుంటారు. అంగన్‌వాడీకేంద్రం ఆధారంగా ప్రాజెక్టును 5 నుండి 8 సెక్టార్లుగా విభజించడం జరిగింది. ఒక్కొక్క సెక్టారులో సగటున 25 అంగన్ వాడి కేంద్రాలు ఉంటాయి. ఒక్కొక్క అంగన్‌వాడి కేంద్రాన్ని అంగన్ వాడీ హెల్పరు సహాయంతో అంగన్‌వాడీ వర్కరు నిర్వహిస్తారు. ప్రస్తుతం, రాష్ట్రంలో 80,481 మెయిన్ అంగన్‌వాడి కేంద్రాలు, 10826 మిని అంగనవాడి కేంద్రాలు ఉన్నాయి.

## III. సంస్థలు:

ఈ శాఖ క్రింద ఏర్పాటు చేసిన సంస్థలు మహిళలు, పిల్లలకు ఈ దిగువ తెలియజేసినట్టి సర్వీసులను సమకూరుస్తాయి.

## ఎ. మహిళా సంస్థలు:

ఈ పథకం క్రింద 34 సంస్థలు పనిచేస్తున్నాయి. వీటిలో ప్రధానంగా సర్వీసు హోమ్‌లు, స్టేట్ హోమ్‌లు, రెస్క్యూ సదనాలు, వర్కింగు వుమెన్ హాస్టలు, వృద్ధుల శరణాలయాలు, కళాశాల బాలికల హాస్టళ్ళు ఉన్నాయి.

ప్రతి మహిళపై వర్కింగు వుమెన్ హాస్టలులోని విద్యార్థుల మినహా ఈ శాఖ ఆహారం కాస్మెటిక్స్‌ల కోసం నెలకు రూ.535/-లను ఖర్చు చేస్తున్నది. కాగా వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లలోని మహిళల విషయంలో, సహకార యాజమాన్యం క్రింద హాస్టళ్లను నిర్వహించడమవుతున్నది. అంతేకాక, కాషన్ డిపాడిట్‌గా రూ. 200/-ల మొత్తాన్ని వసూలు చేయడమవుతున్నది.

## 1. రెస్క్యూ హోం:

పోలీసులచే రక్షింపబడి న్యాయస్థానంలో విచారణ ఎదుర్కొంటూ ఉన్న మహిళబిలకు వసతిని కల్పించడానికై ఎస్.ఐ.టి.ఏ. చట్టం (వ్యభిచార కార్యకలాపాల నిరోధక చట్టం) క్రింద రెస్క్యూ హోం (సహాయక శిబిరం)ను మంజూరు చేసి విచారణా కాలంలో వారికి రక్షణను కల్పించడం జరుగుతుంది. ఈ శిబిరానికి 30 మందికి వసతిని కల్పించే సామర్థ్యం ఉంది. వారు అక్కడ ఉన్న సమయంలో వారికి ఉచితంగా ఆశ్రయం, ఆహారం, బట్టలు, వైద్య రక్షణ, నైపుణ్యతాభివృద్ధిలో శిక్షణను అందించడం జరుగుతుంది.

## 2. సర్వీసు సదనాలు:

50 నుండి 150 మంది మహిళలు, 25 నుండి 65 మంది పిల్లలను చేర్చుకునే సామర్థ్యంతో 5 హోంలు ఉన్నాయి. అనాథలు, సాంఘికంగాను, ఆర్థికంగానూ వివక్షకు గురైన వర్గాలకు చెంది ఉండి 18-45 సంవత్సరాల వయస్సులో ఉన్న మహిళలకు పునరావాసం కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం. వారికి ఉచితంగా ఆహారం, ఆశ్రయం, బట్టలను అందించడం జరుగుతుంది. 3 సంవత్సరాల పాటు వారు ఈ హోంలలో ఉండవచ్చును. ఈ సమయంలో వారు వివిధ వృత్తులలో స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవడానికై వారికి అవసరమైన నైపుణ్యతా శిక్షణను, నియత విద్యను అందించాలి.

సాధారణంగా జిల్లా పరిపాలనా యంత్రాంగం పోలీసు శాఖ ఈ అభ్యర్థులను పంపిస్తుంది.

## 3. స్టేట్ హోంలు:

ఒక్కొక్క దానిలోనూ 75 మంది మహిళలు, 25 మంది పిల్లలను చేర్చుకునే సామర్థ్యంతో రాష్ట్రంలో 4 హోంలున్నాయి. సంస్కరణాలయాల నుండి విడుదల చేయబడ్డ మహిళలు, ఆపదలో ఉన్న మహిళల కోసం ఈ హోంలను ఉద్దేశించడం జరిగింది. వారికి ఉచితంగా ఆహారాన్ని, ఆశ్రయాన్ని, దుస్తులను అందించడం జరుగుతుంది. 3 సంవత్సరాల పాటు వారు వీటిలో ఉండవచ్చును. వారు ఈ హోంలో ఉండే సమయంలో నియత విద్య, ఉపాధి ప్రాధాన్యతగల శిక్షణను వారికి అందించవలసి ఉంటుంది.

బాల్య వివాహాలు, మానభంగం, కిడ్నాపింగ్ వంటి వివిధ కేసుల క్రింద పోలీసు వారు అత్యధిక మంది అభ్యర్థులను పంపడం జరుగుతుంది.

లభ్యంగా ఉన్న బడ్జెట్ నుండి ఒక్కొక్క ఇన్‌మేట్‌కు సంవత్సరానికి ఒక డ్రస్‌ను, ఒక బెడ్‌షీట్‌తో మంచాన్ని, ఒక దుప్పటి, కాస్మొటిక్స్ వంటి ఇతర వస్తువులను అందించడం జరుగుతుంది. అనేక హోంలు విరాళాలను సేకరిస్తూ అదనంగా మరొక డ్రస్‌ను సమకూర్చుతున్నాయి.

ఈ మహిళలకు చెందిన చిన్న పిల్లలను స్టేట్ హోంకు అనుబంధంగా ఉన్న ప్రీ-స్కూల్ కేంద్రంలోకి చేర్చుకోవడం జరుగుతుంది. 5 సంవత్సరాల పైబడిన పిల్లలను దగ్గరలో ఉన్న చిల్డ్రన్ హోంలో చేర్చడం జరుగుతుంది.

ప్రస్తుతం అన్ని హోంలు నియత విద్యను, టైలరింగు, చేతికుట్లు, ఇటాలియన్ లేసు పని, చాపలను తయారు చేయడంలో శిక్షణ వంటి ఉపాధి ప్రాధాన్యతా శిక్షణను అందిస్తున్నాయి.

## 4. వర్కింగ్ మహిళా హాస్టళ్లు:

రాష్ట్రంలో 16 వర్కింగు మహిళా హాస్టళ్ళు పని చేస్తున్నాయి. సహకార ప్రాతిపదికపై స్వయం పోషకంగా ఈ హాస్టళ్ళు నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీల చెల్లింపుపై మధ్యతరగతి వర్కింగ్ మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో రూ. 4000/-ల కంటే తక్కువ నెలసరి ఆదాయం ఉన్నవారికి పట్టణ ప్రాంతాలలో రూ. 5000/- కంటే తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ హాస్టళ్ళలో ప్రవేశానికి అర్హత ఉంటుంది. అన్ని హాస్టళ్ళు 40-80 మంది ఇన్‌మేట్లకు ప్రవేశాన్ని కల్పించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.

## 5. వయోవృద్ధ మహిళలకు సదనాలు:

రాష్ట్రంలో ఈ శాఖకు చెందిన రెండు వయోవృద్ధుల సదనాలు అంటే హైదరాబాద్ వెంగళరావు నగర్‌లో ఉన్న సర్వీసు హోం భవన ప్రాంగణంలో ఒకటి, చిత్తూరులో మరొకటి పని చేస్తున్నాయి. ఒక్కొక్కటి 30 మందిని చేర్చుకునే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. 60 సంవత్సరాలకు పైబడిన మహిళలకు వారి జీవితం కాలం మొత్తం ఉచితంగా వసతి, భోజనం, దుస్తులను ఇవ్వడం జరుగుతుంది.

## 6. కళాశాల బాలికల సదనాలు :

రాష్ట్రంలో కళాశాల బాలికల కోసం 6 సదనాలు వున్నాయి. ఈ సదనాలు 30-60 మందిని చేర్చుకునే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. 10వ తరనిగతి ఉత్తీర్ణులైన 15-20 సంవత్సరాల మధ్య వయసు ఉన్న బాలికలను ఈ సదనాలలో చేర్చుకుంటున్నారు. చిల్డ్రన్ హోంలో ఉన్న ఇన్‌మేట్లకు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఈ సదనాలలో చేర్చుకోవడం జరుగుతుంది. ఈ సదనాలలో గరిష్టంగా 5 సంవత్సరాల వరకు ఉండవచ్చును. ఈ సమయంలో వారికి ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, దుస్తులను సమకూర్చడం జరుగుతుంది.

## బి) శిశు సదనాలు :

### ఆలనా పాలనా అవసరం వున్న పిల్లలు:

అనాధ, పాక్షికానాధ బాలికలు, అశక్తులైన తల్లిదండ్రులు, మాజీ సైనికోద్యోగుల పిల్లల కోసం ఈ శిశు సదనాలను ఉద్దేశించడమైనది. 6-10 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లలను ప్రత్యేక సందర్భాలలో, 12 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ప్రవేశం కల్పించడం జరుగుతుంది. ఎపిల్లలు 10వ తరగతి ఉత్తీర్ణులయ్యే వరకు లేదా 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు ఏది ముందైతే అప్పటివరకు భోజనం, వసతి, దుస్తులను, వైద్య సదుపాయాన్ని అందించడం జరుగుతుంది. 13-6-2009 తేదీ గల డబ్ల్యుడిసిడబ్ల్యు & డిడబ్ల్యు (జెజె) శాఖ ఎంఎస్ నెం. 17 జిఓ ద్వారా చదువుకునే పిల్లలకు 7వ తరగతి వరకు ఒక్కొక్కరికి రూ. 475 చొప్పున, 8-10వ తరగతి వరకు ఒక్కొక్కరికి నెలకు రూ. 535 చొప్పున భోజన ఛార్జీలను మంజూరు చేయడం జరిగింది. 9-1-2011 తేదీ గల మహిళా, శిశు, అశక్తులైన వృద్ధ పౌరుల (జెజె) సంక్షేమ శాఖ ఎంఎస్ నెం. 1 జిఓ ద్వారా కాస్మొటిక్ ఛార్జీలను నెలకు రూ. 25 నుండి 75 వరకు పెంచడం జరిగింది. ఒక్కొక్క సదనంలో 60-150 మందిని చేర్చుకోవడానికి అనుమతించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 81 శిశు సదనాలు పనిచేస్తున్నాయి.

పిల్లల సంపూర్ణ విజ్ఞానాభివృద్ధికి కొన్ని వినూత్న పథకాలను ఈ పిల్లల సదనాలలో ప్రవేశ పెట్టడం జరిగింది. అవేవంటే కంప్యూటర్ శిక్షణ/క్రీడలు, యోగా / 6 నుండి 10వ తరగతి వరకు ప్రత్యేక శిక్షణ / బుక్స్ అండ్ గైడ్లు, సృజనాత్మక కళలలో శిక్షణ వంటివి.

## IV. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలి, హైదరాబాద్ :

వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల క్రింద ఎన్‌జిఓలు/విఓలకు సహాయం అందించే లక్ష్యంతో కేంద్రసాంఘిక సంక్షేమ మండలిని 1953లో ఏర్పాటు చేయడమయింది. కేంద్రపాలిత ప్రాంతంతో సహా దేశం మొత్తంలో 33 రాష్ట్ర మండలులు వున్నాయి. ఎ.సి.ఎస్.ఎస్. డబ్ల్యూ.బి.ని 1954లో ఏర్పాటు చేయడమయింది.

మహిళలు, పిల్లల రక్షణ, సామర్థ్య రూపకల్పన, సాధికారత నిమిత్తం సర్వీసులను సమకూర్చే ఒక జాతీయ సంస్థగా కృషి చేస్తున్నందున దీనిని ఒక ప్రగతిశీల సంస్థగా గుర్తించవలసి వుంటుంది. న్యాయ, మానవ హక్కులు, బాలికల గురించి ప్రజల్లో అవగాహనను పెంచడాన్ని, వారిని ప్రభావితం చేసే సాంఘిక దురాచారాలపై శిబిరాలను నిర్వహించడాన్ని ఇది ఆపేక్షిస్తుంది. ఎన్‌జిఓలతో పటిష్ట సంబంధాలను నిర్వహించడానికి కూడా పని చేస్తుంది.

స్వచ్ఛంద తత్వ భావనను ప్రవేశపెట్టడానికి మానవహిత విధానంతో కూడా సి.ఎస్.ఎస్.డబ్ల్యు.బి వ్యవహరిస్తున్నది.

కొత్తగా వచ్చే రంగాలలో మహిళల, పిల్లల నూతన సవాళ్ళను ఎదుర్కోవడానికి జెండర్ నిర్దిష్ట విధాన ప్రారంభ చర్యలను ఇది పెంపొందిస్తుంది. వర్తించని రంగాలలో పథకాలను విస్తరించడానికి ఎన్‌జిఓలను ప్రేరేపిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మండలి క్రెచ్, కుటుంబ సలహా కేంద్రం, అవగాహన కల్పన కార్యక్రమం, మహిళా సంక్షేమ హాస్టళ్ళు, కండెన్డ్స్ కోర్సు మున్నగువంటి కార్యక్రమాలను అమలుపరుస్తున్నది. కేంద్ర ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ క్రింద పనిచేసే కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి నుండి నూటికి నూరు శాతం ఆర్థిక సహాయంతో ఎన్‌జిఓలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ అమలు పరుస్తున్నాయి.

24.12.1969 తేది విద్యాశాఖ జిఓఎంఎస్ నెం. 841 ద్వారా సహాయక గ్రాంటుగా ఎ.పి.ఎస్.ఎస్.డబ్ల్యు.బి.లోని 50 శాతం పరిపాలక వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తున్నది.

## V. ఆంధ్ర ప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సహాయ సంస్థ, హైదరాబాద్:

ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సహాయ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థగా ఉండి, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం శాఖలు ఒక భాగంగా పనిచేస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారకత లక్ష్యంతో 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థల చట్టంలోని 7వ విభాగపు నిబంధన క్రింద టి.ఎ. నెం. 693/75 ద్వారా 18-03-1975న 1975వ సంవత్సరంలో ఈ సంస్థను రిజిస్ట్రర్ చేసి, ఏర్పాటు చేయడమయింది. అయితే, 1987వ సంవత్సరంలో, ఈ రాష్ట్రంలోని 23 జిల్లాలోని ప్రతి జిల్లాకు 1 చొప్పున జిల్లా రిసోర్సు కేంద్రాలను ఏర్పాటు చేసిన తరువాత మాత్రమే 1987 ఎపిడబ్ల్యు సిఎఫ్‌సి పాత్రను విస్తృత పరచటమయింది. ఈ సెంటర్లను దుర్గాబాయ్ మహిళ శిశు వికాస కేంద్రాలు (మహిళా శిక్షణా కేంద్రాలు)గా పేర్కోన్నదవుతుంది. ఈ ప్రతి ఒక్క సెంటరును అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో సుమారు 10 ఎకరాల విస్తరణలో ఏర్పాటు చేయడం అయింది. ఈ సంస్థను ప్రారంభించిన అప్పటి నుండి సంస్థ తన లక్ష్యం దిశగా చురుకుగా పనిచేస్తుంది. గత సంవత్సరాలలో గణనీయమైన ప్రగతిని సాధించి ప్రతి ఒక్కరికి తోడ్పాటును సహాయాన్ని అందించటంతో పాటు మంచి ఫలితాలను సాధించేందుకు స్థిరంగా ప్రయత్నిస్తుంది.

### సంస్థ ప్రధాన కార్యకలాపాలు :

- ❖ మహిళా వికాస కేంద్రాల ద్వారా గ్రామీణ మహిళలకు నిర్మాణాత్మక సామర్థ్య నిర్వహణా శిక్షణలు.
- ❖ వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ళను ఏర్పాటు చేసి నిర్వహించటం,
- ❖ ఎన్.జి.ఓ.ల యొక్క కార్యక్రమాలను సమన్వయపరచటం,
- ❖ మార్కెటింగు.

### రాష్ట్రంలోని మహిళా వికాస కేంద్రాల ఉమ్మడి కార్యకలాపాలు:

- ❖ వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలు
- ❖ ఔత్సాహిక పారిశ్రామిక తత్వంతో కూడిన అభివృద్ధి కార్యక్రమాలు (ఇడిపి)

- అవగాహన కల్పించే కార్యక్రమాలు
- ప్రదర్శన కార్యక్రమాలు
- ఉత్పత్తి యూనిట్లు
- సమగ్ర బాల కార్మికుల పునరావాస కార్యక్రమం
- అంగన్‌వాడి శిక్షణ కేంద్రం (ఏడబ్ల్యుటిసిలు)
- ఇంక్యుబేటర్లు
- మదర్ యూనిట్లు
- వ్యాపార సలహా కేంద్రాలు
- భూమి వినియోగం
- మార్కెటింగు

ఎపిడబ్ల్యుసిఎఫ్‌సిలో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం మందికి నూరు శాతం బడ్జెటును సమకూర్చింది.

## VI. రాష్ట్ర మహిళా కమీషన్ :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళ స్థితిని మెరుగు పరచడానికి, మహిళలను బాధిస్తున్న అనుచిత చర్యలను గురించి అందుకు సంబంధించిన విషయాలు, సంఘటనల గురించీ దర్యాప్తు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్‌ను ఏర్పటు చేయడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1998లో 9వ చట్టం అనే ఒక చట్టాన్ని చేసి 1998, మార్చి 19వ తేదీన గెజిటు నెం.11లో ప్రచురించింది.

ప్రభుత్వం కమీషన్‌ను ఏర్పాటుచేసి, ఈ క్రింద సిబ్బంది విధానతోపాటు ఛైర్‌పర్సన్, సభ్యులను నియమించేందుకు ఆదేశించింది.

| | | |
|---|---|---|
| 1. ఛైర్‌పర్సన్ | - | 1 |
| 2. సభ్యులు | - | 6 |
| 3. కమిషన్‌కు కార్యదర్శి | - | 1 |
| 4. విభాగ అధికారులు | - | 2 |
| 5. స్టెనో - టైపిస్టులు | - | 2 |
| 6. అటెండర్లు | - | 3 |

2012 జనవరి వరకు సివిలు విషయాలపై 575 కేసులు అందాయి. 425 కేసులను మూసివేయడం జరిగింది. 150 కేసులు పరిశీలనలో ఉన్నాయి.

మహిళలపై జరిగిన మోసపూరిత విధానాలను విచారణ చేయడానికి, ఒక జ్యుడీషియల్ కోర్టుగా మహిళలకు సంబంధించిన అంశాలను దర్యాప్తు చేయడానికి లేదా దర్యాప్తు నిర్వహించడానిక కమిషన్‌కు పూర్తి అధికారం వుంది. మహిళలకు సంబంధించిన చట్టాలలోని అసమానతలను, లోటు పాట్లని ప్రస్తావించడం, అట్టి నియామకాలు, ప్రొమోషన్లలో మహిళలకు సమాన అవకాశాలను కల్పించేలా చూడడం, కోర్టులో చట్టాల అమలు, రిక్రూట్‌మెంట్ అంశాలను పర్యవేక్షిస్తుంది. రాష్ట్ర మహిళా కమిషన్‌లో పని చేస్తున్న సిబ్బంది వేతనాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటు కేటాయిస్తున్నది.

## VII. శాఖ పథకాలు, కార్యక్రమాలు:

### ఎ) సమగ్ర శిశు అభివృద్ధి సేవలు (ఐసిడిఎస్):

ఈ శాఖ ఐసిడిఎస్ కార్యక్రమాన్ని 387 ఐసిడిఎస్ ప్రాజెక్టులతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేసింది. భారత ప్రభుత్వం 19 అదనపు ప్రాజెక్టులను మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి పరిపాలకాపరమైన మంజూరు ఉత్తర్వులరి ఇంకా రావలసి ఉంది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా క్రింది సేవలను అందించడమవుతున్నది.

ఎ. అనుబంధ పౌష్టికాహార కార్యక్రమం.

బి. పిల్లలకు పాఠశాల పూర్వ విద్య.

సి. టీకాలు వేయడం, } సామజిక, సంబంధిత లైను శాఖల క్రియాశీలక సహకారంతో

డి. ఆరోగ్య పరీక్షలు } ఈ సేవలను అందించడం జరుగుతున్నది.

ఇ. రిఫరల్ సేవలు.

ఎఫ్. పిల్లలు, మహిళలు, కిశోర బాలికలకు ఆరోగ్య పౌష్టికాహార విద్య.

### తప్పనిసరి లక్ష్యాలు విధాన రూపకల్పన :

- ఆరు సంవత్సరాల వయస్సు పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం.
- తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్యలను తగ్గించడం.
- శిశు మరణాల రేటును తగ్గించడం.

- మాతృ సంబంధ మరణాల రేటును తగ్గించడం.
- పౌష్టికాహారం, ఆరోగ్యం గురించి తల్లులకు అవగాహన కల్పించడం.
- 6 సంవత్సరాలలోపు పిల్లలలోను, తల్లులలోను ఏనీమియా, విటమిన్ 'ఎ' లోపం, అయోడిన్ లోపాన్ని తగ్గించడం.
- పోషణ పద్ధతులను మెరుగుపరచడం.
- పై లక్ష్యాలను సాధించడానికి, 6 సంవత్సరాలలోపు పిల్లలకు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అనుబంధ పౌష్టికాహార కార్యక్రమాన్ని సమకూర్చడమయింది.

మునుపటి సంవత్సరాలలో లబ్ధిదారుల వర్తింపు ఈ క్రింది విధంగా ఉంది.

| సంవత్సరం | ప్రాజెక్టులు | అంగన్‌వాడి కేంద్రాల సంఖ్య | లబ్ధిదారులు | | |
|---|---|---|---|---|---|
| | | | మహిళలు | పిల్లలు | మొత్తం |
| 2009-2010 | 385 | 73,352 | 11,48,022 | 50,49,641 | 61,97,663 |
| 2010-2011 | 387 | 79,362 | 12,21,544 | 50,50,579 | 62,72,123 |
| 2011-2012 | 387 | 85,946 | 14,29,521 | 52,97,135 | 67,26,656 |

## 1. అనుబంధ పౌష్టికాహార కార్యక్రమం (ఎస్ఎన్‌పి):

ఐసిడిఎస్ క్రింద అందించే ప్రధాన సేవలలో పౌష్టికాహార కార్యక్రమం ఒకటి. రాష్ట్రంలో స్థూలంగా మూడు రకాల అనుబంధ ఆహారాన్ని 387 ఐసిడిఎస్ ప్రాజెక్టులలోని లబ్ధి దారులకు (ఒక్కొక్క కేంద్రంలో 76 మంది లబ్ధిదారులు) ఇవ్వడమవుతున్నది.

| క్ర. సం. | ఆహార రకం | ప్రాజెక్టులు | అంగన్‌వాడి కేంద్రాల సంఖ్య | లబ్దిదారులు |
|---|---|---|---|---|
| 1. | రెడీటు ఈట్ (ఆర్‌టిఇ) ఆహారం | 220 | 51,467 | 32,97,006 |
| 2. | లోకల్ ఫుడ్ మోడల్ (ఎల్ఎఫ్ఎం) | 158 | 38,123 | 21,76,268 |
| 3. | కమ్యునిటీ మేనేజ్డ్ ఎస్ఎన్‌సి (లోకల్‌ఫుడ్) | 02 | 578 | 38,773 |
| 4. | ఎన్‌జిఓలు (నంది ఫౌండేషన్-05,<br>అక్షయ పాత్ర-2) | 07 | 907<br>232 | 89,860<br>23,789 |
| | **మొత్తం** | **387** | **91,307** | **56,25,696** |

ఎస్ఎన్‌పి అంశం క్రింద ప్రయోజనం పొందే లబ్దిదారుల కేటగిరీ వారీ, వయస్సు వారీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

| | | |
|---|---|---|
| 0 - 3 సంవత్సరాల వయస్సు పిల్లలు | - | 25,12,944 |
| 3 - 6 సంవత్సరాల వయస్సు పిల్లలు | - | 17,50,743 |
| గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు | - | 13,62,009 |
| **మొత్తం** | - | **56,25,696** |

**ఎ. ఖర్చు :**

ఐసిడిఎస్ పథకం క్రింద ఎస్ఎన్‌పి అమలుకు సంబంధించిన ఖర్చు ప్రమాణాలను కేంద్ర ప్రభుత్వం సవరించి, సవరించిన రేట్లను తెలియజేసింది. కేంద్ర ప్రభుత్వం సవరించిన ప్రమాణాల ప్రకారం ఐసిడిఎస్ క్రింద ఎన్ఎస్‌సిపై అయ్యే ఖర్చును భరించడానికి 9-6-2009 తేదీగల మహిళాభ్యుదయం, శిశుసంక్షేమం, వికలాంగుల సంక్షేమశాఖ జిఓ ఆర్‌టి నెం. 176 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. రేట్లను ఈ క్రింది విధంగా పెంచడమయింది.

రోజుకు ఒక్కొక్క పిల్లవానికి రూ. 4/-ల చొప్పున
రోజుకు ప్రతి వయోజనుడుకి రూ. 5/-ల చొప్పున
} సంవత్సరంలో 300 పోషణ రోజులు వర్తింపు చేయడం జరిగింది.

పౌష్టికాహారలోపం గల పిల్లలకు ఒక్కొక్కరికి రూ. 6/-ల చొప్పున

సవరించిన ప్రమాణాల ప్రకారం అదనపు అవసరాలను తీర్చడాజినికై 25-9-2009 తేదీ గల డబ్ల్యుడిసిడబ్ల్యు & డిడబ్ల్యు (ఐసిడిఎస్-ఎ1) శాఖ ఆర్‌టి నెం. 303 జిఓ ద్వారా ప్రభుత్వం స్నాక్స్ వంటి ఆహారం పదార్థాలు మొదలైన వాటితో సహా గుర్తించిన ఆహార పదార్థాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

6 నెలల నుండి 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు మూడు రకాల ఫుడ్ మోడళ్లను ఇవ్వడమయింది.

**1.** ఎ. ఏపిఫుడ్స్ చే సరఫరా చేయబడిన ఆర్‌టిఇ/ మోడర్న్ థెరపాటిక్ ఫుడ్.

బి. ఏసిఫుడ్స్ చే సరఫరా చేయబడిన మూడురకాల హాట్‌కుకుడ్ ఫుడ్ ప్రిమిక్సెస్.

1. హల్వా మిక్స్;
2. కిచిడి మిక్స్;
3. ఉప్మా మిక్స్;

## 2. లోకల్‌ఫుడ్ మోడల్ :

జిల్లా కొనుగోలు కమిటీల ద్వారా ప్రాజెక్టు డైరెక్టర్లు రేషన్‌ను సరఫరా చేయడమయింది.

1. హాట్ పొంగల్;
2. గోధుమ రవ్వ కిచిడి;

3 - 6 సంవత్సరాల వయోవర్గంలోని బాలలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా వేడిగా వున్న ఆహారాన్ని సరఫరా చేయడమయింది.

పై వాటికి అదనంగా వారానికి రెండు గ్రాంట్లను లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతున్నది.

## 3. సామాజిక నిర్వహణ అనుబంధ పౌష్టికాహార కార్యక్రమం (సిఎంఎస్ఎన్‌పి):

మదర్స్ గ్రూపులచే జొన్న మిక్స్‌ను సరఫరా చేయడమయింది. 6 నెలలు - 3 సంవత్సరాల పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ఇంటికి రేషనును 15 రోజులకొకసారి ఇవ్వడమవుతున్నది. వేడిగా ఉన్న ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో 3-6 సంవత్సరాల పిల్లలకు ఇవ్వడమవుతున్నది.

4. 7 ఐసిడిఎస్ ప్రాజెక్టులకు ఎన్‌జిఓలు ఆహారాన్ని సరఫరా చేస్తున్నాయి.

ఎ) ఫైన్ రైస్ & వెజ్ సాంబార్ బి) ఫైన్ రైస్ & పాలక్ దాల్

సి) స్వీట్ రైస్ & కర్డ్ రైస్ డి) కిచిడి ఇ) పులావ్ & కుర్మా

ఎఫ్) హాట్ ధాలియా జి) ఇడ్లీ సాంబార్

**ఐ. రేషన్ పరిమాణం :** సవరించిన ఖర్చు ప్రమాణాల ప్రకారం పెరిగిన రేషన్ పరిమాణం

6 నెలల నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలకు - 90 గ్రాములు

గర్భిణీ, పాలిచ్చే తల్లులకు - 140 గ్రాములు

పౌష్టికాహార లోపం గల పిల్లలకు - 140 గ్రాములు

కేంద్రప్రభుత్వ ప్రమాణాల ప్రకారం పౌష్టికాహార విలువలు అంటే కేలరీలు, ప్రోటీన్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| క్ర.సం. | లబ్ధిదారులు | కేలరీలు | ప్రోటీన్ |
|---|---|---|---|
| ఎ. | 0-3 సంవత్సరాల వయస్సు పిల్లలు | 500 | 12-15 |
| బి. | 3-6 సంవత్సరాల వయస్సు పిల్లలు | 500 | 12-15 |
| సి. | తీవ్ర పౌష్టికాహార లోపం గల పిల్లలు | 800 | 20-25 |
| డి. | గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు | 600 | 18-20 |

## 2. పాఠశాల పూర్వవిద్య:

రాష్ట్రంలో 80481 అంగన్‌వాడీ కేంద్రాలుఎ 10826 మినీ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 3 నుండి 6 సంవత్సరాల మధ్య వయస్సుగల 26 లక్షల మంది పిల్లలకు పాఠశాల పూర్వ విద్యను, సంరక్షణను ఈ శాఖ సమకూరుస్తుంది.

పాఠశాల పూర్వ విద్యా సామగ్రిని అభివృద్ధి చేసి, ఆంధ్ర మహిళా సభ సహాయంతో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయడమయింది. రాష్ట్రంలో ఒకే విధమైన అమలు కోసం 10 నెలలకు పాఠశాల పూర్వ విద్య సిలబస్‌ను రూపొందించి, అన్ని అంగన్‌వాడి కేంద్రాలకు సరఫరా చేయడమయింది. అంగన్‌వీడీ కేంద్రాలను వదిలి వెళ్ళే 5 వయస్సు కలిగిన పిల్లలకు 1వ తరగతిలో చేరడం కోసం పూర్వ పాఠశాల విద్యా సర్టిఫికెట్ జారీని ప్రవేశ పెట్టడమయింది.

## 3. ఆరోగ్య సేవలు:

ఆరోగ్య శాఖకు చెందిన శాఖీయ అధికారుల సహకారంతో ఆరోగ్య సేవలను చేపట్టడం జరిగింది. అంగన్‌వాడి వర్కరు, ఒక్కొక్క లక్షిత ఉద్దేశానికి ఇమ్యూనైజేషను షెడ్యూలును నిర్వహించి, ఆరోగ్యశాఖకు చెందిన ఆశ వర్కరు ఎఎన్‌ఎంలతో సన్నిహిత సంబంధం కలిగి వుంటారు.

వైద్య, ఆరోగ్య అధికారులతో సంప్రదించి, గ్రామాలలో నియతకాలిక ఆరోగ్య చెక్‌అప్‌లను

నిర్వహించడం జరిగింది. హెల్త్ చెకప్‌లు, పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లుల బరువును చూసి, ఆరోగ్య రక్షణ, కొన్ని ఇతర కార్యకలాపాలపై అవగాహనను కూడా కల్పించడంతో పాటు ప్రతి 15 రోజులకొకసారి టేక్ హోంరేషను (టిహెచ్ఆర్) రూపంలో ఎస్ఎన్‌పిని పంపిణీ చేయడమయింది.

**౭. బాలికా-శిశు సంరక్షణ పథకం:**

బాలికా శిశువులకు రక్షణ కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ఒక వినూత్న, దేశంలోనే మొట్టమొదటిదైనట్టి ఏ 'జిసిపిఎస్' పథకాన్ని 2005, మార్చి 8వ తేదీన ప్రారంభించడమయింది.

ఈ క్రింద లక్ష్యలతో 18.12.09 తేదీగల మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ (జె.జె.ఎ1) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 33ను జారీ చేయడమయింది.

1. పాఠశాలల్లో బాలికా శిశువులు చేరడాన్ని ప్రోత్సహించి, వారు బడి మానివేయకుండా చూడడం. వారు కనీసం ఇంటర్మీడియట్ స్థాయి వరకు చదువుకునేటట్లు చూడడం.
2. 18 సంవత్సరాల వయస్సు తరువాత మాత్రమే వివాహం చేసుకోవడానికి బాలికలను ప్రోత్సహించడం.
3. ఇద్దరు బాలికలతో కుటుంబ నియంత్రణ ప్రమాణాలను పాటించేటట్లు తల్లి దండ్రులను ప్రోత్సహించడం.
4. బాలికల హక్కులను సంరక్షించి, సామాజిక, ఆర్థిక సాధికారితను కల్పించడం.
5. బాలికల పట్ల వ్యతిరేక సంస్కృతి గల ధోరణులను పద్దతులను నిర్మూలించడం.
6. బాలికల స్థితిని మెరుగుపర్చటం లో కుటుంబ పాత్రను పటిష్ఠ పర్చడం.
7. దిక్కు లేని / అనాధ మరియు వికలాంగులైన బాలికలకు ఇచ్చే సాయం పెంచాలి.

**1) పథకం వ్యూహం:**

ఈ పథకం ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ మదింపు కోసం మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ నోడల్ శాఖగా ఉంటుంది. ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో సంబందిత డిడబ్ల్యు సిడిఎడి ప్రాజెక్టు/అధికారి /శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి అమలు పరుస్తారు

1. ఈ పథకాన్ని జీవిత భీమా సంస్థ సమన్వయంతో జిల్లా స్థాయిలో సంబందిత జిల్లా కలెక్టరు, రాష్ట్రస్థాయిలో మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ కమీషనర్ అమలు పరుస్తారు.

2. ఈ పథకం 1-4-2005 తేది నుండి అమలు పరచడం అయింది.

## 2) అర్హతను పొందటానికి షరతులు:

క్రొత్త బాలిక శిశు సంరక్షణ పథకం క్రింద నమోదు కోసం అర్హత పొందటానికి ఈ క్రింది షరతులను పాటించాలి.

1. ఒకే ఆడపిల్ల లేదా ఇద్దరు ఆడపిల్లల ను మాత్రమే కలిగి ఉన్న కుటుంబాల వారు అర్హులు.
2. 01-04-2005 తేది కంటే ముందు తల్లిదండ్రులలో ఎవరైనా ఒకరు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలి.
3. గ్రామీణ ప్రాంతాలలోని బాలిక శిశువు కుటుంబం సంవత్సరానికి 20,000/- లు కంటే తక్కువ ఆదాయం కలిగి ఉండాలి. పట్టణ ప్రాంతాలలోని బాలిక శిశువు కుటుంబాలకు సంవత్సర ఆదాయం 24,000/- లు కంటే తక్కువ ఉండాలి.
4. పథకం క్రింద ప్రయోజనం పొందటానిక పిల్ల అర్హతను నిర్ణయించటానికి ధరఖాస్తు తేది నాటికి పిల్ల వయస్సు ప్రమాణంగా ఉండాలి.
5. పర్యవసానంగా నమోదు చేయటానికి ఈ పథకం క్రింద లాభాలను పొందటానికి ప్రతిపాదించిన షరతులను నెరవేర్చిన వారు నిందుకు అర్హులు అవుతారు.
6. 2009 అగస్టు తరువాత జన్మించిన బాలిక శిశువు జననాన్ని జననమరణాల నమోదు చట్టం క్రింద నమోదు చేయించి ఉండాలి. గ్రామ కార్యదర్శి / సంబంధిత మున్సిపల్ అధికారి ధృవపరిచిన జనన ధృవ పత్రం సమర్పించాలి.

(1) ఒక కుటుంబంలో ఒక బాలిక ఈ పథకం లబ్ధిదారులు అయితే, 20 సంవత్సరాలు పూర్తయిన పిదప రూ. 1,00,000 పొందుటకు అర్హత కలిగి ఉంటారు.

(2) ఒకవేళ ఇద్దరు బాలికలు ఈ పథకం క్రింద ప్రయోజనం పొందుతూ ఉంటే వారికి 20 సంవత్సరాలు పూర్తయిన పిదప రూ. 30,000 పొందుటకు అర్హత కలిగి ఉంటారు.

(3) ఒకరు లేక ఇద్దరు బాలికలు కలిగి ఉన్నను, వారికి సంవత్సరమునకు రూ. 1200/- చొప్పున స్కాలర్‌షిప్ 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు (ఐ.టి.ఐ. కోర్సుతో సహా) సహాయంగా ఇవ్వడం జరుగుతుంది.

(4) జనశ్రీ అభయ యోజన క్రింద లబ్ధిపొందిన కుటుంబం యొక్క నామినీలకు ఈ క్రింద చూపిన విధంగా మొత్తంను చెల్లిస్తారు.

| | |
|---|---|
| (1) సహజ మరణం పొందినవారికి | రూ. 30,000/- |
| (2) ప్రమాదవశాత్తు మరణించిన లేక అంగవికలురైన వారికి | రూ. 75,000/- |

(3) ప్రమాదవశాత్తు పాక్షిక/శాశ్వత అంగవికలురైన వారికి రూ. 37,500/-

**సి) తీవ్రమైన అశక్తత కలిగిన బాలికల కోసం విద్య, ఆదాయం, బాలిక రక్త సంబంధీకుల షరతుల సడలింపు :**

**తీవ్రమైన వైకల్యం కలిగిన బాలికలకు ఈ క్రింది మినహాయింపులను విస్తరింపచేయటం అయింది:**

1. 80 శాతం కంటే అధికంగా వైకల్యం కలిగిన బాలికలు బాలిక శిశు సంరక్షణ పథకం క్రింద ప్రయోజనం పొందటానికి అర్హులు. అయితే, వారి తల్లిదండ్రుల / సంరక్షకుల వార్షిక ఆదాయం అన్ని వనరుల ద్వారా లక్ష రూపాయిలకు మించరాదు. తీవ్రమైన వైకల్యం కలిగిన బాలికల విషయంలో (80 శాతం కంటే అధిక వైకల్యం కలిగిన) గల వారికి ఒక బాలిక లేదా ఇద్దరు బాలికలు ఉంటే అటువంటి షరతులు వర్తించదు. ఒకరు లేదా ఇద్దరు సోదరులు ఉన్న ఒక బాలిక, బాలిక శిశు సంరక్షణ పథకం ప్రయోజనం పొందటానికి అర్హత కలిగి ఉంటుంది. అట్టి వివిధ వైకల్యాలు కలిగిన బాలికల విషయంలో నియత విద్య నిబంధనల్ని సడలించాలి.

ఈ పథకం కింద్ర వర్తింపచేసిన లబ్ధిదారుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| 2008 - 09 | 67,377 |
| 2009 - 10 | 70,302 |
| 2010 - 11 | 91,792 |

## IX. కిశోర బాలికల సాధికారత కోసం రాజీవ్ గాంధీ పథకం (ఆర్‌జిఎస్ఇఎజి) - (సబల)

కేంద్ర ప్రభుత్వం 'ఎన్‌పిఎజి' పథకం స్థానంలో కిశోర బాలిక సాధికారత కోసం రాజీవ్ గాంధీ పథకం (ఆర్‌బిఎస్ఇఎజి) - (సబల) అనే పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం విధానం వరుసగా 50:50 శాతం కేంద్ర, రాష్ట్ర వాటాలు ఉన్నది.

ఈ క్రింద వివరించినట్లుగా 6,20,067 మంది కిశోర బాలికలకు (ఎజిలు) అనుబంధ పౌష్టికాహారాన్ని సమకూర్చడమవుతుంది.

## 11-14 సంవత్సరాల వయస్సు:

11-14 సంవత్సరాల వయస్సు కలిగి పాఠశాలకు వెళుతున్న కిశోర బాలికలకు మధ్యాహ్న భోజన పథకం వర్తిస్తుందన్న ఈ ప్రకారంలో పాఠశాలలకు వెళ్లని కిశోర బాలికలకు మాత్రమే 'ఎస్ఎస్పి'ని ఇవ్వబడమవుతుంది.

## 15-18 సంవత్సరాల వయస్సు:

వీరు మధ్యాహ్న భోజన పథకం పరిధిలోకి రానందువల్ల వారు పాఠశాలకు వెళుతున్నారా లేదా అన్న విషయంలో సంబంధంలేకుండా, వారికి అనుబంధ పౌష్టికాహారాన్ని అందించడమవుతుంది.

రాష్ట్రంలోని 7 జిల్లాలలో అంటే, మహబూబ్‌నగర్, చిత్తూరు, అదిలాబాదు, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, అనంతపురం హైదరాబాదులో ఈ పథకాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించడమయింది.

## X. కిశోర శక్తి యోజన:

పౌష్టికాహార లైంగిక అననుకూలతలకు చెందిన ఇంటర్ సైకిల్‌ను అతిక్రమించడం ద్వారాను, స్వయం అభివృద్ధి కోసం సహాయక వాతావరణాన్ని కల్పించడం ద్వారాను కిశోర ప్రాయ బాలికలకు అవగాహనను కల్పించడానికై ప్రధానంగా ఈ పథకాన్ని ఉద్దేశించడమైనది. పోషకాహారం, ఆరోగ్యం, విద్యా నైపుణ్య అభివృద్ధి శిక్షణ, సామాజికాంశాలపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించడమైనది.

అంగన్‌వాడీ కేంద్రం ద్వారా కిశోర ప్రాయం బాలికా పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నది. ఈ పథకం క్రింద వివాహం కాకుండా ఉండి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన కిశోర ప్రాయ బాలికలను, పాఠశాల మధ్యలో మానివేసిన బాలికలను ఎంపిక చేసి శిక్షణా కార్యకలాపాలను అభ్యసించడం కోసం వారిని స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించడం జరుగుతుంది. ఈ పథకం క్రింద ఉన్న లబ్ధిదారులు 11-18 సంవత్సరాల వయసులో ఉన్న కిశోరప్రాయ బాలికలు ఉంటారు.

- వారంలో 2 రోజుల పాటు అంటే, బుధవారం, శనివారం మార్పు ఏజెంట్లు అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరు కావాలి.
- విషయాలను చర్చించడానికై బాలికా మండలి, మదర్స్ కమిటీల సభ్యులతో ప్రతి శనివారం ఒక సమావేశాన్ని నిర్వహించాలి.

- ఇచ్చిన అంశంపై 2 నెలలకొకసారి అవగాహనా శిబిరాన్ని నిర్వహించాలి.
- వారి కార్యకలాపాలను రికార్డు చేయడానికై ఒక రిజిష్టర్‌ను వారు నిర్వహించాలి. ఈ ప్రాజెక్టు 12 నెలల పాటు ఉంటుంది.
- 2010 సంవత్సరం నుండి కాగితం సంచులు, గోనె సంచులు, గుడ్డ సంచులు, మగ్గం పనులు వంటి వృత్తిపరమైన శిక్షణా కోర్సులు, కంప్యూటర్లు, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు, బ్యుటీషియన్ కోర్సులు, పాక శాస్త్రం, ఆహారం నిల్వచేయటం, ప్రాసెసింగ్ చేయడం వంటి వాటిలో శిక్షణా కార్యక్రమాలను ప్రాంగ్‌నమ్స్ ద్వారా నిర్వహించడం జరుగుతుంది.

## XI. నేర బాధితులకు సహాయనిధి (సిఆర్‌పిసి) :

ఈ క్రింది విషయాలకు సంబంధించిన బాధితులకు రక్షణ, పునరావాసం కోసం రూ. 1.00 లక్షవరకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చడమయింది.

- ♦ అక్రమ రవాణా / కిడ్నాప్, మానభంగం, వరకట్న మరణాలు మొదలైన వాటికి మహిళలకు పునరావాసం కల్పించడానికి ప్రస్తుతం, దీనికోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతున్నది.
- ♦ మహిళలపై జరిగేనేరాల నివారణ విషయంలో అవగాహన కల్పించడం.
- ♦ న్యాయ స్థానంలో న్యాయాన్ని కోరడానికై బాధితులకు వీలు కల్పించడం.
- ♦ నేరం మోపబడినట్టి మహిళలకు న్యాయం చేకూర్చడానికి, మహిళలకు, పిల్లలకు కల్పించినట్టి రాజ్యాంగపరమైన హక్కులను పరిరక్షించడానికి.
- ♦ వ్యభిచార గృహాలకు అక్రమ రవాణా చేయబడిన ఇతర ప్రాంతాల నుండి రక్షింపబడిన బాధితులను, వారి గృహాలు / ట్రాన్సిట్ హోం / రక్షణా సదనాలకు పంపించి ప్రయాణ ఖర్చులు, బట్టలు ఇతరసత్వర అవసరాలు, అత్యవసర వైద్యసంరక్షణ, ఆహార వసతి ఖర్చులు మొదలైన వాటిని సమకూర్చటం

## XII. 2005 గృహ హింస చట్టం :

మహిళల సంరక్షణ కోసం 26.10.2006 తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం 2005 – గృహ హింస చట్టం అని పిలిచే ఒక చట్టాన్ని చేసింది. ఈచట్టాన్ని అమలుపర్చడానికి, 104 మంది సంరక్షణ అధికారులను (శాఖకు చెందిన 23 ప్రాజెక్టు డైరెక్టర్లు, 81 ఆర్‌డిఓలు) నియమించింది. 2005 పిడబ్ల్యు డివి చట్టం క్రింద బాధిత మహిళలకు సహాయం అందించడానికి 72 సర్వీసు ప్రొవైడర్లను నియమించారు. చట్టాన్ని సమర్ధవంతంగా అమలు పర్చడానికి మద్దతు సిబ్బంది

అంటే 46 గురు కౌన్సిలర్లు, 23 డిఇఓలు, సంరక్షణ అధికారులకు 43 మంది మెసింజర్లు (పోలీసు శాఖ నుండి డెప్యూట్ చేసుకొని డైరెక్టరేట్‌లో ఒక జూనియర్ అసిస్టెంటు, ఒక డిఇఓను నియమించడానికి కార్యాలయ సహాయం కోసం రూ. 1,14,00,000/- కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

ఈ చట్టం క్రింద దాఖలైన 9230 డిఐఆర్‌లకు గాను తేదీ 31.12.2011 నాటికి 787 డి.ఐ.ఆర్.లకు తాత్కాలిక ఉత్తర్వులు, 2263 డిఐఆర్‌ల విషయంలో తుది ఉత్తర్వులు జారీ చేయడమైనది.

## XIII. అక్రమ రవాణాను అరికట్టడానికి చర్యలు :

- వ్యాపార పరమైన లైంగిక దోపిడికోసం మహిళలను పిల్లలను అక్రమంగా తరలించడాన్ని అరికట్టడానికై 3.1.2003 తేదీ గల ఎం.ఎస్.నెం.1. జి.ఓ.ద్వారా ఒక సమగ్ర విధానాన్ని జారీచేయడం జరిగింది. ప్రాంతీయ నెట్‌వర్క్‌లు, సామాజిక నిఘా గ్రూపులు మొదలైన వాటిని ఏర్పాటు చేయడానికి ఈ ఉత్తరువులు వీలుకల్పిస్తాయి.
- విస్తృత విధానం, యూనిసెఫ్ సహాయంతో అనంతపురం, కడప, చిత్తురు, గుంటూరు, ప్రకాశం జిల్లాలను కలుపుకొని రెండు ప్రాంతీయ నెట్‌వర్క్‌లు పనిచేస్తున్నాయి.
- 2010-11 సంవత్సరంలో (31-12-2010) ఇప్పటి వరకు 123 మంది వ్యాపారమైన లైంగిక దోపిడి అక్రమ రవాణాకు గురైన బాధితులు (విఓసిఎస్ఇటిఎస్) ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వడమయింది.
- మొత్తం 475 మంది అక్రమ రవాణా బాధితులకు 32 స్వధార్ సదనాలలో ఆశ్రయం కల్పించడమయింది.

## XIV. ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన (ఐజిఎంఎస్‌వై):

ఐజిఎంఎస్‌వై ఒక కేంద్ర ప్రతిపాదిత పథకం దీని క్రింద రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతలకు సహాయక గ్రాంటు విడుదల చేయడమవుతుంది. గర్భిణులు, పాలిచ్చే తల్లులకు నేరుగా నగదును అందివ్వడాన్ని ఈ పథకం ఉద్దేశిస్తుంది. ఐసిడిఎస్‌ను వేదికగా ఉపయోగిస్తూ ప్రారంభంలో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 52 జిల్లాలలో పైలట్ ప్రాతిపదికగా ఈ పథకాన్ని అమలు పరచడమవుతుంది. పశ్చిమ గోదావరి, నల్గొండ జిల్లాలలో పథకాన్ని అమలు పరచడమవుతుంది.

## పథకం లక్ష్యాలు:

గర్భిణులు, పాలిచ్చే తల్లుల శిశువుల ఆరోగ్య పౌష్టికాహార స్థితిని ఈ క్రింది అంశాలతో మెరుగుపరచడం:

(i) గర్భిణీ, సుఖప్రసవం, పాలిచ్చే సమయాల్లో తగిన పద్ధతుల, భద్రత, సర్వీసు వినియోగాన్ని ప్రోత్సహించడం.

(ii) మొదటి ఆరు నెలలో కేవలం తల్లిపాలు ఇవ్వడంతో పాటు ఐవైసిఎఫ్ పద్ధతులను పాటించడానికి మహిళలను ప్రోత్సహించడం.

(iii) గర్భిణులు, నర్సింగ్ మదర్స్‌కు ఆరోగ్యం, పౌష్టికాహారం మెరుగుపరచడానికి నగదు ప్రోత్సాహకాలను ఇవ్వడం ద్వారా మెరుగైన పరిస్థితి కల్పించడం.

మొదటిగా జీవించియున్న శిశువుకు జన్మనిచ్చిన 19 సంవత్సరాలు, అంతకుపైబడిన గర్భిణులు ఈ పథకం క్రింద ప్రయోజనాలకు అర్హులుగా వుంటారు. గర్భిణీ సమయంలో పాలిచ్చే సమయంలో తల్లులు/మహిళలకు వేతన నష్టాన్ని పాక్షికంగా పూరించడానికి మాతృత్వ, శిశు ఆరోగ్యానికి చెందిన నిర్దిష్ట పరిస్థితులను నెరవేర్చుడానికి శిశువుకు 6 మాసాలు వచ్చేంత వరకు రెండవ ట్రిమెస్టర్‌లో ఒక్కొక్క గర్భిణీ, బాలింతకు మూడు వాయిదాలలో రూ. 4000/-లు చెల్లించడమవుతుంది.

లబ్ధిదారునికి నగదు బకాయి బదలాయింపులన్నీ పూర్తి చేసిన మీదట ఒక్కొక్క గర్భిణీ, బాలింతకు వరుసగా రూ. 200/-, రూ. 100/-ల ప్రోత్సాహకాన్ని అంగన్‌వాడీ వర్కరు (ఎడబ్ల్యుడబ్ల్యు, అంగన్ వాడీ హెల్పరు (ఎడబ్ల్యుహెచ్)కు ఇవ్వడమవుతుంది.

ఐజిఎంఎస్‌వై కేంద్ర ప్రతిపాదిత పథకం. ఇది మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ నుండి నూటికి నూరు శాతం ఆర్థిక సహాయంతో రాష్ట్ర ఐసిడిఎస్ విభాగాల ద్వారా అమలు జరుగుతుంది.

## XV. నాబార్డు - ఆర్ఐడిఎఫ్:

1976 అంగన్‌వాడీ కేంద్ర భవనాలు మంజూరయ్యాయి. వాటి పరిస్థితి ఈ క్రింది విధంగా ఉంది.

| మొదలైనవి | మొదలుకానివి | పూర్తయినవి | బేస్‌మెంట్ స్థాయి | రూఫ్ లెవిల్ | ఫినిషింగ్ లెవెల్ | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1350 | 626 | 637 | 342 | 350 | 56 | 1350 |

## XVI. ఏకీకృత శిశు సంరక్షణ పథకం (ఐసిపిఎస్):

సమగ్ర శిశు అభివృద్ధి సంరక్షణ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఏకీకృత శిశు సంరక్షణ పథకం (ఐసిపిఎస్) అనే నూతన కేంద్ర ప్రతిపాదిత పథకాన్ని ప్రవేశపెట్టింది. పిల్లలను సంరక్షించకపోవడం వల్ల వారి భౌతిక, మానసిక, ఉద్వేగ, సామాజికాభివృద్ధికి సంబంధించి తీవ్ర పరిణామాలు సంభవిస్తాయి. ఫలితంగా మానవీయ, సామాజిక వ్యవస్థ ఉత్పాదకత, నాణ్యతలో నష్టం వాటిల్లుతుంది.

పిల్లలందరికీ ప్రత్యేకంగా ఇబ్బందులలో వున్న వారికి అందుబాటులో ఉండడానికి గాను కేంద్ర ప్రభుత్వం (మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ) ప్రస్తుతమున్న తమ శిశు సంరక్షణ పథకాలను "ఏకీకృాత శిశు సంరక్షణ పథకం (ఐసిపిఎస్)" అనే ఒక కేంద్ర ప్రతిపాదిత సమగ్ర శిశు సంరక్షణ పథకం క్రింద విలీనం చేసింది. ఇది అనేక ప్రతిపాదిత సమగ్ర శిశు సంరక్షణ పథకం క్రింద విలీనం చేసింది. ఇది అనేక పథకాలను ఒక కార్యక్రమం క్రిందకు తెస్తుంది. పిల్లలను సంరక్షించడానికి, హానికి గురి కాకుండా వారిని కాపాడడానికి, బాలల హక్కులను పెంపొందింపచేయడానికి ప్రాదాన్యతలను ఏకీకృతం చేస్తుంది.

### ఐసిపిఎస్ లక్ష్యాలు/ఉద్దేశాలు:

1. శిశు సంరక్షణ పథకాల అందుబాటు, నాణ్యతను మెరుగుపరచడం.
2. బాలల హక్కుల వాస్తవికత గురించి, భారతదేశంలో పిల్లల పరిస్థితుల గురించి ప్రజలలో అవగాహన పెంచడం.
3. బాలల హక్కులను కాపాడటానికి కర్తవ్య పాలకుల బాధ్యతు, జవాబుదారీ తనాన్ని స్పష్టంగా తెలియజేయడం.
4. ప్రభుత్వ స్థాయిలన్నింటిలో విద్యుక్త వ్యవస్థను, శాసనబద్ధ వ్యవస్థను ఈ క్రింది విధంగా ఏర్పాటు చేయడం.

- జిల్లా, శిశు సంరక్షణ యూనిట్లు (డిసిపియు)
- శిశు సంక్షేమ కమిటీలు (సిడబ్ల్యుసి)
- జువైనలు న్యాయ మండలి (జెజెబి)
- కుటుంబ, గ్రామీణ స్థాయిలో శిశు సంరక్షణను పటిష్టపరచడానికి ప్రత్యేక జువైనలు పోలీసు యూనిట్లు.

5. నిర్వహణ-ఆధారిత పర్యవేక్షక మదింపు వ్యవస్థను ప్రవేశపెట్టడం:

ఐసిపిఎస్ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని, ప్రమాదంలో వున్న కుటుంబాలలోని పిల్లలు, వలస కుటుంబాలు, తీవ్ర పేదరికంలో వున్న కుటుంబాలు, పక్షపాతానికి గురైన లేదా బాధించబడిన ఎస్సీలు, ఎస్టీలు, ఒబిసిల కుటుంబాలు, మైనారిటీలు వంటి సామాజిక మినహాయింపు గ్రూపుల పిల్లలు హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన లేదా బాధిత పిల్లలు, అనాథలు, మత్తు మందులు, పదార్థాలకు అలవాటైన పిల్లలు, బాల యాచకులు, అక్రమంగా తరలించిన లేదా లైంగికంగా దోపిడీకి గురైన పిల్లలు, ఖైదీల పిల్లలు, వీధి బాలలు, బాల కార్మికులతో సహా బాధిత పిల్లలకు నివారక, శాసనబద్ధ సంరక్షణ, పునరావాసం సమకూరుస్తుంది.

ఐసిపిఎస్ పథకాన్ని సమర్థవంతంగా అమలుపరచడానికి గాను ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మహిళా శిశు సంరక్షణ, సాధికార సమాజాన్ని రూపొందిస్తూ 31-8-2009 తేదీ గల డబ్ల్యుడిసిడబ్ల్యు, డిడబ్ల్యు శాఖ ఎం.ఎస్.నెం. 22 జి.ఓ. ద్వారా ఉత్తరువులు జారీ చేసింది. దానిని 2010 మే 5వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర, ప్రైవేటురంగ సంస్థలు, నిపుణుల సంస్థలు, సంబంధిత వ్యక్తులు సేవలను ఏకీకృతం చేస్తూ మహిళా, శిశు సంరక్షణ, సాధికారతను సమర్థవంతంగా అమలు జరిగేటట్లు చూడడమే ఆంధ్రప్రదేశ్ మహిళా, శిశు సంరక్షణ, సాధికారత ఏర్పాటు లక్ష్యాలుగా ఉన్నాయి.

మహిళా, శిశు సంరక్షణ, సాధికారతకు శాసనబద్ధ చట్టాలు, పాలసీలు, కార్యక్రమాలు, వ్యూహాలు, మదింపు చేయడం, రూపొందించడానికి సొసైటీ ఒక నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

సొసైటీ వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో భాగస్వామ్యాన్ని నిర్మిస్తుంది. మహిళా, శిశు సంబంధించిన సంస్థాగత సంస్థాగతేతర సంరక్షణ సర్వీసులను అందిస్తుంది.

జిల్లా స్థాయిలో ఐసిపిఎస్ పథకాన్ని సమర్థవంతంగా అమలు పరచడానికి డిసిపిఎస్‌లను ఏర్పాటు చేయడం కోసం మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రతి జిల్లాలో జిల్లా శిశు సంరక్షణ సొసైటీలను రూపొందించడమయింది.

పథకాన్ని అమలు పరచడానికి రాష్ట్రస్థాయి వ్యవస్థ రిక్రూట్‌మెంటును పూర్తి చేయడమయింది. జిల్లా స్థాయి వ్యవస్థ స్వరూపాలు కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి.

## XVII. మానభంగ బాధితులకు ఆర్థిక సహాయం, మద్ధతు సేవలు - న్యాయ పునరుద్ధరణ పథకం : (కొత్త పథకం)

మానభంగం అనేది మహిళల పట్ల జరిగే వివిధ రకాల నేరాల్లో అత్యంత హీనమైనది. ఇది వారి శారీరక స్థితిని బలహీనపరచడమే కాకుండా దీర్ఘకాలంలో అర్థవంతమైన వ్యక్తిగత, సామాజిక సంబంధాలు అభివృద్ధి చేసుకోవడానికి అవరోధంగా ఉంటుంది. బాధితుల జీవితానికి,

జీవనోపాధికి హాని కలిగిస్తుంది. మానభంగ బాధితులు మానసికంగా కృంగిపోతారు. మర్యాదకరమైన, అర్ధవంతమైన జీవితాన్ని గడిపేలా వారి మానసిక స్థితిని చక్కదిద్దాలి!

ఈ నేపథ్యంలో, ఆర్థిక సహాయం మరియు మద్ధతు సేవల ద్వారా మానభంగ బాధితులకు న్యాయ పునరుద్ధరణను అందించేందుకు భారత ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించడమయింది. ఎంత ఆర్థిక సహాయం చేసినా మానభంగ బాధితులకు మానసికంగా, శారీరకంగా జరిగిన నష్టాన్ని పూడ్చలేమనే విషయం వాస్తవమైనప్పటికీ కలిగిన బాధను తట్టుకునేందుకు తక్షణ, దీర్ఘకాల అవసరాలను అధిగమించేందుకు మీలుగా బాధితులకు చేయూతనిచ్చే ప్రయత్నమే ఈ పథకం.

ఈ పథకం క్రింద, ఈ పథకం అమలులోకి వచ్చిన తేదీ లేదా ఆ తరువాత 01.08.11 ఎఫ్.ఐ.ఆర్‌లో కేసు నమోదు చేసిన విషయంలో బాధిత మహిళ గరిష్టంగా రూ. 2 లక్షల వరకు సహాయాన్ని పునరుద్ధరణ మద్ధతు/ సేవలు పొందడానికి అర్హురాలు. (ఈ పథకం 2011-12 సంవత్సరాలలో 100% కేంద్ర ప్రభుత్వ సహాయక గ్రాంట్‌తో ప్రారంభించబడినది. అయితే 12వ పంచవర్ష ప్రణాళిక నుంచి 25% ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని యోచిస్తుంది).

## I. ఈ పథకం అమలుకు బాధ్యత వహించే అధికారులు:

**(ఏ) జిల్లా నేరసంబంధ బాధలు సహాయ, పునరావాస బోర్డు:** జిల్లాలో ఈ పథకం క్రింద సహాయం కోసం అందిన దరఖాస్తులను పరిశీలించే ప్రత్యేకంగా అధికార పరిధితో ప్రతి జిల్లాలో జిల్లా న్యాయ సంబంధ బాధల సహాయ, పునరావాస బోర్డు (ఇక నుండి 5 గురు అధికారులతో కూడిన జిల్లా బోర్డు) ఏర్పాటు చేయడమవుతుంది.

**(బి) రాష్ట్ర నేరసంబంధ బాధల సహాయ, పునరావాస బోర్డు:** రాష్ట్ర నేర సంబంధ బాధల సహాయ, పునరావాస బోర్డు (ఇక నుండి 6 గురు అధికారులు కూడిన రాష్ట్ర బోర్డు)ను ప్రతి రాష్ట్రం / కేంద్ర పాలిత ప్రాంతంలో ఏర్పాటు చేయాలి. సంబంధిత రాష్ట్రంలోని జిల్లా బోర్డుల విధులను సమన్వయీకరించి, పర్యవేక్షించే ప్రాథమిక బాధ్యతను ఈ బోర్డు కలిగి ఉంటుంది.

**(సి) జాతీయ నేరసంబంధ బాధల సహాయ, పునరావాస బోర్డును ఏర్పాటు చేయడం:** ఈ పథకాన్ని అమలుపరిచే పూర్తి బాధ్యతతో జాతీయ నేరసంబంధ బాధల సహాయ, పునరావాస బోర్డును (ఇక నుండి జాతీయ బోర్డు) ఏర్పాటు చేయాలి.

## II. జిల్లా బోర్డుకు క్లైయిములు చేయడానికి కార్యవిధానం:

ఈ క్రింది వారి ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తేదీ నుండి 60 రోజులలోపున దాఖలైనట్టి దరఖాస్తు బాధిత మహిళా లేదా ఎవరేని వ్యక్తి/సంస్థ/శాఖ ఆమె తరపున కమీషను ద్వారా ఆమె సంతకం చేసినట్టి దరఖాస్తు.

## III. ఈ పథకం క్రింద సహాయం

**(ఏ) తాత్కాలిక సహాయం:**

(ఏ) పైన వివరించిన కార్యవిధానం ప్రకారం ప్రాథమిక సాక్ష్యాధారం ఉన్న కేసని సంతప్తి చెందిన పిదప జిల్లా బోర్డు వీలైనంత వరకు 15 రోజుల లోపల ఇతర కేసులలో దరఖాస్తు అందిన తేదీ నుండి మూడు (3) వారాలకు మించకుండా బాధిత మహిళకు రూ. 20,000ల తాత్కాలిక ఆర్థిక సహాయం మంజూరుకు ఉత్తర్వులను ఇవ్వాలి.

(బి) బాధిత మహిళ అవసరాలను అంచనా వేసి ఆమె ఎదుర్కొన్న శారీరక, మానసిక బాధలను పరిగణనలోకి తీసుకున్న పిదప ఆమెకు పథకంలోని 5(ఏ)(3) పేరాలో వివరించినట్లుగా అవసరమైన మద్ధతు సేవలను అందించేందుకు బోర్డు తగిన ఆదేశాలను జారీ చేయాలి. అంతేకాక కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రస్తుత పథకాల క్రింద లభ్యంగా ఉన్న సౌకర్యాలను వీలైనంత వరకు ఉపయోగించవచ్చును.

(సి) అట్టి మద్దతు సేవల కోసం బోర్డు గరిష్టంగా రూ. 50,000 వ్యయాన్ని చేయవచ్చు.

## (బి) ఆర్థిక సహాయం:

(ఏ) నేర విచారణలో బాధిత మహిళ తన సాక్ష్యాన్ని ఇచ్చిన తేదీ నుండి ఒక నెల లేదా తన నియంత్రణలో లేని కారణాల వల్ల సాక్ష్యాన్ని నమోదు చేయడంలో అసాధారణ జాప్యం జరిగినపుడు దరఖాస్తు అందిన తేదీ నుండి ఒక సంవత్సరం ఈ రెండింటిలో ఏది ముందయితే ఆ సమయంలోపల తుదివాయిదాగా మిగతా రూ. 1.30 లక్షల మొత్తాన్ని ఇచ్చేందుకు బోర్డు ఆదేశాలు జారీ చేయవచ్చును.

(బి) 11వ ఖండం క్రింద నిర్దిష్ట పరిచన కేసులలో మినహా బోర్డు సమకూర్చిన ఆర్థిక సహాయం ఇతర మద్ధతు సేవలు రెండూ కలిపి రూ. 2 లక్షలకు మించకూడదు. ఈ ఖండంలో గరిష్టంగా రూ. 3 లక్షలకు లోబడి సహాయాన్ని పెంచడమయింది.

## XVIII. జాతీయ మహిళా సాధికారితా (ఎన్ఎంఇడబ్ల్యు) మిషను క్రింద మహిళల కోసం రాష్ట్ర వనరుల కేంద్రంను ఏర్పాటు చేయడం: (కొత్త పథకం)

కేంద్ర ప్రభుత్వం 2010 మార్చి 8వ తేదీన జాతీయ మహిళా సాధికారితా మిషనును ప్రారంభించింది. దేశ జనాభాలో 48 శాతం ఉన్న మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా సాధికారిత ఇవ్వాలనేది ఈ మిషను ఉద్దేశం. దీనివల్ల వారు దేశ నిర్మాణ ప్రక్రియలో ఒక అంతర్భాగంగా ఉంటారు. కేంద్ర ప్రభుత్వ అనేక మంత్రిత్వ శాఖలు/విభాగాలు అలాగే రాష్ట్ర ప్రభుత్వాల శాఖలు మహిళా ప్రాధాన్యత కలిగిన లేదా మహిళలకు సంబంధించి నిర్దిష్ట అంశాలకు చెందిన అనేక పథకాలను/కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకాల/కార్యక్రమాల ప్రయోజనాలు తగిన స్థాయిలో మహిళలకు చేరడం లేదనే విషయాన్ని అనేక సామాజిక, ఆర్థిక సూచనలను లింగ అంతరాలు సూచిస్తున్నాయి. వివిధ పథకాలు/ కార్యక్రమాలలో సమ్మిళితం లేకపోవడం ఇవీంఖిదరుకు ఒక కారణం. దీనివల్ల అవి వాటి సంబంధిత పరిధిలోనే అమలవుతున్నాయి.

దీని దృష్ట్యా, జాతీయ మిషనును నెలకొల్పాలరని నిర్ణమించచడమయియింది. కేంద్ర అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పథకాలను/కార్యక్రమాలను సమ్మిళితం చేయాలనేది ఈ మిషను ఉద్దేశం. పాలసీలు, విధానాలు జనజీవన స్రవంతిలోకి తేవడమే కాకుండా మహిళలకు ప్రతికూలంగా ఉన్న చట్టాలను, వాటి అమలును కూడ ఈ మిషను పర్యవేక్షిస్తుంది. జాతీయ ఆరోగ్య మిషను, సర్వశిక్షా అభియాన్ వంటి ఏక లక్ష్య మిషన్లలాగా కాకుండా ఈ మిషను ఒక గొడుగు లాంటిది. దీని క్రింద సమ్మిళిత చర్య కోసం భాగస్వామ్య మంత్రిత్వ విభాగాలు/శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎంపికైన పథకాలను/కార్యక్రమాలను పర్యవేక్షించచడమవుతుంది. ఈ విధంగా చేసేటపుడు భాగస్వామ్య మంత్రిత్వ విభాగాలు/శాఖలు అలాగే రాష్ట్ర ప్రభుత్వ స్వయం ప్రతిపత్తికి అవరోధం కల్పించడం జరుగదు.

ప్రధానమంత్రి అధ్యక్షత క్రింత అపెక్స్ స్థాయిలో ఈ మిషనుకు జాతీయ మిషను అథారిటీ ఉంటుంది. రెండు సంవత్సరాల కాలం పాటు రొటేషన్ ద్వారా ఇద్దరు ముఖ్యమంత్రులను, అయిదుసార్లు ప్రముఖ పౌర సమాజ సభ్యులను నామినేట్ చేసి త్వరలో ప్రకటించచడమవుతుంది. అంతేగాక గౌరవ ఎంఓఎస్ (ఐసి) ఎండబ్ల్యుసిడి క్రింద ఒకటి, మంత్రివర్గ కార్యదర్శి క్రింద మరొకటి చొప్పున రెండు కేంద్రస్థాయి కమిటీలు ఉంటాయి. జాతీయ మిషను అథారిటీకి ఒక మిషను డైరెక్టరేట్, మహిళల కోసం జాతీయ వనరుల కేంద్రం సహాయ పడతాయి.

తమ లక్ష్యాన్ని సాధించేందుకు, ఈ మిషనుకు రాష్ట్ర ప్రభుత్వం/కేంద్ర పాలిత ప్రాంతాల నుండి అవసరమైనంత మద్ధతు, సహకారం కావలసి ఉంటుంది. మహిళల ప్రయోజనం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండింటి ప్రస్తుత పథకాలను/కార్యక్రమాలను ఈ మిషను అమలు చేస్తున్నదిగా ముఖ్యమంత్రి అధ్యక్షతన భాగస్వామ్య శాఖల మంత్రులు సభ్యులుగా ప్రతి రాష్ట్రంలో రాష్ట్ర మిషను అథారిటీని ఏర్పాటు చేయాలని ఉద్దేశించడమయింది. ఈ విషయంలో రాష్ట్ర మిషను అథారిటీకి ప్రతి రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతంలో నెలకొల్పే మహిళల కోసం రాష్ట్ర వనరుల కేంద్రం తగినంత మద్ధతును ఇస్తుంది. ఎస్ఆర్సిడబ్ల్యును ఏర్పాటు చేసేందుకు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. ఎస్ఆర్సిడబ్ల్యును నెలకొల్పేందుకు అవసరమయ్యే సవివరమైన మార్గదర్శకాలను వేరుగా జారీ చేయడమవుతుంది.

ఈ మిషను మొదట 2012 వరకు అమలులో ఉంటుంది. ఇందుకు ఆమోదం ఉంది. వచ్చే రెండు సంవత్సరాలలో అమలు అనుభవాన్ని మదింపు చేసిన తర్వాత మరో మూడు సంవత్సరాలు దీనిని పొడిగించవచ్చు. ప్రత్యేక పోస్టుల ఏర్పాటుకు ఆమోదం పొందే వరకు మిషను డైరెక్టరుగా పనిచేయడానికి అదనపు చార్జిని ఎండబ్ల్యుసిడి అదనపు కార్యదర్శి శ్రీ సుధీర్ కుమార్‌కు ఇవ్వడమయింది.

మిషను డైరక్టరు ఈ రాష్ట్రంతో సంప్రదిస్తూ దృష్టి సారించాల్సిన విషయాలు గురించి, ఎప్పటికప్పుడు జరిగిన పురోగతి గురించి మీకు తెలియజేస్తారు.

## 2011-12 బడ్జెటు ఫలితం

## మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ

## రెండవ అధ్యాయం : అనెగ్జర్ - I : అంచనా అధికారి : డైరెక్టర్, శిశుసంక్షేమ శాఖ

| వరుస సంఖ్య | పథకం పేరు/ కార్యక్రమం | లక్ష్యాలు / ఫలితాలు | పెట్టుబడులు 2012-13 (రూ. లక్షల్లో) ప్రణాళికేతరం | ప్రణాళిక | అభినందనీయ అదనపు బడ్జెటు వనరులు | మొత్తం | వనగూడే ప్రయోజనాలు/ భౌతిక ఫలసాయం | ప్రాజెక్టుల ఫలితాలు | ప్రక్రియలు/ కాలవ్యవధి | రిమార్కులు/ విపత్కర అంశాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4.1 | 4.2 | 4.3 | 4.4 | 5 | 6 | 7 | 8 |
| | | **సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం** | | | | | | | | |
| 1 | ఐ.సి. డి.ఎస్ సాధారణ ఐసిడిలు | 6వ గడిలో సమర్పించ డమయినది | | 91094.96 | | 91094.96 | టీకాకరణ క్రింద 53.2లక్షల మంది పిల్లలకు వర్తింపచేయడం.<br>80-481 అంగన్‌వీడీ కేంద్రాలు, 10826 మినీ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 3-6 సంవత్స రాల మధ్య వయస్సు గలిగిన 26 లక్షల మంది పిల్లలకు సంరక్షణను కల్పించడం.నల్గురు మందికి. పిల్లలలో మోటారు అభివృద్ధి భాషాభివృద్ధి పోటీతత్వ నైపుణ్యాలు, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, ఊహాకల్పన సామాజిక ప్రవర్తనను పెంపొందించేందుకు 80,481 అంగన్‌వాడీ కేం&రదాలు, 10826 మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు కథల పుస్తకాలు, ఎఛార్టులు, ఇండోర్ ఆట సామగ్రి, కలర్ కాన్సెప్ట్ పజిల్స్, స్కూల్ రెడీనెస్ కిట్, యాక్టివిటి కిట్ మొదలైన టువంటి ప్రీ-స్కూల్ మెటిరి యల్ సమకూర్చడం.<br>సిబ్బంది యొక్క సామాజిక, అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రతీ అంగన్‌వాడి కేంద్రానికి రూ. 1000/-ల విలువైన ఐఇసి మెటీరియల్‌ను సమకూర్చడం. 51.5 లక్షల మందికి లక్షల మంది కిశోర బాలికలు, మహిళలకు పౌష్టికా హారం, ఆరోగ్య విద్యను సమ కూర్చడం.<br>5 సంవత్సరాల వయస్సులోపు ఉన్న 53.2 లక్షల మంది పిల్లలకు, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం.<br>7 జిల్లాలలోని 'సబల' కార్యక్రమం క్రింద 13.5 లక్షల మంది కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు జరిపించడం.<br>దగ్గు, జలుబు, చర్మ అంటు వ్యాధులు వంటి స్వల్ప వ్యాధులకు చికిత్స చేయడానికి 10,481 అంగన్‌వీడీ కేంద్రాలకు ఒక్కొక్క దానికి రూ. 600/-ఉ 10.,826 మినీ అంగన్‌వాఈ కేంద్రాలకు రూ. 300/- విలువైన మందుల కిట్‌లను సమకూర్చడం. 80.481 అంగన్‌వాడీ కేంద్రాలు, 10,826 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు | పిల్లలకు ప్రస్తుత స్థాయి 63% నుండి 2012-2013లో సాధారణ పోష కాహార స్థాయిని 76%కి పెంచడానికి ప్రస్తుతం ఉన్న 1000 మందికి 49 ఐఎంఆర్‌కు గాను 2012 -13 నాటికి అట్టి శిశు మరణాల రేటును 100కి 30 కంటె ఇంకా తగ్గించడానికి ప్రస్తుతమున్న 53 సిఎంఆర్‌కు గాను 2012-13 నాటికి అట్టి శిశు మరణాల రేటును ప్రతి 10000 మందికి 128 కంటే ఇంకా తక్కువగా తగ్గించ డానికిప్రస్తుతమున్న 154 ఎంఎంఆర్ గాను 2012-13 నాటికి అట్టి శిశు మరణాల రేటును | సంవత్సర మంతయూ | ఏమీ లేవు |

## 2011-12 బడ్జెటు ఫలితం

## మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ

## రెండవ అధ్యాయం : అనెగ్జర్ - I : అంచనా అధికారి : డైరెక్టర్, శిశుసంక్షేమ శాఖ

| వరుస సంఖ్య | పథకం పేరు | లక్ష్యాలు / ఫలితాలు | పెట్టుబడులు 2012-13 (రూ. లక్షల్లో) | | | | వనగూడే ప్రయోజనాలు/ భౌతిక ఫలసాయం | ప్రాజెక్టుల ఫలితాలు | ప్రక్రియలు/ కాలవ్యవధి | రిమార్కులు/ విపత్కర అంశాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతరం | ప్రణాళిక | అభినందనీయ అదనపు బడ్జెటు వనరులు | మొత్తం | | | | |
| 1 | 2 | 3 | 4.1 | 4.2 | 4.3 | 4.4 | 5 | 6 | 7 | 8 |
| 2 | షెడ్యూల్ కులాలు | 6వ గడిలో సమర్పించ డమైనది. | | 6627.76 | 0.00 | 6627.76 | - | ప్రతి 1,00,000కి 130 కంటే ఇంకా తక్కువగా తగ్గించడానికి బాల్య వివాహాలను రద్దు చేయడం. ప్రస్తుత మున్న 19 శాతం ఉన్న తక్కువ బరువు గల పిల్లలు శాతం నుండి<br>(ఎ) 2012-13 నాటికి మొదటి 6 నెలల్లో పిల్లలకు ప్రత్యేకంగా తల్లిపాలను<br>ఇవ్వడాన్ని 87 శాతం పెంచడం. తల్లి పాలుతో పాటు, 6 నెలల పాక్షిక ఘన పదార్థాలను ఇచ్చే విధంగా పిల్లలకు ఇవ్వడాన్ని పెంచడం<br>(బి) ప్రస్తుతమున్న స్థాయిని 79 శాతం నుండి 2012-13 నాటికి పిల్లలకు ఇచ్చే మొదటి డోస్ విటమిన్ 'ఎ'ను | సంవత్సర మంతయూ | - |

## 2011-12 బడ్జెటు ఫలితం

## మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ

## రెండవ అధ్యాయం : అనెగ్జర్ - I : అంచనా అధికారి : డైరెక్టర్, శిశుసంక్షేమ శాఖ

| వరుస సంఖ్య | పథకం పేరు | లక్ష్యాలు / ఫలితాలు | పెట్టుబడులు 2012-13 (రూ. లక్షల్లో) | | | మొత్తం | వనగూడే ప్రయోజనాలు/ భౌతిక ఫలసాయం | ప్రాజెక్టుల ఫలితాలు | ప్రక్రియలు/ కాలవ్యవధి | రిమార్కులు/ విపత్కర అంశాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతరం | ప్రణాళిక | అభినిందిదీయ అదనపు బడ్జెటు వనరులు | | | | | |
| 1 | 2 | 3 | 4.1 | 4.2 | 4.3 | 4.4 | 5 | 6 | 7 | 8 |
| 3. | షెడ్యూల్డు తెగలు | | | 1883.90 | 0.00 | 1883.90 | - | 80 శాతానికి పెంచడం.<br>(ఏ) ప్రస్తుతమున్న స్థాయి 43 శాతం నుండి 2012-13 డయేరియాతో బాధపడు తున్న పిల్లలకు ఓఆర్ఎస్‌ను ఇచ్చే సమయాన్ని 43% శాతాన్ని 77 శాతానికి పెంచడం<br>(బి) ప్రస్తుత స్థాయి 20 శాతం నుండి 2012-13లో అయోడిన్ ఉప్పును వినియోగించే గర్భిణీ తల్లుల సంఖ్యను 50 శాతానికి పెంచడం | సంవత్సర మంతయూ | లేదు |
| | మొత్తం | | | **99606.62** | | **99606.62** | | | | |

2వ అనుబంధం

## 2012-13 బడ్జెటు ఫలితం
## మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ (హెచ్ఓడి)
## మదింపు అధికారి : డైరెక్టర్, శిశుసంక్షేమ శాఖ

| వరుస సంఖ్య | పథకం పేరు | లక్ష్యాలు / ఫలితాలు/ కార్యక్రమం | పెట్టుబడులు 2012-13 (రూ. లక్షల్లో) | | | | వనగూడే ప్రయోజనాలు/ భౌతిక ఫలసాయం | ప్రాజెక్టుల ఫలితాలు | ప్రక్రియలు/ కాలవ్యవధి | రిమార్కులు/ విపత్కర అంశాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతరం | ప్రణాళిక | అభినందనీయ అదనపు బడ్జెటు వనరులు | మొత్తం | | | | |
| 1 | 2 | 3 | 4.1 | 4.2 | 4.3 | 4.4 | 5 | 6 | 7 | 8 |
| | పౌష్టికాహారం కార్యక్రమం : | | | | | | | | | |
- మదర్ యూనిట్లు
- వ్యాపార సలహా కేంద్రాలు
- భూమి వినియోగం
- మార్కెటింగు.

**'ఎపిడబ్ల్యు సిఎఫ్‌సి' కి ఆర్థిక సహాయం కోసం చేసిన బడ్జెటు కేటాయింపు ఈ క్రింది విధంగా ఉన్నది:**

(రూ. లక్షలలో)

| క్ర.సం. | అంశం | 2010-11 బడ్జెటు అంచనా | | 2011-12 బడ్జెటు అంచనాలు | | 2012-13 బడ్జెట్ అంచనాలు | |
|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | ఎ.పి.డబ్ల్యుసి.ఎఫ్.సి.కి సహాయం | - | 350.00 | - | 350.00 | - | 700.00 |

కేంద్ర ప్రభుత్వం, ఇతర శాఖల నుండి అంటే డబ్ల్యుడి, సిడబ్ల్యు శాఖ, కుటుంబ సంక్షేమ శాఖ, డిఆర్‌డిఎ., ఐటిడిఎ, మున్సిపల్ కార్పొరేషన్లు / మునిసిపాలిటీలు, ఎస్‌సి కార్పొరేషను నుండి ఆర్థిక సహాయంతో సంస్థ పథకాలను పర్యవేక్షించి, అమలు చేయడానికి సంస్థ, హైదారాబాదులో ప్రధాన కార్యాలయాన్ని అన్ని జిల్లాలలోనూ 23 దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. 2011-12 సంవత్సరానికి, ఈ ప్రయోజనం కోసం ప్రణాళిక క్రింద రూ.1376.15 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది.

## 2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు, హైదరాబాదు:

కేంద్ర ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ పరిధిలో గల కొత్త ఢిల్లీలోని కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఒక విభాగంగా, రాష్ట్రంలో 1954 నుండి పనిచేస్తున్నది. విద్య, ఆదాయాన్ని అందించే శిక్షణ మద్దతు సర్వీసు

పథకాల ద్వారా. మహిళా సాధికారతలో వారి పాత్రను పెంపొందించి పటిష్టపరచడానకి వీలుగా వివిధ కార్యక్రమాల క్రింద స్వచ్ఛంద సంస్థలకు ఈ బోర్డు సహాయం అందిస్తున్నది.

## బోర్డు ఏర్పాటు:

కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుతో కేంద్ర పరస్పర ఒప్పందం, సంప్రదింపుల ద్వారా ఒక ఛైర్‌పర్సన్‌తో రాష్ట్ర ప్రభుత్వం బోర్డును ఏర్పాటు చేసింది. 50 శాతం బోర్డు మెంబర్లను రాష్ట్ర ప్రభుత్వం మరో 50 శాతం బోర్డు మెంబర్లను కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు నియమిస్తుంది. బోర్డు రోజువారీ పరిపాలనా పనికి ఛైర్‌పర్సన్, బోర్డు కార్యదర్శి నాయకత్వం వహిస్తారు.

స్వచ్ఛంద సంస్థల ద్వారా కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు పథకాలు / కార్యక్రమాలను అన్నింటిని బోర్డు రాష్ట్రంలో అమలుచేస్తున్నది. ఈ కార్యక్రమాలకు సంబంధించిన నిధులన్నింటినీ కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు పూర్తిగా భరిస్తున్నది.

**రాష్ట్రంలోని స్వచ్ఛంద సంస్థల ద్వారా బోర్డు ఈ క్రింది పథకాలను అమలుచేస్తున్నది.**

- **రాజీవ్ గాంధీ జాతీయ క్రెచ్ పథకం**

అల్పాదాయ వర్గాలకు చెందిన ఉద్యోగినులు, అస్వస్థులైన తల్లుల, 0.5 సంవత్సరాల వయో వర్గంలోని పిల్లలకు ప్రాథమిక సేవలను అందించడం కోసం ఈ పథకాన్ని ఉద్దేశించడమయినది. పిల్లల అనుబంధిత పౌష్టికాహారం, వైద్య సహాయ సదుపాయాలు, ఆట సామాగ్రి కోసం, ఇద్దరు క్రెచ్ వర్కర్లకు గౌరవ వేతనం కోసం ఈ పథకం బడ్జెటును సమకూరుస్తున్నది. 25 మంది పిల్లలున్న ఒక యూనిట్‌కు, రూ. 10,000/-ల ప్రాథమిక అనావృత గ్రాంటుతోపాటు ఏడాదికి రూ. 42,382/-ల ఆవృత సహాయాన్ని బోర్డు సమకూరుస్తున్నది. స్వచ్ఛంద సంస్థల ద్వారా బోర్డు రాష్ట్రంలోని 1808 క్రెచ్ యూనిట్లకు సహాయం అందిస్తున్నది.

- **షార్ట్ స్టే హోమ్స్**

బాధలలో వున్న దోపిడీ/ అత్యాచారాలకు గురైనట్టి మహిళలు, బాలికలకు సామాజిక భద్రత, పునరావాసం కోసం స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న షార్ట్ స్టే హోమ్స్‌లో కొద్ది కాలం పాటు వసతి సమకూర్చడమవుతున్నది. సంఘంలో సాధారణ జీవితాన్ని గడపడానికి వీలుగా ఈ హోమ్, ఇన్‌మేట్స్‌కు ఆశ్రయం, కౌన్సిలింగ్, వైద్య రక్షణ, సైక్రియాటిక్ చికిత్స, వృత్తి సంబంధిత చికిత్స, న్యాయ సహాయం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ మొదలైన వాటిని అందిస్తుంది. ఒక్కొక్క సదనానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో రాష్ట్రంలోని షార్ట్ స్టే హోమ్స్‌ను నిర్వహించడం కోసం ప్రస్తుత సంవత్సరంలో బోర్డు43 స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం సమకురుస్తున్నది.

## ◆ కుటుంబ కౌన్సిలింగ్ కేంద్రాలు:

దోపిడికి, అత్యాచారాలకు గురైన, కుటుంబంలో అనారోగ్యాన్ని సమస్యలను భర్త/ భార్య/ ఇతర కుటుంబ సభ్యులతో వివాదాలను ఎదుర్కొంటున్న మహిళలకు కౌన్సిలింగ్ సర్వీసులను సమకూర్చేందుకు, లీగల్ రిఫరల్ సేవలను సమకూర్చేందుకు 1984 లో పథకాన్ని ప్రవేశపెట్టడమయింది. బాధితులకు తగిన సలహాలు, మార్గదర్శకత్వాన్ని సమకూర్చేందుకు ఈ కేంద్రాలలో కౌన్సిలర్లు లభ్యంగా ఉంటారు. ఒక్కొక్క సెంటరుకు రూ.3 లక్షల ఆర్థిక సహాయంతో సహా బోర్డు సహకారాలతో రాష్ట్రంలో 43 ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు పని చేస్తున్నాయి.

## ◆ కండెన్స్‌డ్ కోర్సులు:

విద్యాపరమైన హోదాను పొందడంలో 16-35 సంవత్సరాల వయోవర్గంలోని మహిళలకు ప్రయోజనం కల్పించేందుకు పథకాన్ని ఉద్దేశించడమయింది. లబ్ధిదారులందరూ పాఠశాలలను మధ్యలో మానివేసినవారు, ఎస్ఎస్‌సి తప్పిన బాలికలు. ఈ కోర్సు కాలపరిమితి ఒక సంవత్సరం, 2 సంవత్సరాలు, అట్టి కోర్సును నిర్వహించడానికి బోర్డు ఒక్కొక్క కోర్సుకు రూ.76,000/-ల మొత్తాన్ని సమకూరుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 కోర్సులను నిర్వహించడమవుతున్నది.

## ◆ అవగాహన కల్పించే కార్యక్రమం:

మహిళలు తమ సమస్యలు, హక్కులు, స్థితిని గురించి తెలుసుకోవడంలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించడమయింది. గ్రామీణ, నిరుపేద మహిళల అవసరాలను గుర్తించి, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో చురుకుగా పాల్గొనేందుకు వారిని సిద్ధం చేయడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. కార్యకలాపాలను పటిష్టపరిచేందుకు రెండు రోజుల 'ఫాలో అప్'తో సహా 8 రోజుల క్యాంపును నిర్వహించడమయింది.బోర్డు ఒక్కొక్క క్యాంపుకు రూ. 10,000/-లను సమకూరుస్తున్నది. ప్రస్తుత సంవత్సరం రాష్ట్రంలో బోర్డు 300 క్యాంపులను కేటాయించింది.

## ◆ స్టేట్ బోర్డు ఎస్టాబ్లిష్ మెంట్:

పైన పేర్కొన్న కార్యక్రమాలన్నింటికీ కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు పూర్తి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. కేంద్ర బోర్డు, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారంగా రాష్ట్ర బోర్డు ఎస్టాబ్లిష్‌మెంట్ క్రింద వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం, సెంట్రల్ బోర్డు 50:50 ప్రాతిపదికపై పంచుకోవడం జరిగింది.

బడ్జెటు కేటాయింపు ఈ క్రింది విధంగా ఉన్నది:

ప్రణాళికేతరం క్రింద మంజూరు చేసిన బడ్జెటు (రూ. లక్షలలో)

| వరుస సంఖ్య | సంవత్సరం | మంజూరు చేసిన బడ్జెటు | 50శాతం సిఎస్‌డబ్ల్యుబి వాటా | 50శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా |
|---|---|---|---|---|
| 1. | 2010-2011 | 72.00 | 36.00 | 36.00 |
| 2. | 2011-2012 | 87.12 | 43.56 | 43.56 |
| 3. | 2112-2013 | 95.84 | 47.92 | 47.92 |

## 3) ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్:

1998లో నెం. 9వ చట్టం క్రింద 1999 సంవత్సరంలో "రాష్ట్ర మహిళ కమీషన్"లో ఏర్పాటు చేసిన కొన్ని రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకటిగా ఉంది. కమిషను లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి.

- వ్యూహాలను రూపొందించడం.
- విధాన మార్పులను సిఫార్సు చేయడం.
- ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆర్థిక స్థితిని భరించేందుకు విధాన అమలును సమీక్షించటం.

మహిళలపై అనుచిత పద్ధతులకు పాల్పడిన వారిని విచారించడానికి, జ్యుడీషియల్ కోర్టుగా మహిళలకు సంబంధించిన అంశాలను దర్యాప్తు చేయడానికి లేదా దర్యాప్తు నిర్వహించడానికి కమీషను పూర్తి అధికారాలను కలిగి వుంది. మహిళలకు సంబంధించిన చట్టాలు చాలినన్ని లేకపోవడాన్ని, వాటిలోని లోపాలను కమీషను ప్రశ్నిస్తుంది. కోర్టులలో చట్టాల అమలును పర్యవేక్షిస్తుంది. అట్టి రిక్రూట్‌మెంట్లు, పదోన్నతులలో మహిళలకు సమాన అవకాశాలు ఉండేటట్లు చూడడానికి రిక్రూట్‌మెంట్లను, ప్రమోషన్లను పర్యవేక్షిస్తుంది.

2010-11 సంవత్సరానికి మొత్తం బడ్జెటులో ప్రణాళిక క్రింద ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ చట్టం అమలు కోసం రూ. 43,00,000/-ల (నలభైమూడులక్షల రూపాయలు మాత్రమే) మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషను అమలు నిమిత్తం గత సంవత్సరాలలో చేసిన బడ్జెటు కేటాయింపు క్రింది విధంగా వుంది.

| క.సం. | 2010-11 | | 2011-12 | | 2012-13 | |
|---|---|---|---|---|---|---|
| | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక |
| మొత్తం | ఏమీ లేదు | 38,58,000 | ఏమీ లేదు | 38,58,000 | ఏమీ లేదు | 43,00,000 |

చట్టంలోని నిబంధనల క్రింద కమిషన్‌కు అందిన ఫిర్యాదులు, పరిష్కార వివరాలు సంవత్సరం వారీగా క్రింది విధంగా వున్నాయి.

| వరుస సంఖ్య | సంవత్సరం | అందినఫిర్యాదులు | పరిష్కరించినవి | మిగిలినవి |
|---|---|---|---|---|
| 1. | 2009 | 508 | 257 | 251 |
| 2. | 2010 | 481 | 182 | 299 |
| 3. | 2012 జనవరి వరకు | 575 | 425 | 150 |

24-11-1969 తేది గల విద్యా శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 841 ద్వారా సహాయక గ్రాంటుగా ఎ.పి.ఎస్.ఎస్.డబ్ల్యు.బి. పరిపాలక వ్యయంతో 50 శాతాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాదులోని మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ కమీషనరు కార్యాలయం ద్వారా మహిళల ఎపిడబ్ల్యుసిఎఫ్‌సిలో పనిచేస్తున్న సిబ్బందికి జీతాల నిమిత్తం 100 శాతం బడ్జెటును సమకూర్చింది.

ఆంధ్రప్రదేవ్ రాష్ట్ర ప్రభుత్వం, హైదారబాద్‌లోని డబ్ల్యుడి & సిడబ్ల్యు శాఖ కమీషనరు కార్యాలయం ద్వారా రాష్ట్ర మహిళా కమీషనులో పనిచేస్తున్న సిబ్బందికి జీతాల నిమిత్తం 100 శాతం బడ్జెటును సమకూర్చింది.

# వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

# అధ్యాయం - 1

## I. పరిచయము :

1983, 1981 సంవత్సరంలో వరుసగా ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంక్షేమ శాఖ మరియు వికలాంగుల సహకార సంస్థగా పిలిచే స్వతంత్ర సంస్థలను ఏర్పాటు చేయడమయింది.

వికలాంగుల సంక్షేమశాఖ అమలు పరుస్తున్న పథకాల కోసం 2012-13 ఆర్థిక సంవత్సరానికి రూ. 6579.50 లక్షల బడ్జెటు మొత్తాన్ని ప్రతిపాదించడమయింది. అందులో ప్రణాళికేతరం క్రింద రూ. 2225.00 లక్షలు, ప్రణాళిక క్రింద రూ. 4354.50 లక్షలు ప్రతిపాదించడమయింది.

## II. ఆదేశం :

ఈ క్రింది పద్ధతి ద్వారా భిన్న సామర్థ్యం గల వ్యక్తులకు తోడ్పాటు నందించడం

1. ఈ క్రిందివాటిలో వివిధ శాసనాల క్రింద లభించిన హక్కులు, అధికారాల అమలు.
   * 1995, అంగవైకల్యం గల వ్యక్తుల చట్టం అమలు.
   * 1999 జాతీయ ట్రస్ట్ చట్టం అమలు.
2. వివిధ ప్రభుత్వ శాఖలతో బహుళ రంగాల సమన్వయీకరణ
3. వికలాంగులకు విద్య ఉపాధి, పునరావాసం, జీవన స్రవంతిలో ప్రవేశం కల్పించడం.

## III. వికలాంగుల కోసం కార్యక్రమాలు :

వికలాంగుల సంక్షేమం కోసం తీసుకొంటున్న చర్యలు క్రింది విధంగా ఉన్నాయి.

**ఎ. విద్యాకార్యక్రమాలను ఈ క్రింది వాటి ద్వారా సమకూర్చడమవుతున్నది.**

i. ప్రత్యేక అవసరాలతో పిల్లలకు నైవాసిక సంస్థలు, జూనియర్ కళాశాలలు, హాస్టళ్ళు, ఏకీకృత విద్యా వ్యూహం. ప్రీ మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరు, ఫీజులను తిరిగి చెల్లించడం.

ii. పుస్తకాలు, సౌందర్య సాధనాల ఛార్జీలు, బోధన, అధ్యయన సామగ్రిలు, కృత్రిమ అవయవాల నిర్వహణ కోసం అలవెన్సులు రవాణా అలవెన్స్‌లు మున్నగు వంటి ఇతర ప్రోత్సహకాలు.

iii. అన్ని నైవాసిక పాఠశాలలో సంగీతం, ఐ.టి.లలో శిక్షణ ఇవ్వడం.

iv. అంధుల శిక్షణా కేంద్రం ద్వారా టీచర్ పూర్వసేవా శిక్షణా కార్యక్రమాన్ని అమలు పరచడమవుతున్నది.

బి. శిక్షణ ఉత్పాదక కేంద్రాల ద్వారా వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలను ఇవ్వడమవుతున్నది.

సి. వికలాంగులకు కృత్రిమ అవయవాలను సరఫరా చేయడమవుతున్నది.

డి. వికలాంగులకు సంస్థాగత సర్వీసులను అందించి, నిర్వహించడానికి ప్రభుత్వేతర సంస్థలకు సహాయక గ్రాంటును సమకూర్చడమవుతున్నది.

ఇ. పెట్రోల్ సబ్సిడి, వివాహ ప్రోత్సాహకం, ప్రయాణ రాయితీ, ఆర్థిక మద్ధతు పథకాల కోసం సబ్సిడి, వికలాంగులకు ఫించన్లు మొదలైన ఇతర చర్యలు.

ఎఫ్. విద్యా / ఉద్యోగాలలో రిజర్వేషన్.

## IV. 2011-12లో సాధించిన విజయాలు :

- వికలాంగుల కోసం రిజర్వు చేయబడిన బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేసుకోవడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక రిక్రూట్‌మెంట్ చర్యను చేపట్టింది. ఈ నియామక కాలాన్ని ఆయా కాలాలలో విస్తరింపచేస్తూ 31-3-2012 వరకు విస్తరింపచేయడం అయింది.

**1.4.2010 (31.3.2011 వరకు)**

| వరుస సంఖ్య | వివరణ | (2010-11) భర్తీ చేసిన పదవుల సంఖ్య | | | |
|---|---|---|---|---|---|
| | | విహెచ్ | హెచ్‌హెచ్ | ఓహెచ్ | మొత్తం |
| 1. | డిఎస్‌సి భర్తీలు | 40 | 26 | 15 | 81 |
| 2. | డిఎస్‌సి కాని ఇతర భర్తీలు | 60 | 23 | 29 | 112 |
| | **మొత్తం** | **100** | **49** | **44** | **193** |

- వికలాంగులు, సాధారణ వ్యక్తుల మధ్య వివాహాల కోసం ప్రభుత్వం 22.7.2011 తేది గల డబ్ల్యుసిడి & ఎస్‌సి (డిడబ్ల్యుఎ1) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 34 ద్వారా వివాహ ప్రోత్సాహక అవార్డును రూ. 10,000 నుండి రూ. 50,000 వరకు పెంచింది.

- వికలాంగ ఉద్యోగులకు ప్రమోషన్లలో 3 శాతం రిజర్వేషన్‌ను అమలు పరచడం కోసం ప్రభుత్వం 19.10.2011 తేదీ గల డబ్ల్యుసిడి & ఎస్‌సి (డిడబ్ల్యు) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 42 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

- 1995, వికలాంగుల చట్టాన్ని అనుసరించి వికలాంగులకు పదవులలో రిజర్వేషన్ కోసం మూడు కేటగిరీల వికలాంగులలో పరస్పర మార్పిడి కోసం ప్రభుత్వం 26-5-2011 తేది గల డబ్ల్యుసిడి & ఎస్.సి (డిడబ్ల్యు) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 23 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

- రిక్రూట్‌మెంట్ నిమిత్తం పదవులలో రిజర్వేషన్ శాతం, పది సంవత్సరాల వయస్సు రాయితీతో సహా వివిధ పదవులకు ఎంపిక కోసం ఎపిఎస్‌ఎస్‌సికి సమర్పించిన దరఖాస్తుల విషయంలో నిర్ణీత దరఖాస్తు రుసుము చెల్లింపు నుండి మినహాయించడానికి వికలాంగులకు రిజర్వేషన్ పథకాన్ని మరో పది సంవత్సరాలు అంటే 2021 మే 31 వరకు పొడిగించాలని ప్రభుత్వం 25.7.2011

తేదీ గల డబ్ల్యుసి డిడబ్ల్యు & ఎస్‌సి (డిడబ్ల్యుఎ1) శాఖ జి.ఓ.యం.యస్ నెం. 22 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

- వికలాంగులకు రిజర్వు చేసిన బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడం కోసం ప్రభుత్వం 5.5.2011 తేదీ గల డబ్ల్యుసిడి & ఎస్‌సి శాఖ జిఓఎంఎస్ నెం. 17 ద్వారా ప్రత్యేక రిక్రూట్‌మెంట్ చర్యలను ప్రారంభించింది. రిక్రూట్‌మెంట్ కాలాన్ని 31.3.2011 వరకు ఆయా సమయాలలో పొడిగించడమైంది. 2011-2012 సంవత్సరంలో ప్రత్యేక రిక్రూట్‌మెంట్ చర్య క్రింద మొత్తం 193 పదవులను భర్తీ చేయడమయింది. (విహెచ్-100, హెచ్‌హెచ్-49 మరియు ఒహెచ్-44)
- వికలాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పార్కును జిహెచ్ఎంసి మేయర్ ప్రారంభించారు. నగర మధ్యన నిర్మించిన ఒక ఫ్లై ఓవర్‌కు లూయిస్ బ్రెయిల్ పేరును పెట్టడం జరిగింది.
- 2005 భారత జాతీయ భవనాల స్మృతిలోని అనుబంధం ప్రకారం పబ్లిక్, సెమిపబ్లిక్ భవనాలు/ అసెంబ్లీ భవనాలు/ వాణిజ్య సముదాయాలు, థియేటర్లు, ప్రజలు గుమిగూడే ఇతర భవనాలు వంటి వాటిలో పిడబ్ల్యుడిలకు అవరోధాలు లేని సదుపాయాలను సమకూర్చాలని 15.2.2010 తేదీ గల ఎం.ఏ.యు.డి శాఖ (ఎం) నెం. 789/ఎంఐ/2009-1 మెమోలో ఎంఏయుడి అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు/మున్సిపాలిటీల కమీషనర్లు, పట్టణాభివృద్ధి సంస్థల వైస్ ఛైర్మన్‌లు, మెట్రోపాలిటన్ కమీషనరు, హైదరాబాదు, మెట్రోపాలిటిన్ అభివృద్ధి సంస్థ, హైదరాబాద్‌ను కోరింది.
- కులము/మతముతో నిమిత్తం లేకుండా వికలాంగులందరికి సంక్షేమ శాఖల అన్నింటిలో కోచింగ్, శిక్షణా సదుపాయాలలో 3 శాతం సీట్లను సమకూర్చడం కోసం ప్రభుత్వం 13.07.2007 తేది గల డబ్ల్యుసిడి & ఎస్‌సి (డబ్ల్యుఎ1) శాఖ జిఓఎంఎస్ నెం. 32 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.
- ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎం.బి.ఏ., ఎంసిఏ కోర్సులు అభ్యసిస్తున్న అంధ విద్యార్థులకు కల్పిస్తున్న పరీక్ష ఫీజు చెల్లింపులో మినహాయింపు, పాస్ మార్కులను తగ్గించడం వంటి ప్రయోజనాలను బి.ఏ., బి.ఎస్సీ, బి.కాం అభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా 17.9.2010 తేదీ గల ఉన్నత విద్య (ఇసి2) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 183 ద్వారా ప్రభుత్వం కల్పించింది.
- స్టేడియంలలో అశక్తులైన విద్యార్థులకు ఆటలు, క్రీడల సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం 8.9.2011 తేదీ గల యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక (క్రీడలు) శాఖ, జి.ఓ.యం.యస్.నెం.108 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.
- నాణ్యమైన విద్యను మెరుగుపర్చడం కోసం, ఉపాధి అవకాశాలను పెంపొందింపచేయటం కోసం అంధ విద్యార్థులకు అసిస్టీవ్ డివైజ్‌గా ఎంపి3 సిడి ప్లేయర్‌లకు బదులు ఎంపి3 ప్లేయర్‌లను సమకూర్చటం కోసం ప్రభుత్వం 22.5.2011 తేదీ గల డబ్ల్యుసిడి & ఎస్‌సి, (డిడబ్ల్యు) శాఖ జిఓఎంఎస్ నెం. 188 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

## V. వ్యవస్థా స్వరూపం :

### ఎ. ప్రధాన కార్యాలయం :

కమీషనరు

- డిప్యూటి డైరెక్టరు(ఎ)
  - అసిస్టెంట్ డైరెక్టరు
  - సూపరిటెండెంట్
  - సీనియర్ అసిస్టెంట్
  - జూనియర్ అసిస్టెంట్
  - అటెండర్లు (05)
  - వాచ్‌మెన్
  - రోనియో ఆపరేటర్
- డిప్యూటి డైరెక్టరు(పి)
  - అసిస్టెంట్ డైరెక్టరు
  - సూపరింటెండెంట్
  - సీనియర్ అసిస్టెంట్
  - టైపిస్ట్
  - స్వీపర్
  - రికార్డు అసిస్టెంట్
- అకౌంట్స్ అధికారి
  - సూపరింటెండెంటు
  - సీనియర్ అకౌంటెంట్
  - సీనియర్ అసిస్టెంట్
  - సీనియర్ అసిస్టెంట్
  - జూనియర్ అసిస్టెంట్
  - టైపిస్ట్
- ఫిజికల్ డైరెక్టరు
  - సీనియర్ అకౌంటెంట్
  - జూనియర్ అకౌంటెంట్
  - షరాఫ్
  - సీనియర్ అసిస్టెంట్
- ప్లేస్‌మెంట్ అధికారి
  - సూపరిటెండెంట్
  - సీనియర్ అసిస్టెంట్
  - సీనియర్ అసిస్టెంట్
  - సీనియర్ అసిస్టెంటు

### బి. జిల్లా కార్యాలయాలు :

అసిస్టెంట్ డైరెక్టర్

సూపరింటెండెంట్

- సీనియర్ అసిస్టెంట్
- టైపిస్ట్ –కమ్ అసిస్టెంట్
- అటెండర్
- వార్డెన్ గ్రేడు **I/ II,** మ్యాట్రన్‌గ్రేడు **I/ II,** నర్సులు, వాచ్‌మన్, అటెండర్, వంటమనిషి మొ॥

### సి. నైవాసిక పాఠశాలలు :

ప్రిన్సిపాల్

పోస్ట్‌గ్రాడ్యుయేట్ టీచర్

ట్రైనింగ్ గ్రాడ్యుయేట్ టీచర్

- సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ టీచర్
- ఆడియాలజిస్ట్ కం స్పీచ్ థెరపిస్ట్
- క్రాఫ్ట్ టీచర్
- మ్యూజిక్ టీచర్
- డ్రాయింగ్ టీచర్
- మొబిలిటి ఓరియంటేషన్ ట్రైనింగ్ టీచర్

## VI. భారీ కార్యక్రమాలు - పథకం వారీ కార్యకలాపాలు :

### ఎ. ప్రధాన కార్యాస్థాన కార్యాలయం :

వికలాంగుల సంక్షేమ శాఖకు కమీషనరు అధిపతిగా ఉంటారు. పరిపాలన, ప్రణాళికా, కార్య నిర్వహణ, విధుల నిర్వహణలకు ఆయనకు ఇద్దరు డిప్యూటీ డైరెక్టర్లు, ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లు సహాయపడతారు. వివిధ ఇతర విధులను నిర్వహించడంలో కమీషనరుకు ఒక అకౌంట్స్ అధికారి, ఒక ప్లేస్‌మెంట్ అధికారి, ఒక ఫిజికల్ డైరక్టరు అనే ముగ్గురు అధికారులు కూడా సహాయ పడతారు.

ఈ పద్దు క్రింద వ్యయం ప్రధాన కార్యస్థాన కార్యాలయ సిబ్బంది జీత, భత్యాలు, కార్యాలయ ఇతర ఖర్చులను కలిగి ఉంటుంది.

(రూ.లక్షలలో)

| వివరాలు | 20010-11 అకౌంట్లు | 2011-12 సవరించిన అంచనాలు | 2012-13 బడ్జెటు అంచనాలు |
|---|---|---|---|
| ప్రణాళికేతరం | 123.23 | 123.60 | 133.95 |
| ప్రణాళిక | 31.41 | 41.00 | 41.00 |
| మొత్తం | 154.64 | 164.60 | 174.95 |

### బి. జిల్లా కార్యాలయాలు :

జిల్లా కార్యాలయాల పథకం క్రింద జిల్లా కార్యాలయాలు, సంస్థలు, ఇతరపథకాలను చేర్చడమయింది.

(రూ.లక్షలలో)

| వరుస సంఖ్య | అంశము | 2010-11 అకౌంట్లు | | 2011-12 సవరించిన అంచనాలు | | 2012-13 బడ్జెటు అంచనాలు | |
|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక |
| 1. | జిల్లా కార్యాలయాలు | 476.02 | 158.39 | 631.67 | 180.77 | 660.12 | 201.62 |
| 2. | సంస్థలు | 511.19 | 177.83 | 668.10 | 206.23 | 688.07 | 232.28 |
| 3. | ఇతర పథకాలు | 94.47 | 149.96 | 122.65 | 63.00 | 122.65 | 166.10 |
| | మొత్తం | 1081.68 | 486.18 | 1422.42 | 450.00 | 1470.84 | 600.00 |

ఈ పద్దు క్రింద వ్యయంలో జిల్లా కార్యాలయాలలోని సిబ్బంది జీత భత్యాలు, ఇతర కార్యాలయ ఖర్చులు, సంస్థల నిర్వహణ, ఇతర పథకాలు అమలు కలిగిఉన్నాయి.

## i. జిల్లా కార్యాలయాలు :

వివిధ కార్యక్రమల క్రింద జిల్లా కార్యాలయాలకు ఈ క్రింది మొత్తాలను కేటాయించడమైంది.

(రూ. లక్షలలో)

| వివరాలు | 2010-11 అకౌంట్లు | 2011-12 సవరించిన అంచనాలు | 2012-13 బడ్జెటు అంచనాలు |
|---|---|---|---|
| ప్రణాళికేతరం | 1081.68 | 1422.42 | 1470.84 |
| ప్రణాళిక | 486.18 | 450.00 | 600.00 |
| **మొత్తం** | **1567.86** | **1872.42** | **2070.84** |

వికలాంగుల సంక్షేమ సహాయ డైరక్టర్ల సహాయంతో జిల్లాలలో వికలాంగ సంక్షేమ శాఖ పథకాలను జిల్లా కలెక్టర్లు ప్రధానంగా అమలు పరుస్తున్నారు.

ప్రభుత్వ వసతి గృహాలు, సదనాలు నిర్వహణ, వివిధ రకాల ఉపకార వేతనాల మంజూరు, వికలాంగులకు వివాహ ప్రోత్సాహక అవార్డు, విద్యార్థులకు జాతీయ పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు సరఫరా వికలాంగులకు పునరావాసం మొదలగునవి జిల్లా స్థాయిలో ప్రధానంగా అమలు చేసే పథకాలు.

### ఎ. హాస్టళ్లు/సదనాలు :

ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 40 హాస్టళ్ళు, 3 సదనాలు, 4215 మంది బోర్డర్లు/ నివాసితులతో నడుపబడుచున్నది. హాస్టళ్ళు, సదనాలు, రెండింటినీ కలిపి ఈ క్రింద విధంగా చూపడమయింది.

**హాస్టళ్లు :**

1. శారీరక అంగవైకల్యం గల బాలురు - 17
2. శారీరక అంగవైకల్యం గల బాలికలు - 08
3. శారీరక అంగవైకల్యం గల పురుషులు - 02
4. శారీరక అంగవైకల్యం గల స్త్రీలు - 01
5. అంధులైన పురుషులు - 04

6. బధిరులైన బాలికలు - 01

**ప్రత్యేక పాఠశాలలకు అనుబంధ హాస్టళ్ళు**

1. బధిరులైన బాలురు/ బాలికలు - 02
2. అంధులైన బాలురు / బాలికలు - 01
3. అంధులైన బాలికలు - 01
4. అంధులైన బాలురు - 01

**శిక్షణ - ఉత్పత్తి కేంద్రాలకు అనుబంధ హాస్టళ్ళు (టి.సి.పి.సి.లు)**

1. శారీరక, బధిర, అంధులైన వికలాంగ పురుషులు - 02

**సదనాలు (హోమ్స్)**

1. పురుషులు / స్త్రీలు - 02
2. స్త్రీలు - 01

మొత్తం : 43

వసతి గృహంలో ఉండే బోర్డర్లు/ ఇన్‌మేట్లకు ఉచిత బోర్డింగు, లాడ్జింగు సదుపాయాలు సమకూర్చడం జరిగింది. సబ్బులు, తలనూనె, పడక సామగ్రి, ప్లేట్లు, గ్లాసులు, బట్టలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు మొదలైనటువంటి సదుపాయాలను వారికి ఉచితంగా సమకూర్చడమవుతుంది.

2011-12 సంవత్సరంలో రూ. 1875.24 లక్షలు (ప్రణాళికేతరం క్రింద రూ. 1425.24 లక్షలు, ప్రణాళిక క్రింద రూ. 450.00 లక్షల) మొత్తాన్ని మంజూరుచేయడమైనది. 4215 మంది బోర్డర్ల ప్రయోజనం కోసం ప్రస్తుతమున్న 43 హాస్టళ్ళు, సదనాల నిర్వహణ నిమిత్తం 2012-13 సంవత్సరానికి రూ. 2070.84 లక్షల (ప్రణాళికేతర క్రింద రూ.1470.84 లక్షలు, ప్రణాళిక క్రింద రూ. 600.00 లక్షలు) మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

## బి. వికలాంగులకు నైవాసిక పాఠశాలలు :

1740 మంది విద్యార్థులతో రాష్ట్రంలో దిగువ తెలిపిన విధంగా 11 నైవాసిక పాఠశాలలు (అంధ విద్యార్థులకు 5, బధిర విద్యార్థులకు 6) ఉన్నాయి.

| వరుస సంఖ్య | జిల్లా | అంధులు | | బధిరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| | | బాలికలు | బాలురు/ బాలికలు | బాలికలు/బాలురు | |
| 1. | విశాఖపట్నం | 1 | – | – | 1 |
| 2. | అనంతపూర్ (హిందూపూర్) | – | 1 | – | 1 |
| 3. | మహబూబ్‌నగర్ | – | 1 | – | 1 |
| 4. | కరీంనగర్ | – | 1 | 1 | 2 |
| 5. | గుంటూరు (బాపట్ల) | – | – | 1 | 1 |
| 6. | నల్గొండ (మిరియాలగూడ) | – | – | 1 | 1 |
| 7. | ప్రకాశం (ఒంగోలు) | – | – | 1 | 1 |
| 8. | విజయనగరం | – | 1 | 1 | 2 |
| 9. | హైదరాబాదు | – | – | 1 | 1 |
| | **మొత్తం** | **1** | **4** | **6** | **11** |

ఈ నైవాసిక పాఠశాలల నిర్వహణకోసం ఈ క్రింది మొత్తాలను సమకూర్చడమవుతుంది.

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య | అంశం | 2010-11 అకౌంట్లు | | 2011-12 సవరించిన అంచనాలు | | 2012-13 బడ్జెటు అంచనాలు | |
|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | వికలాంగుల కోసం నైవాసిక పాఠశాలలు | 348.63 | 522.31 | 527.51 | 346.00 | 569.78 | 500.00 |
| | **మొత్తం** | **348.63** | **522.31** | **527.51** | **346.00** | **569.78** | **500.00** |

బోర్డర్లకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు సమకూర్చడమవుతుంది. సబ్బులు, తలనూనె, పడక సామగ్రి, ప్లేటులు, గ్లాసులు, వస్త్రాలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు మున్నగు వాటిని కూడా వారికి ఉచితంగా సమకూర్చడమవుతుంది.

2011-12 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 527.51 లక్షలు, ప్రణాళిక క్రింద 346.00 లక్షలు, మంజూరు చేయడమయింది. ఈ నైవాసిక పాఠశాలల నిర్వహణకు గాను 2012-13 సంవత్సరానికి రూ. 1069.78 లక్షలు (ప్రణాళికేతరం క్రింద రూ. 569.78 లక్షలు, ప్రణాళిక క్రింద రూ. 500.00 లక్షలు) ప్రతిపాదించడమయింది.

### సి. హైదరాబాదులో అంధులకు బోధించె ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రం (టిటిసి) :

అంధవికలాంగ విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుల శిక్షణకేంద్రాన్ని 1987-88 సంవత్సరంలో (కేంద్ర ప్రభుత్వ సంస్థ) అయిన డెహ్రాడూన్‌లోగల అంధ వికలాంగుల జాతీయసంస్థ, రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి ఆధ్వర్యం క్రింద ప్రారంభించడమయినది.

| | | |
|---|---|---|
| కోఆర్డినేటర్ | - | 1 |
| లెక్చరర్లు | - | 2 |
| నాన్‌గెజిటెడ్ | - | 2 |
| నాలుగవతరగతి | - | 1 |
| **మొత్తం** | **-** | **6** |

ప్రతిసంవత్సరం 20 మంది అభ్యర్థులను (ఇన్ సర్వీసుకు చెందిన 5 మంది, అంధవికలాంగులు 5 మంది, 10 మంది బయటివారు) హైదరాబాదు, టిసిటివిహెచ్‌లో 2 సంవత్సరాల కాలంపాటు తగు శిక్షణ ఇవ్వటం కోసం ఎంపికచేయడమయినది.

కో ఆర్డినేటర్‌కు గౌరవవేతనం, ఇద్దరు లెక్చరర్ల జీతబత్యాల వ్యయాన్ని డెహ్రాడూన్‌లోని అంధ వికలాంగుల జాతీయ సంస్థ భరిస్తుంది.

2011-12 సంవత్సరానికి ప్రణాళిక క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 4.00 లక్షల మొత్తాన్ని నాన్‌గెజిటెడ్, నాలుగవతరగతి సిబ్బంది జీతబత్యాలతో సహా శిక్షణాకేంద్రం నిర్వాహణకోసం సమకూర్చడమయినది. 2012-13 సంవత్సరానికి ఈ కేంద్రం నిర్వాహణకోసం ప్రణాళిక క్రింద రు. 4.00 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

### డి. ఇతర పథకాలు :

ఇతర ఆర్థికమద్ధతు పథకాల అమలు కోసం బడ్జెట్ కేటాయింపు ఈ క్రింది విధంగా ఉంది.

**(రూ. లక్షలలో)**

| వరుస సంఖ్య | అంశం | 2010-11 అకౌంట్లు | | 2011-12 సవరించిన అంచనాలు | | 2012-13 బడ్జెటు అంచనాలు | |
|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | ఆర్థిక పునరావాసం | 79.96 | - | 98.00 | - | 98.00 | - |
| 2. | ప్రీ మెట్రిక్ విద్యార్థులకు బ్రెయిలీ పాఠ్యపుస్తకాల సరఫరా | - | - | 0.25 | - | 0.25 | - |
| 3. | సదనాలు, హాస్టళ్ళు, నైవాసిక పాఠశాలలో నోటు పుస్తకాలు, పడక సామాగ్రి, భోదనా సామాగ్రి మొదలైన వాటి సరఫరా | 14.31 | 4.41 | 21.25 | 10.00 | 21.25 | 10.00 |
| 4. | ప్రీమెట్రిక్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు తిరిగి చెల్లించడం | - | - | 0.25 | - | 0.25 | - |
| 5. | ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు పుస్తకాలు, పరికరాలు | - | - | 0.25 | - | 0.25 | - |
| 6. | అడ్వకేట్స్‌కు ఆర్థిక సహాయం | - | - | 0.50 | - | 0.50 | - |
| 7. | వాయిద్య పరికరాల సరఫరా | - | - | 0.25 | - | 0.25 | - |
| 8. | వికలాంగులు, మామూలు వ్యక్తులమధ్య వివాహాలకు ప్రోత్సాహక అవార్డులు | - | 143.95 | - | 51.00 | - | 154.10 |
| 9. | అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం | - | - | 0.40 | - | 0.40 | - |
| 10. | విచక్షణా గ్రాంటులు | 0.20 | - | 1.50 | - | 1.50 | - |
| 11. | పెట్రోల్/డీజిల్ కొనుగోలు | - | 1.60 | - | 2.00 | - | 2.00 |
| | మొత్తం | 94.47 | 149.96 | 122.65 | 63.00 | 122.65 | 166.10 |

### i. ఆర్థిక పునరావాసం :

ఈ పథకం క్రింద వికలాంగుల తల్లిదండ్రులు/గార్డియన్ల వార్షిక ఆదాయం రూ.11,000/- ల కంటే తక్కువగా ఉన్నవారికి ఒక్కొక్క వ్యక్తికి వారు బత్రుకుతెరువు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా రూ. 3,000/-లకు మించని సబ్సిడీ మొత్తాన్ని మంజూరు చేయడమవుతుంది. ఈ మొత్తాన్ని ఉచిత గ్రాంటుగానో లేదా (ఈ పథకం మొత్తం వ్యయంలో) మిగిలిన శాతం మేర బ్యాంకు రుణంతో లేదా సబ్సిడిగానో మంజూరు చేయడం జరుగుతుంది.

2011-12 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 98.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమైనది. 2012-13 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 98.00 లక్షల మొత్తాన్ని 3266 వికలాంగుల ప్రయోజనం కోసం ప్రతిపాదించడమయింది.

### ii. ప్రీ మెట్రిక్ విద్యార్థులకు బ్రెయలీ పాఠ్యపుస్తకాల సరఫరా :

హాస్టళ్లలో వుండే విద్యార్థులకు, డేస్కాలర్స్‌కు 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న అంధ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు సరఫరా చేస్తున్నది.

2011-12 సంవత్సరంలో సవరించిన అంచనాలలో ప్రణాళికేతరం క్రింద రూ. 0.25 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమైనది. 2012-13 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద 0.25 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

### iii. హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పడక సామాగ్రి, స్టడీ మెటీరియల్ సరఫరా :

సదనాలు, హాస్టల్‌లలో నివసిస్తున్నటువంటి విద్యార్థులకు నోటు పుస్తకాలు నైవాసక పాఠశాలలో నివసిస్తున్న బధిరులకు సంబంధిత నోటు పుస్తకాలు, అంధులకు బ్రైలీ షీట్లను, బెడ్డింగ్ మెటీరియల్‌ను, ట్రంకు పెట్టెలను, ప్లేటులు, గ్లాస్‌లను, లైబ్రరీ పుస్తకాలను మరియు స్టేషనరీలైన జామెంట్రీ బాక్స్, స్కేల్స్, అవుట్‌లైన్ మ్యాపులు, పెన్సిళ్లు, రబ్బరులను మరియు భోదనా సామాగ్రిని 9వ తరగతి - 10వ తరగతి విద్యార్థులకు ఇవ్వడం జరుగుతున్నది.

4215 మంది విద్యార్థులకు వర్తింప చేయడానికి 2011-12 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 21.25 లక్షల, ప్రణాళిక క్రింద రూ. 10.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయినది. 4215 మంది విద్యార్థులకు వర్తింప చేయడానికి 2012-13 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 21.25 లక్షలు, ప్రణాళిక క్రింద రూ. 10.00 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

## iv. సంగీత వాయిద్యాల సరఫరా :

తల్లిదండ్రులు/ గార్డియన్ల వార్షిక ఆదాయం రూ. 1,00,000/-ల కంటే తక్కువ ఉన్న ప్రభుత్వ సంగీత కళాశాలల విద్యార్థులకు/ వృత్తి కళాకారులకు రూ. 1,000/- మించని విలువ గల సంగీత వాయిద్యాలను ఉచితంగా సమకూర్చడమవుతుంది.

2011-12 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 0.25 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. 2012-13 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 0.25 లక్షలు 25 మంది విద్యార్థులు/వృత్తి కళాకారుల ప్రయోజనం కోసం ప్రతిపాదించడమయింది.

## V. వికలాంగులు, సాధారణ వ్యక్తుల మధ్య వివాహాలకు ప్రోత్సాహక అవార్డులు:

సాంఘిక సమైక్యత, సాంఘిక సంస్కరణల కోసం వికలాంగులు, మరియు సాధారణ వ్యక్తుల మధ్య వివాహాలు ప్రోత్సహించేందుకుగాను, ఒక సాధారణ వ్యక్తి వికలాంగ వ్యక్తిని పెండ్లి చేసుకొన్నట్లయితే వారిద్దరిలో ఒకరికి నగదు ప్రోత్సాహక బహుమతిని మంజూరు చేయడం జరుగుతుంది.

ప్రభుత్వం, 19-06-2008 తేదినాటి మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ (డి.డబ్ల్యు - ఎ1) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 18 ద్వారా 2008-09 సంవత్సరం నుండి వికలాంగులు, సకలాంగుల మధ్య జరిగే వివాహాలకు, వివాహ ప్రోత్సాహక అవార్డు మొత్తాన్ని రు.3,000/- ల నుండి రు.10,000/-లకు పెంచింది. తదుపరి ఉత్తర్వును జారీచేసిన తేది నుండి ప్రభుత్వం 22.07.2011 తేదీ గల డిడబ్ల్యుడిసిడబ్ల్యు (డిడబ్ల్యు) శాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం. 34 ద్వారా రూ. 10,000/- నుండి రూ. 50,000/- వరకు వివాహ ప్రోత్సాహక అవార్డులను పెంచింది.

ఒక్కొక్క జంటకు రూ.10,000/-ల చొప్పున ప్రణాళిక క్రింద 2010-11 సంవత్సరంలో రూ. 51.00 లక్షలు మంజూరు చేయడమయింది. ఈ పథకం కోసం ప్రణాళిక క్రింద 2012-13 సంవత్సరానికి 741 మంది లబ్ధిదారులకు వర్తించే విధంగా రూ. 154.10 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

## Vi. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం :

1995 సంవత్సరంలో ఐక్యరాజ్య సమతి చేసిన తీర్మానాల ప్రకారం డిసెంబరు 3వ తేదీని అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంగా ప్రకటించడమయింది.

ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీని అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంగా పాటించడం జరుగుతున్నది.

2009 డిసెంబరు 3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకోవడం కోసం 2011-2012 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 0.40 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. 2011 డిసెంబరు 3వ తేదీన ఉత్సవాన్ని నిర్వహించడానికి 2012-13 సంవత్సరానికి ప్రణాళికేతరం క్రింద రూ. 0.40 లక్షలు ప్రతిపాదించడమయింది.

## Vii. విచక్షణాత్మక గ్రాంట్లు:

బ్రెయిలీ లిపి పితామహుడు, అంధుల పూజ్యుడు, లూయి బ్రెయిలీ జన్మదినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం జనవరి 4వ తేదీన ప్రతీ జిల్లాలోను జరుపుకోవడమవుతున్నది. ఈయన జన్మదిన వేడుకలను జిల్లాలలో ప్రభుత్వ ఉత్సవంగా జిల్లా కలెక్టర్లు నిర్వహిస్తున్నారు. వీటిని జిల్లాలో ఒకే ఒక చోట జిల్లాలో పనిచేస్తున్న అంధవికలాంగుల సంఘాల ప్రతినిధులకు ప్రమేయం కల్పించడం ద్వారా నిర్వహించడం జరుగుతున్నది. విచక్షణాత్మక గ్రాంట్ల క్రింద కేటాయించే బడ్జెట్టును ఇందు నిమిత్తం వినియోగించడం జరుగుతున్నది.

2011 జనవరి, 4వ తేదీ వేడుకను జరుపుకోవడానికై 2011-12 సంవత్సరానికి గాను ప్రణాళికేతర క్రింద 1.50 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది. 2012 జనవరి, 4వ తేదీ వేడుకను జరుపుకోవడానికై 2012-13 సంవత్సరానికి గాను ప్రణాళికేతర క్రింద రూ.1.50 మొత్తాన్ని ప్రతిపాదించడం జరిగింది.

## Viii. పెట్రోల్/డీజిల్ కొనుగోలు:

ఏడాదికి రూ. 24,000/- ఆదాయం కలిగివుండి, మోటారు బిగించిఉన్న వాహన యజమానులు అయిన వికలాంగులకు పెట్రోల్ / డీజిల్ కొనుగోలుకై అయ్యే వాస్తవ వ్యయంపై ఈ క్రింది సూచించిన విధంగా 50 శాతం సబ్సిడిని మంజూరు చేయడం జరుగుతున్నది.

| వాహన రకం | నెలకు అనుమతించిన లీటర్ల సంఖ్య |
|---|---|
| 2. అంతకు తక్కువ అశ్వశక్తి గల వాహనాలకు | 15 లీటర్లు |
| 2 కంటే పై బడి అశ్వశక్తి గల వాహనాలకు | 25 లీటర్లు |

పెట్రోలు / డీజిల్ కొనుగోలుపై సబ్సిడీని వాహనం గల వికలాంగులు తమ ఇంట నుండి పని స్థలానికి వెళ్ళేందుకు, తిరిగి వచ్చేందుకు, అతనికి/ఆమెకు అవసరమయితే తమ దైనందిన కార్యకలాపాల కోసం మాత్రమే లభ్యంగా ఉంచడం అవుతుంది.

2011-12 సంవత్సరానికి ప్రణాళిక క్రింద రూ. 2.00 లక్షల మొత్తాన్ని మంజూరుచేయడం జరిగింది. 2012-13 సంవత్సరానికి గాను 130 మంది వికలాంగ ఉద్యోగులకు ప్రయోజనం కల్పించడానికై ప్రణాళిక క్రింద రూ. 2.00 లక్షల మొత్తాన్ని ఈ పథకం క్రింద ప్రతిపాదించడమైనది.

## డి. ఉపకార వేతనాలు :

వికలాంగులైన విద్యార్థులకు వివిద రకాల ఉపకారవేతనాల కోసం బడ్జెట్ కేటాయింపును ఈ క్రింది చూపడమయింది.

**(రూ. లక్షలలో)**

| వరుస సంఖ్య | అంశం | 2010-11 అకౌంట్లు | | 2011-2012 సవరించిన అంచనాలు | | 2012-13 బడ్జెటు అంచనాలు | |
|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక |
| 1. | 1 నుండి 10 వ తరగతులకు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్పులు | - | 91.10 | - | 199.00 | - | 199.00 |
| 2. | మానసిక వికలాంగులైన పిల్లలకు స్కాలర్ షిప్పులు | - | 16.69 | - | 200.00 | - | 200.00 |
| 3. | పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు & స్టైఫండ్ | - | 330.34 | - | 500.00 | - | 500.00 |
| 4. | టైపు రైటింగ్, షార్ట్ హేండ్ పరీక్షలు, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్ | - | - | - | 1.00 | - | 1.00 |
| | **మొత్తం** | **-** | **438.13** | **-** | **900.00** | **-** | **900.00** |

### i) 1 నుండి 10 వ తరగతి వారికి ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్పులు :

2008-09 సం11 నుండి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1,00,000/-ల కంటే తక్కువ ఉన్న 1 నుండి 10వ తరగతి చదువుతున్న వికలాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పులను, ప్రభుత్వం 24-11-2008 తేది మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 44 లో పెంచింది.

### ఇతర అలవెన్సులు, స్కాలర్‌షిప్‌ల రేట్లు క్రింది విధంగా ఉన్నాయి

| తరగతి | నెలకు ఉపకారవేతనం | నెలకు ప్రయాణ అలవెన్స్ (శారీరక వికలాంగులకు | ప్రోస్థటిక్/ ఆర్థోపెటిక్ సాధనాల నిర్వహణకు నెలకు (శారీరక వికలాంగులకు మాత్రమే) | నెలకు రీడర్ల అలవెన్స్ (అంధులకు మాత్రమే) |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| | రూ. | రూ. | రూ. | రూ. |
| 1 నుండి 5 వరకు | 70/- | 50/- | 25/- | 25/- |
| 6 నుండి 8 వరకు | 100/- | 50/- | 25/- | 25/- |
| 9 నుండి 10 వరకు | 182/- | 50/- | 25/- | 50/- |

17,008 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడానికై 2011-12 సంవత్సరానికి ప్రణాళిక క్రింద రూ. 199.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది. 17,008 మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించడానికై 2012-13 సంవత్సరానికి రూ. 199.00 లక్షల మొత్తాన్ని ప్రణాళిక క్రింద ప్రతిపాదించడం జరిగింది.

## ii. మానసిక వికలాంగులైన పిల్లలకు స్కాలర్ షిప్పులు :

తల్లిదండ్రులు/ గార్డియన్ల వార్షిక ఆదాయం రూ. 1,00,000/- ల కంటే తక్కువ ఉన్న మానసిక వికలాంగులైన పిల్లలకు వారికి ఉద్దేశించినటువంటి ప్రత్యేక పాఠశాలల్లో చేరిన, ఒక్కొక్క పిల్లవానికి ఏడాదికి రూ. 1,000/-ల స్కాలర్ షిప్పును మంజూరు చేయడమవుతుంది. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం నుండి సహాయ గ్రాంటు పొందనటువంటి ప్రభుత్వేతర సంస్థలు నడుపుతున్న ప్రత్యేక పాఠశాలల్లో చేరిన మానసిక వికలాంగులయిన పిల్లలకు మాత్రమే పరిమితం చేయడం జరిగింది.

4000 మంది పిల్లల ప్రయోజనార్థం 2011-12 సంవత్సరంలో ప్రణాళిక క్రింద రూ. 200.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది. 2012-13 సంవత్సరానికి గాను 4000 మంది మానసిక వికలాంగులైన పిల్లలకు ప్రయోజనం చేకూర్చడానికై ప్రణాళిక క్రింద రూ. 200.00 లక్షల మొత్తాన్ని ఒక్క లబ్ధిదారునికి రూ. 5,000/- చొప్పున ప్రతిపాదించడమయింది.

### iii. పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు & స్టైఫండ్‌లు :

తలిదండ్రుల/సంరక్షకుల వార్షిక ఆదాయం రూ. 1,00,000/-కు మించని విద్యార్థులకు, 2008-09 సంవత్సరం నుండి 03.07.2008 తేదీ నాటి జి.వో.నెం. 21 మహిళాభ్యుదయం, శిశు సంరక్షణ & వికలాంగుల సంక్షేమం (డి.డబ్ల్యు.ఎ1) శాఖ ద్వారా షెడ్యూల్డ్ తరగతుల విద్యార్థులకు సమానంగా వికలాంగులకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను, ట్యూషన్ రీయింబర్స్‌మెంట్‌ను ప్రత్యేక ఫీజును ప్రభుత్వం పెంచింది.

ఎం.టి.ఎస్ & ఆర్.టి.ఎఫ్ రెండింటికి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను కేటాయించుటకు, విడుదల చేయుటకు యస్.హెచ్ (55) ప్రకారం ప్రత్యేకంగా ప్రధాన పద్దును కొత్తగా ఏర్పాటు చేయడమైనది.

2011-12 సంవత్సరంకుగాను 6154 విద్యార్థులకు లబ్ధిచేకూరేందుకు రూ. 500.00 లక్షలను ప్రణాళిక క్రింద మంజూరు చేయడమయింది. 2012-13 సంవత్సరంకుగాను రూ. 500.00 లక్షలను ప్రతిపాదించడమైనది.

## ఇ. వికలాంగులకు జూనియర్ కళాశాల:

### i. బధిరులకు జూనియర్ కళాశాల, బాపట్ల:

గుంటూరుజిల్లా బాపట్లలో వున్న బధిరుల నైవాసిక పాఠశాల స్థాయిని అప్‌గ్రేడ్ చేస్తూ అదనపు సిబ్బంది లేకుండా 40 మంది విద్యార్థులతో ఇంటర్‌మీడియట్ తరగతులను 4.2.1998 తేదిగల డబ్ల్యు.డి.అండ్ సి.డబ్ల్యు (డబ్ల్యు.హెచ్ డెస్క్) శాఖ ఎం.ఎస్.నెం.11 జి.ఓ. ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది.

### ii. అంధులకు జూనియర్ కళాశాల, మహబూబ్ నగర్:

మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న అంధుల నైవాసిక పాఠశాలను అదనపు సిబ్బంది లేకుండా మంజూరైన 40 మంది విద్యార్థులతో ఇంటర్ మీడియట్ తరగతులను ఏర్పాటు చేయడానికై 3.2.2003 తేదిగల డబ్ల్యు.డి.అండ్ సి.డబ్ల్యు (డబ్ల్యు.హెచ్.డెస్క్) శాఖ ఎం.ఎస్.నెం.6 జీఓ. ద్వారా అప్‌గ్రేడ్ చేయడమయింది.

బధిరుల జూనియర్ కళాశాల నిర్వహణ కోసం ఈ క్రింది మొత్తాలను కేటాయించడం జరిగింది.

(రూ.లక్షలలో)

| వరుస సంఖ్య | అంశం | 2010-11 అకౌంట్లు | | 2011-12 సవరించిన అంచనాలు | | 2012-13 బడ్జెటు అంచనాలు | |
|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక |
| 1. | బధిరులకు జూనియర్ కళాశాల | - | 2.25 | - | 3.50 | - | 3.50 |
| | **మొత్తం** | **-** | **2.25** | **-** | **3.50** | **-** | **3.50** |

2011-12లో ప్రణాళిక క్రింద రూ.3.50 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. జూనియర్ కళాశాలల్లో ఆవర్తన, అనావర్తన వ్యయాన్ని భరించడానికిగాను 2012-13 సంవత్సరానికిగాను ప్రణాళిక క్రింద రూ.3.50 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

## ఎఫ్. వికలాంగులకోసం కార్పస్ నిధిని ఏర్పాటు చేయడం:

18.07.2000 తేదీగల మహిళాభ్యుదయ శిశుసంక్షేమ, వికలాంగుల సంక్షేమ (వికలాంగుల సంక్షేమం) శాఖ ఆర్.టి.నెం.247 జి.ఓ. ద్వారా కరీంనగర్ జిల్లాలోని మానసిక వికలాంగులైన పిల్లలకు వృత్తి విద్యా శిక్షణకోసం వికలాంగుల కార్పస్ నిధి పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

2011-12 సంవత్సరానికి ప్రణాళికేతర క్రింద రూ.0.05 లక్షలను మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా, 2012-13 సంవత్సరానికి రూ.0.05 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

## జి. సిబ్బందికి శిక్షణ:

ప్రభుత్వం సత్ఫలితాలను సాధించడానికి వీలుగా, సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. దిగువ స్థాయి ఉద్యోగులతో సహా ఉద్యోగుల అవసరాలను పరిగణనలోనికి తీసుకొంటూ శిక్షణ కార్యక్రమం అమలుకు ఉప ప్రణాళిక తయారు చేయవలసినదిగా 22.05.2002 తేదీ నాటి సాధారణ పరిపాలన (జి.పి.యం. అండ్ ఏఆర్‌డి) శాఖ జి.ఒ.ఎమ్.ఎస్.నెం.239 ద్వారా ప్రభుత్వం ఆదేశాలుజారీ చేయడమయినది.

సిబ్బంది శిక్షణ నిమిత్తం 2011-12 సంవత్సరానికిగాను రూ.8.21 లక్షలు మొత్తాన్ని

ప్రణాళికేతరం క్రింద మంజూరు చేయడమైనది. 2012-13 సంవత్సరానికిగాను ప్రణాళికేతరం క్రింద రూ.8.21 లక్షలు మొత్తాన్ని ప్రతిపాదించడమయినది.

## హెచ్. ఆంధ్ర ప్రదేశ్‌లోని వృద్ధులకు జాతీయ విధానాన్ని అమలుపరచడం:

వయోవృద్ధుల జాతీయ విధానంపై జాగృతిని కల్పించి పర్యవేక్షించడానికి, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రతి సంవత్సరం అక్టోబరు, 1వ తేదీన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవంగా జరుపుకోవడానికై 2011-12 సంవత్సరానికి రూ.5.00 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. 2012-13 సంవత్సరానికి రూ. 5.00 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది.

## ఐ. వికలాంగులకు స్పోర్ట్స్ మీట్ :

వికలాంగులలోని స్వతస్సిద్ధ ప్రతిభను వెలికి తీయడానికిగాను భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికలాంగుల క్రీడలను ప్రోత్సహిస్తున్నాయి. రాష్ట్ర, జిల్లా స్థాయిలలో వికలాంగులకు క్రీడలను నిర్వహించడానికై 2011-12 సంవత్సరానికిగాను రూ.5.00 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. 2012-13 సంవత్సరానికి రూ.5.00 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడం జరిగింది.

# అధ్యాయం - 2

# 2012-2013 బడ్జెటు ఫలితాలు

# శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం | లక్ష్యం/ఫలితాలు | 2012-13 నిర్వహణ వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్‌వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | అభినందనీయ అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4 | 4 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | ప్రధాన కార్యస్థానాల కార్యాలయం | ప్రధాన కార్యస్థానాల కార్యాలయాలకు వికలాంగుల సంక్షేమ కమీషనరు అధిపతిగా వుంటారు ఆయన నిర్దేశకునిగాను, పర్యవేక్షకుడిగాను మరియు ప్రధాన బడ్జెట్ నియంత్రణ అధికారిగా కూడా వ్యవహరిస్తారు | 133.95 | 41.00 | - | సహాయ డైరెక్టరు/నైవాసిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో నెలవారీ సమీక్షా సమావేశాలు. వికలాంగుల కోసం పనిచేస్తున్న అన్ని సంస్థలలో వార్షిక తనిఖీలు ఉపాధి, విద్యలో రిజర్వేషన్ల అమలును పర్యవేక్షించుట. ఇతర శాఖల దారిద్ర్య నిర్మూలన పథకాలలో వికలాంగుల కొరకు ప్రత్యేకించిన నిధులపై పర్యవేక్షణ | శాఖ సామర్ధ్యాన్ని మెరుగు పరచడం | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |
| 2. | జిల్లా కార్యాలయాలు<br>ఎ) జిల్లా కార్యాలయాలు | సిబ్బంది ఖర్చులు | 660.12 | 201.62 | - | హాస్టళ్ళు, ఎన్.జి.ఓ. సంస్థల, మరియు స్కాలర్‌షిప్పుల తనిఖీ, ఆర్ధిక మద్దతు పథకాల మంజూరు ఇతర శాఖలలో దారిద్ర్య నిర్మూలన పథకా లలో 3% ప్రత్యేక నిధుల పర్యవేక్షణ | సామర్ధ్యాన్ని మెరుగు పరచడ మయింది | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |

# అధ్యాయం - 2

# 2012-13 బడ్జెటు ఫలితాలు

# శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం | లక్ష్యం/ఫలితాలు | 2012-13 వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్‌వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | అభినందనీయ అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| బి. | హాస్టళ్ల నిర్వహణ | ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలను చేర్చుటకు సౌకర్యాలు మరియు సిబ్బంది ఖర్చులు | 688.07 | 232.28 | - | 4215 విద్యార్థులతో 40 హాస్టళ్లు, 3 సదనాలు | - విద్యను కొనసాగించుటకు విద్యార్థులకు విద్యను సమకూర్చడం - వారిపై వారికి నమ్మకం కలిగించడం - 100% ఫలితాలను పొందడం | సంవత్సరం పొడవునా | సకాలంలో సౌకర్యాలను కల్పించుట |
| సి. | హైదరాబాదులోని అంధ విద్యార్థుల ఉపాధ్యాయులకు శిక్షణ కేంద్రం (టి.పి.టి.వి.హెచ్) | శిక్షణ ఇచ్చే సిబ్బంది అభివృద్ధి చేయుటకు ప్రత్యేక పద్ధతులు, విధానం ద్వారా అంధ విద్యార్థులకు బోధించడానికి ఉపాధ్యాయులకు శిక్షణ | - | 4.00 | | ప్రత్యేకవిద్యలో 20 మంది ఉపాధ్యాయులకు శిక్షణ | పాఠశాలల్లో అంధ విద్యార్థులకు బోధించడం | సంవత్సరం పొడవునా | ఏమీలేదు |
| | ఇతర పథకాలు<br>1) ఆర్థిక పరమైన పథకాలు | -వ్యాపారం చేసుకోవడానికి వికలాంగులకు సబ్సిడీ<br>- వికలాంగ అడ్వకేట్లకు ఆర్థిక సహాయం<br>- ప్రతి సంవత్సరం జనవరి 4వ తేదీన రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయిలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన ఉత్సవాలను | 100.65 | 156.10 | - | | - జీవనాన్ని కొనసాగించుటకు వనరులను అందించడం<br>-పుస్తకాల కొనుగోలు బార్ కౌన్సిల్‌లో ప్రవేశం కోసం ఆర్థిక సహాయం సమకూర్చడం | -<br>సంవత్సరం పొడవునా | -<br>సకాలంలో విడుదల పరిపాలక మంజూరు |

# అధ్యాయం - 2

## 2012-13 బడ్జెటు ఫలితాలు

## శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-13 వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్‌వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| | | నిర్వహించడం<br>- ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవ సందర్భంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ఉత్సవాలను నిర్వహించడం<br>- ప్రోత్సాహక అవార్డుల ద్వారా వికలాంగులు మామూలు వ్యక్తులతో సమీకృతం కావడాన్ని ప్రోత్సహించడం<br>-వికలాంగులు ఇంటి నుండి పనిచేస్తున్న ప్రదేశానికి, మళ్లీ ఇంటికి వెళ్లడానికి వీలుగా పెట్రోలు/డీజిలు కొనుగోలు వాస్తవ ఖర్చుపై 50శాతం సబ్సిడీని సమకూర్చడం | | | | | - సమాజంలో ప్రధాన జన జీవన ప్రవంతి లోకి తేవడం కోసం వికలాంగులను వివాహ మాడడానికి సాధారణ వ్యక్తులను ప్రోత్సహించడం. | సంత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |

# అధ్యాయం - 2

## 2012-13 బడ్జెటు ఫలితాలు

## శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-13 వ్యయం ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్/వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| 2. | విద్య మద్దతు పథకాలు | - అంధ విద్యార్థులకు బ్రెయిలీ పాఠ్యపుస్తకాల ప్రింటింగ్ సరఫరా<br>- హాస్టళ్లు, నైవాసిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకములు సరఫరా బెడ్డింగ్ వస్తువులు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు సరఫరా, వికలాంగ విద్యార్థులకు ఆర్థిక సహాయం.<br>- ఐటిఐ, పాలిటెక్నిక్ కోర్సులు చదువుతున్న వికలాంగ విద్యార్థులకు పుస్తకాలు, సాధనాలు కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం<br>- సంగీత వాయిద్యాల కొనుగోలు కోసం సంగీత కళాశాలలో చదువుతున్న అంధ విద్యార్థులకు, ఆర్థిక సహాయం | 22.00 | 10.00 | -<br>- | | - వ్యయ ప్రమేయం గల కదలికలకు సంబంధించిన భారాన్ని వికలాంగులపై తగ్గించడం<br>- మెరుగైన ఫలితాలను సాధించుటకు ఫీ రియంబర్స్‌మెంట్, పరికరాలు, సంగీత పరికరాలు, అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఏర్పాటు చేయటం. | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |

# అధ్యాయం - 2
## 2012-13 బడ్జెటు ఫలితాలు
## శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-13 వ్యయం ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్కు్వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| | | - పోస్ట్ మెట్రిక్ కోర్సులు చదువు తున్న వికలాంగ విద్యార్థులకు ట్యూషన్ రుసుమును మంజూరు చేయడం. | | | | | | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |
| 3. | వికలాంగుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు | - విద్యను కొనసాగించటానికి వికలాంగ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం 1 నుండి 10వరకు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు | - | 400.00 | - | | | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |

## అధ్యాయం - 2

## 2012-13 బడ్జెటు ఫలితాలు

# శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-13 వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్‌వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| | | -పాఠశాలకు వంపడాన్ని ప్రోత్సహించడం కోసం మానసిక వికలాంగుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు<br><br>-మెరుగైన ఉపాధి అవకాశాల కోసం టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షలు, ఇతర పోటీ పరీక్షలలో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు రుసుము తిరిగి చెల్లించుట. | | | | | - వికలాంగులకు ఉన్నత విద్యను సమకూర్చడం<br><br>- వారిపై వారికి నమ్మకం కలిగించడం<br>- 100% ఫలితాన్ని సాధించుటకు నాణ్యమైన విద్యను సమకూర్చడం | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |

# అధ్యాయం - 2

## 2012-13 బడ్జెటు ఫలితాలు

## శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2013-13 వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్/వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| 4. | వికలాంగులకు ప్రభుత్వ నైవాసిక పాఠశాలలు | సిబ్బంది ఖర్చులు మరియు విద్యార్థులకు సౌకర్యాలు | 569.78 | 500.00 | - | | - గృహాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి<br>- సర్వీసుల స్థాయిని పెంచడం, ఆధునీకరించడం మరియు గృహాలలో కనీస సదుపాయాలను ఏర్పాటు చేయడం<br>- వృత్తి శిక్షణ, మరియు ఇతర ఉపాధి ప్రాముఖ్యతగల కోర్సులను ప్రవేశపెట్టుట | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |

# అధ్యాయం - 2
## 2012-13 బడ్జెటు ఫలితాలు
## శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-2013 వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్కువాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| | | | | | | | -పిల్లల/బాలల మరియు సంస్థల పర్యవేక్షణకు కంప్యూటరీకరించినవని తీరును ప్రవేశ పెట్టుట<br>- విద్యను కొనసాగించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం<br>- వారిపై వారికి నమ్మకాన్ని కలిగించడం<br>- 100% ఫలితాలను సాధించుటకు నాణ్యమైన విద్యను సమకూర్చడం. | | |

## అధ్యాయం - 2
## 2012-13 బడ్జెటు ఫలితాలు
# శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-2013 వ్యయం ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్/వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| 5. | పోస్ట్‌మెట్రిక్ చదువుతున్న వికలాంగుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు (ఆర్‌టిఎఫ్ & ఎంటిఎఫ్) | పోస్ట్‌మెట్రిక్ చదువుతున్న వికలాంగుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు | - | 500.00 | - | | 1. విద్యను కొనసాగించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం 2. వారిపై వారికి నమ్మకాన్ని కలిగించడం 3. 100% ఫలితాలను సాధించుటకు నాణ్యమైన విద్యను సమకూర్చడం. | సంవత్సరం పొడవునా | 2009-10 బడ్జెట్ అంచనాలలో బడ్జెటును సమకూర్చలేదు. |
| 6. | బధిరులకు జూనియరు కళాశాలలను ప్రారంభించడం, నిర్వహణ | సిబ్బంది ఖర్చులు మరియు విద్యార్థులకు సౌకర్యాలు | - | 3.50 | - | | - విద్యను కొనసాగించడానికి, విద్యార్థులను ప్రోత్సహించడం - వారిపై వారికి నమ్మకం కలిగించడం. - 100% ఫలితాన్ని సాధించుటకు నాణ్యమైన విద్యను సమకూర్చడం. | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |

# అధ్యాయం - 2

## 2012-13 బడ్జెటు ఫలితాలు

## శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-13 వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్‌వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| 7. | వికలాంగులకు కార్పస్ నిధిని కల్పించడం | మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలు నడుపు తున్న ప్రభుత్వేతర సంస్థలకు సహాయం | 0.05 | - | - | మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలు నడుపుతున్న ప్రభుత్వే తర సంస్థలకు సహాయం | మానసిక వికలాంగుల విద్యార్థులకు వృత్తి విద్య శిక్షణను సమకూర్చడం | సంవత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |
| 8. | వికలాంగులకోసం పాఠశా లలు సదనాలు/భవనాలు నిర్మాణం | వికలాంగులు సులభంగా ప్రవేశించడం కోసం అవరోధాలు లేకుండా సంస్థలకు శాశ్వత గృహాల నిర్మాణం | - | 1500.00 | - | వికలాంగులు సులభంగా ప్రవే శించడం కోసం శాశ్వత గృహాల నిర్మాణం | శాశ్వత భవనాలు నిర్మించటం | సంత్సరం పొడవునా | 2009-10 బడ్జెట్ అంచనాలలో బడ్జెట్‌ను సమకూర్చ లేదు. |
| 9. | శిక్షణ నిమిత్తం | ఈ శాఖలోని సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం | 8.21 | - | - | ఈ శాఖలోని సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం | నాణ్యమైన సేవ లను అందిం చడానికి సామ ర్థ్యాన్ని మెరుగు పరచడం. | సంత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |

## అధ్యాయం - 2

## 2012-13 బడ్జెటు ఫలితాలు

# శాఖ పేరు : వికలాంగుల సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-13 వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్‌వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| 10. | ఆంధ్రప్రదేశ్‌లోని వృద్ధులకు జాతీయ పాలసీని అమలు పరచడం | వృద్ధుల హక్కులు, సౌకర్యాలపై వారికి అవగాహనను కల్గించడం | - | 5.00 | - | జాగూరకతను కల్గించుట మరియు ప్రతి సంవత్సరం జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించుట | మెరుగైన సేవలను ఏర్పాటు చేయడం | సంత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |
| 11. | వికలాంగులకు స్పోర్ట్స్ మీట్స్ | వికలాంగులకు జిల్లా రాష్ట్ర స్థాయిలలో క్రీడల పోటీలను నిర్వహించుట | - | 5.00 | - | ప్రతిసంవత్సరం జిల్లా, రాష్ట్ర స్థాయిలలో క్రీడల పోటీలను నిర్వహించుట | వికలాంగులను ప్రోత్సహించుట | సంత్సరం పొడవునా | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |
| | **మొత్తం** | | **2182.83** | **3567.50** | 0.00 | | | | |

# అధ్యాయం - 2
## అనుబంధం - 1
## 2012-13 బడ్జెటు ఫలితాలు
# శాఖపేరు : ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు | లక్ష్యం/ఫలితాలు | 2012-13 నిర్వహణ వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్‌వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | అభినందనీయ అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| 1. | ఎపివిసిసికి మేనేజీరియల్ సబ్సిడీ | | - | - | - | | | | |
| ఎ) | పునరావాసం, అనుబంధ సామాగ్రుల సరఫరా | అవసరంలో వున్న వికలాంగులకు సామాగ్రి, సాధనాల సరఫరా<br>అంధ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఆపై తరగతుల కొరకు ఎంపి3 సిడి ప్లేయర్లు, పాఠాలను రికార్డుచేసిన సిడిలు, టేపురికార్డర్లు, క్యాసెట్ల సరఫరా<br>మోటారుతో కూడిన వాహనాలు, ల్యాప్‌టాప్‌ల సరఫరా | - | 250.00 | - | 55739 మంది లబ్దిదారుల కదలికలను మెరుగుపరచడం. విద్య, జీవనోపాదులకు వీలు కల్గించడం | కదలికలో సమగ్ర అభివృద్ధి విద్య, జీవనోపాధి అవకాశాలకు వీలు కల్గించడం. ప్రామాణిక జీవనాన్ని సాగించడం. | సంత్సరం మొత్తం | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |
| బి) | జీతాల నిమిత్తం ఎపివిసిసికి మేనేజీరియల్ సబ్సిడి | సిబ్బంది ఛార్జీలు | 42.17 | 450.00 | - | సర్వీసులు సమకూర్చడానికి వ్యవస్థాపన, నిర్వహణ | వికలాంగులకు మెరుగైన సేవలు అందించడం | సంవత్సరం మొత్తం | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు. |

# అధ్యాయం - 2
# 2012-13 బడ్జెటు ఫలితాలు

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం | లక్ష్యం/ఫలితాలు | 2012-13 నిర్వహణ వ్యయం | | | నిర్ణీతపరిమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్‌వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | | | | |
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| 2. | ఎపివిసిసికి పెట్టుబడులు | శిక్షణ-ఉత్పాదక కేంద్రాల నిర్వహణ వృత్తివరమైన రంగాలలో పోటీ పరీక్షలు, వికలాంగుల శిక్షణకు వృత్తి విద్యా శిక్షణను కూడా సమకూర్చడం | - | 100.00 | - | వికలాంగులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి సాంకేతిక, సాంకేతికేతర రంగాలలో 5504 మంది లబ్ది దారులకు సామగ్రి సాధనాల తయారీ, వృత్తి విద్యా శిక్షణను సమకూర్చడం. | వికలాంగులు వారి సమగ్ర అభివృద్ధికి ఉపాది అవకాశాలను పొందడం కోసం సాధికారత | సంవత్సరం మొత్తం | సకాలంలో విడుదలలు, పరిపాలక మంజూరులు |
| | మొత్తం : | | 42.17 | 800.00 | - | | | | |

# అధ్యాయం - 3

## సంస్కరణలు, విధాన పరమైన చర్యలు

### ఎ) మూడు శాతం నిధులపై సహాయ సంచాలకులు, ప్రధాన కార్యస్థానం పర్యవేక్షణ :

పి.డబ్లూ, డి చట్టంలోని నిబంధనల ప్రకారం వికలాంగులైన వ్యక్తుల సంక్షేమం కోసం అన్ని అభివృద్ధి కరమైన శాఖలకు సంబంధించిన నిధులలో 3 శాతాన్ని కేటాయించాలి. 9-1-2002 తేదిగల ఎంఎస్‌నెం.1, డబ్లూడి, సిడబ్ల్యూ, డి. డబ్ల్యూ (డిడబ్ల్యూ) శాఖ జి.వో. ద్వారా వికలాంగులైన వ్యక్తుల కోసం ప్రతీశాఖలోని పేదరిక నిర్మూలనా పథకాలలో మూడు శాతం నిధులను కేటాయించడం తప్పని సరి అని ప్రభుత్వం పేర్కొన్నది. జిల్లాస్థాయిలో సహాయ సంచాలకులు రాష్ట్రస్థాయిలో కమీషనర్ యితర శాఖలు కేటాయిస్తున్న మూడు శాతం నిధులను పర్యవేక్షిస్తున్నారు.

### బి) వికలాంగులను గుర్తించడానికి అనుసరించదగు సాఫ్ట్‌వేర్, పునరావాసం, సాధికారత :

1995 వికలాంగుల చట్టం, వివిధ వైకల్యాలను మదింపు చేయడానికి సర్టిఫికేషన్ విధానాలు 2001-02లో మార్గదర్శకాలను దృష్టిలో వుంచుకొని, ప్రస్తుత చట్టాలను రద్దుపరుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ వైకల్యాలను మదింపు చేయడం కోసం సర్టిఫికేషన్ విధానాలను 1.12.2009 తేదీ గల జి.వో.ఎం.ఎస్.నెం. 31 ద్వారా జారీ చేసింది. వైకల్యాల శాతం విషయంలో వికలాంగులందరినీ తిరిగి మదింపు చేయడం అవుతుంది. ప్రస్తుతం ఉన్నటువంటి వైద్య ధృవీకరణ పత్రాలను అన్నింటిని రద్దుచేసి తిరిగి కొత్తగా జారీ చేయడం జరుగుతుంది. గ్రామీణాభివృద్ధి శాఖ వికలాంగుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎన్ఐఎంహెచ్ శాఖల సన్నిహిత సహకారంతో హెచ్ఎంఆర్ఐ సహాయంతో వికలాంగుల మదింపు ఒక శాస్త్రీయ పద్ధతిలో వ్యూహంతో అవలంభించింది. ఈ సాఫ్ట్‌వేర్ యస్ఎడిఇఆర్ఎఎం (సౌలభ్యం కోసం వికలాంగుల మదింపు, పునరావాసం, సాధికారత కోసం సాఫ్ట్‌వేర్)గా పిలవడం జరిగింది.

## సి) అంగవైకల్యం గల వ్యక్తులకు అడ్డంకులు లేని పర్యావరణం :

అంగవైకల్యం గల వ్యక్తులకు అడ్డంకులు లేని పర్యావరణం కల్పించడం. 1995, అంగవైకల్యం గల వ్యక్తులు (సమానం అవకాశాలు, హక్కుల రక్షణ, పూర్తి భాగస్వామ్యం) చట్టం యొక్క ప్రధాన లక్ష్యంగా ఉంది.

కేంద్ర ప్రజాపనుల శాఖ మార్గదర్శక సూత్రాల ప్రకారం వికలాంగులు సులభంగా ప్రవేశించడానికి అడ్డంకులు లేని పర్యావరణం కల్పించడం కోసం ప్రభుత్వంలోని అన్ని శాఖలను, ముఖ్యమైన  ఏజన్సీలను ఆదేశిస్తూ ప్రభుత్వం 17.06.2002 తేదిగల ఎం ఎస్‌నం. 30, డబ్ల్యూడి, సిడబ్ల్యూడి డబ్ల్యూశాఖ జి.వో. ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

వికలాంగులైన వ్యక్తులు సులభంగా ప్రవేశించడం కోసం అడ్డంకులు లేని పర్యావరణంను కల్పించేటట్లు అన్ని శాఖలు, కలక్టరేటు కార్యాలయాలు, బ్యాంకులు, విద్యాసంస్థలు, బస్‌స్టేషనులు, ఆస్పత్రులు, రైల్వేస్టేషన్‌లు, ప్రజావినియోగ భవనాలు ఉండేటట్లు చూడాలి. వికలాంగులైన వ్యక్తులు సులభంగా ప్రవేశించడానికి వీలుగా ర్యాంపులు, ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు, లిఫ్టులలో ఆడియోసిగ్నలు,  ఫ్లాట్‌పారం మీద ట్యాకుటైళ్ళు, సైనేజ్‌లు మొదలయిన వాటిని ఏర్పాటు చేయాలి. వికలాంగులు సులభంగా ప్రవేశించడం కోసం అడ్డంకులు లేని విధంగా ఏర్పాటు చేయడానికి సలహాలను ఇచ్చే నిమిత్తం, వికలాంగులు సులభప్రవేశం కోసం ప్రజావినియోగ భవనాలు, పర్యాటక ప్రదేశాలు, సందర్శన ప్రదేశాలలో యాక్సెస్ ఆడిట్‌ను చేపట్టాలి.

## డి) ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్ :

1995 వికలాంగుల చట్టంలోని 33వ విభాగం అనుసరించి వికలాంగ ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించడమవుతుంది. అందులో బదిరులు లేదా అంధులు లేదా ఓహెచ్ లేదా బుద్ధిమాంద్యంగల వారికి రిజర్వేషన్ కల్పించాలి. ఆ విధంగా గ్రూప్-సి, గ్రూప్-డి సర్వీసులలో గ్రూపు-1, గ్రూపు-2 సర్వీసులలో ప్రభుత్వం 3 శాతం రిజర్వేషన్ కల్పించడమైంది.

## ఇ) విద్యాసంస్థలలో 3 శాతం రిజర్వేషన్ :

పిడబ్ల్యూడి చట్టంలో 39వ విభాగం ప్రకారం అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, ఇతర విద్యా సంస్థలు ప్రభుత్వం నుండి సహాయం పొందుతున్న కారణంగా వికలాంగులకు మూడు

శాతం కంటే తక్కువ కాకుండా సీట్లను రిజర్వు చెయ్యాలి. వికలాంగులకు అన్ని విద్యా సంస్థలు 3 శాతం రిజర్వేషను కల్పించాలి.

## ఎఫ్) వృత్తి విద్యా శిక్షణలు :

ఇతర వ్యక్తులతో సమానంగా వికలాంగుల సాధికారతనిమిత్తం ఐటిఐ, ఐటిఐ యేతర ట్రేడ్‌లలో 12 టీసిపిసిలలో వృత్తివిద్యా శిక్షణలు కల్పించడం అయినది. తదుపరి కంప్యూటర్లు, టివి మరమ్మత్తులు, సెల్‌ఫోన్ సర్వీసింగ్, జర్నలిజం వంటి ఆధునిక ట్రేడ్‌లలో కూడా ఈ సంస్థశిక్షణ యిస్తుంది. పెద్ద ఎత్తున పోటి పరిక్షలకు ప్రత్యేక కోచింగును కల్పిస్తున్నది.

## జి) ఒకచోట సేవలు బహుళ రంగాల సమన్మయీకరణ :

వికలాంగులకు నాణ్యతాపరమైన సేవలను అందించడానికి వికలాంగుల ఇబ్బందులను నివారించడానికి ఒకే చోటు సేవలు బహుళ రంగాల సమన్మయీకరణ విధానాన్ని అమలు పరచడం అయింది. త్వరిత గతిన గుర్తించి వికలాంగుల ఇబ్బందులను నివారించడానికి వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ, మహిళాశిశుసంక్షేమ శాఖల సమన్మయీకరణతో ఒకే చోటసేవల విధానాన్ని అనుసరించడమయింది.

# అధ్యాయం - 4

## ప్రధాన కార్యాలయం: వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

## సచివాలయ కార్యాలయము: మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ

## 2010-2011, 2011-12 సంవత్సరంలో పనితీరు సమీక్ష, 2012-13 కోసం భౌతిక లక్ష్యాలు

| వ.సం. | పథకము పేరు | భౌతిక లక్ష్యాలు 2010 - 2011 | | భౌతిక లక్ష్యాలు 2011 - 2012 | | ప్రతిపాదిత భౌతిక లక్ష్యాలు 2012-2013 | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ప్రధాన కార్యస్థాన కార్యాలయం | సిబ్బంది | - | - | - | - | - |
| 2. | జిల్లా కార్యాలయాలు | సిబ్బంది | - | - | - | - | - |
| | ఎ. జిల్లా కార్యాలయాలు | సిబ్బంది | - | - | - | - | - |
| | బి. వసతి గృహాలు & టిసిటివిహెచ్‌ల నిర్వహణ | 4215 | 4215 | 4215 | 4215 | 4215 | - |
| | సి. ఆర్థిక సహాయ పథకాలు | | | | | | |
| | (1) ఆర్థిక పునరావాసం | 6600 | 3286 | 3266 | 999 | 3266 | - |
| | (2) ఇతర పథకాలు : హాస్టల్ విద్యార్థులకు నోటు | 155 | 104 | 155 | 100 | 155 | - |
| | పుస్తకాల పంపిణీ | | | | | | |
| | (3) వికలాంగులు, సాధారణ వ్యక్తుల మధ్య | 1510 | 1439 | 3080 | 962 | 741 | - |
| | వివాహాల కోసం ప్రోత్సాహక అవార్డులు | | | | | | |
| 3. | వికలలాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు | 17370 | 9735 | 21008 | 7649 | 21008 | - |
| 4. | వికలాంగులకు ప్రభుత్వ నైవాసిక పాఠశాలలు | 1740 | 1740 | 1740 | 1740 | 1740 | - |
| 5. | పోస్ట్‌మెట్రిక్ వికలాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు | నిర్ధిష్ట లక్ష్యము లేదు | 2815 | నిర్ధిష్ట లక్ష్యము లేదు | నిర్ధిష్ట లక్ష్యము లేదు | నిర్ధిష్ట లక్ష్యము లేదు | వికలాంగ విద్యార్థులకు సెట్యురేటర్ మోడ్‌లో మంజూరు అందు- మూలముగా నిర్ధిష్ట లక్ష్యములు లేవు. |
| 6. | బధిరులకు జూనియర్ కాలేజీ ఆరంభం, నిర్వహణ | 80 | 80 | 80 | 80 | 80 | - |
| 7. | ఏపివిసిసిలో పెట్టుబడులు | 1416 | 1062 | 1666 | 1250 | 1666 | - |
| 8. | వికలాంగరిలకు పునరావాసం, కృత్రిమ అవయవాల పంపిణీ | 15625 | 8327 | 15625 | 11843 | 15624 | - |

# అధ్యాయం - 5
## 2010-2011 సంవత్సర ఆర్థిక పనితీరు సమీక్ష

| వ.సం. | పథకము పేరు | ప్రణాళికేతర | | ప్రణాళిక | | మొత్తం | | తేడాలకు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ | వ్యయం | బడ్జెట్ | వ్యయం | బడ్జెట్ | వ్యయం | కారణాలు |
| 1. | ప్రధాన కార్యాలయం | 109.20 | 120.18 | 41.00 | 31.61 | 150.20 | 151.79 | - |
| 2. | జిల్లా కార్యాలయాలు | | | | | | | డి.టి.ఏ. అనుమతి చేయక పోవడం వలన మరియు ప్రభుత్వము ఫ్రీజింగ్ విధించడం వలన ఆర్.ఓ. లేకపోవడం వలన |
| | ఎ. జిల్లా కార్యాలయాలు | 487.48 | 476.02 | 163.81 | 158.80 | 651.29 | 634.82 | |
| | బి. వసతి గృహాలు & టిసిటివిహెచ్ నిర్వహణ | 581.72 | 527.23 | 240.52 | 179.80 | 822.24 | 707.03 | |
| | సి. ఆర్థిక సహాయ పథకాలు | | | | | | | |
| | (1) ఆర్థిక పునరావాసం | 198.00 | 79.96 | 0.00 | 0.00 | 198.00 | 79.96 | |
| | (2) ఇతర పథకాలు : హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ | 3.45 | 0.20 | 3.00 | 1.20 | 6.45 | 1.40 | |
| | (3) వికలాంగులు, సాధారణ వ్యక్తుల మధ్య వివాహాల కోసం ప్రోత్సాహక అవార్డులు | 0.00 | 0.00 | 151.00 | 143.95 | 151.00 | 143.95 | ప్రభుత్వము ఫ్రీజింగ్ విధించడం వలన |
| 3. | వికలాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు | 0.00 | 0.00 | 200.00 | 110.67 | 200.00 | 110.67 | 4వ క్వార్టర్ బడ్జెట్ రాకపోవడం వలన |
| 4. | వికలాంగులకు ప్రభుత్వ నైవాసిక పాఠశాలలు | 412.54 | 369.42 | 346.00 | 522.31 | 758.54 | 891.73 | సిబ్బంది జీతాలు పెరగడంవల్ల |
| 5. | పోస్ట్‌మెట్రిక్ వికలాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు | 0.00 | 0.00 | 500.00 | 334.30 | 500.00 | 334.30 | ఓసి వికలాంగులకు మాత్రమే ఈ శాఖ మంజూరు చేస్తున్నది |
| 6. | బధిరులకు జూనియర్ కాలేజీ ఆరంభం, నిర్వహణ | 0.00 | 0.00 | 3.50 | 2.55 | 3.50 | 2.55 | 4వ క్వార్టర్ బడ్జెట్ రాకపోవడం వలన |
| 7. | సదనాలు వసతి గృహాలు నిర్మాణం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | - |
| 8. | శిక్షణ | 8.21 | 2.70 | 0.00 | 0.00 | 8.21 | 2.70 | డిమాండ్ తక్కువ వలన |
| 9. | ఏపివిసిసికు నిర్వహణా సబ్సిడి | 28.80 | 28.80 | 450.00 | 450.000 | 478.80 | 478.80 | - |
| 10. | వికలాంగులకు పునరావాసం, కృత్రిమ అవయవాల పంపిణీ పథకం | 0.00 | 0.00 | 250.00 | 133.24 | 250.00 | 133.24 | ప్రభుత్వము ఫ్రీజింగ్ విధించడం వలన |
| 11. | ఏపివిసిసిలో పెట్టుబడులు | 0.00 | 0.00 | 85.00 | 63.75 | 85.00 | 63.75 | |

# అధ్యాయం - 5
# 2011-2012సంవత్సర ఆర్థిక పనితీరు సమీక్ష

| వ.సం. | పథకము పేరు | ప్రణాళికేతర | | ప్రణాళిక | | మొత్తం | | తేడాలకు కారణాలు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ | వ్యయం | బడ్జెట్ | వ్యయం | బడ్జెట్ | వ్యయం | |
| 1. | ప్రధాన కార్యాలయం | 123.60 | 94.87 | 41.00 | 22.47 | 164.60 | 117.34 | |
| 2. | జిల్లా కార్యాలయాలు | | | | | | | |
| | ఎ. జిల్లా కార్యాలయాలు | 631.67 | 385.97 | 176.77 | 111.94 | 808.44 | 497.41 | |
| | బి. వసతి గృహాలు & టిసిటివిహెచ్ నిర్వహణ | 670.92 | 429.47 | 210.23 | 145.19 | 881.15 | 574.66 | |
| | సి. ఆర్థిక సహాయ పథకాలు | | | | | | | |
| | (1) ఆర్థిక పునరావాసం | 98.00 | 29.97 | 0.00 | 0.00 | 98.00 | 29.97 | |
| | (2) ఇతర పథకాలు | 0..00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | |
| | (3) వికలాంగులు, సాధారణ వ్యక్తుల మధ్య వివాహాల కోసం ప్రోత్సాహక అవార్డులు | 0.00 | 0.00 | 308.00 | 96.20 | 308.00 | 96.20 | |
| 3. | వికలాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు | 0.00 | 0.00 | 399.00 | 98.96 | 399.00 | 98.96 | |
| 4. | వికలాంగులకు ప్రభుత్వ నైవాసిక పాఠశాలలు | 527.51 | 280.45 | 346.00 | 436.05 | 873.51 | 716.50 | |
| 5. | పోస్ట్‌మెట్రిక్ వికలాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు | 0.00 | 0.00 | 500.00 | 253..94 | 500.00 | 253.94 | |
| 6. | బధిరులకు జూనియర్ కాలేజీ ఆరంభం, నిర్వహణ | 0.00 | 0.00 | 3.50 | 2.57 | 3.50 | 2.57 | |
| 7. | సదనాలు వసతి గృహాలు నిర్మాణం | 0.00 | 0.00 | 100.00 | 0.00 | 100.00 | 0.00 | |
| 8. | శిక్షణ | 8.21 | 0.00 | 0.00 | 0.00 | 8.21 | 0.00 | |
| 9. | ఏపివిసిసి నిర్వహణా సబ్సిడి | 34.85 | 17.42 | 450.00 | 346.21 | 484.85 | 363.63 | |
| 10. | వికలాంగులకు పునరావాసం, కృత్రిమ అవయవాల పంపిణీ పథకం | 0.00 | 0.00 | 250.00 | 189.49 | 250.00 | 189.49 | |
| 11. | ఏపివిసిసిలో పెట్టుబడులు | 0.00 | 0.00 | 100.00 | 75.00 | 100.00 | 75.00 | |

# అధ్యాయం - 6

## ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాద్

వికలాంగుల అంతర్జాతీయ సంవత్సరం (1981)లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమాన్ని చూడడం కోసం ఒక సంస్థను స్థాపించింది. ఆ సంస్థ 03-04-1981 నుంచి పని చేయడం ఆరంభించింది. వికాలాంగులకు వారి పునారావాసం కల్పించడంలో సహాయం చేసేందుకుగాను ఈ సంస్థ ఈ క్రింది కార్యక్రమాలను చేపట్టింది.

1) కృత్రిమ అవయవాలు, చలన అవయవాలను సరఫరా చేయడం.
2) వ్యక్తులకు, సంస్థలకు విద్యాపరమైన వస్తువులను సరఫరా చేయడం.
3) వివిధ సాంకేతిక, సాంకేతికేతర & గ్రామీణ ట్రేడులలో శిక్షణ ఇచ్చే సదుపాయాలు.
4) ఉత్పత్తులకు మార్కెట్ హామీతో ఉపాధి కల్పన ఉత్పత్తి యూనిట్లను నిర్వహించడం.
5) స్వయం ఉపాధి పథకాలలో ఆసక్తిగల వికలాంగులకు మార్జిన్ మని రుణాలను మంజూరు చేయడం.
6) ముందుగా గుర్తించి చికిత్సను అందించడం కోసం తల్లితండ్రులలో అవగాహన కల్పించడం.

ఈ దిగువ సూచించిన విధంగా ఎపివిసిసి ద్వారా వివిధ పథకాలను అమలు చేయడం కోసం, 2012-13 సంవత్సరంలో శాఖ వారి ప్రతిపాదిత మొత్తం బడ్జెటులో నుండి (రూ. 42.17 లక్షల మొత్తాన్ని ప్రణాళికేతరం క్రింద రూ. 800.00 లక్షలు, ప్రణాళిక క్రింద) రూ. 842.17 లక్షలు మొత్తాన్ని ప్రత్యేకించ వలసిందిగా ప్రతిపాదించడమయింది.

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య | పథకం | ప్రణాళికేతరం | ప్రణాళిక |
|---|---|---|---|
| 1. | ఎపివిసిసికి నిర్వహణ సబ్సిడి | 42.17 | 450.00 |
| 2. | ఎపివిసిసిలో పెట్టుబడులు | - | 100.00 |
| 3. | కృత్రిమ అవయవాల సరఫరా | - | 250.00 |
| | **మొత్తం** | **42.17** | **800.00** |

## 1. నిర్వహణ సబ్సిడి :

ఎపివిసిసిలో పథకాల అమలుకోసం చేసిన బడ్జెటు కేటాయింపులు ఈ దిగువ విధంగా ఉన్నాయి.

| వ.స. | అంశము | 2010-11 అకౌంట్సు | | 2011-12 సవరించిన అంచనాలు | | 2012-13 బడ్జెటు అంచనాలు | |
|---|---|---|---|---|---|---|---|
| | | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక | ప్రణాళికేతరం | ప్రణాళిక |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | పునరావాసం కృత్రిమ అవయవాల సరఫరా | - | 133.24 | - | 250.00 | - | 250.00 |
| 2. | పెట్టుబడులు | - | 63.75 | - | 100.00 | - | 100.00 |
| 3. | ఆర్థిక పునరావాసం అభివృద్ధి | - | 2.50 | - | - | - | - |
| 4. | ఎపివిసిసిలకు నిర్వాహణ సబ్సిడి | 28.00 | 450.00 | 34.85 | 450.00 | 42.17 | 450.00 |
| | **మొత్తం** | **28.00** | **646.99** | **34.85** | **800.00** | **42.17** | **800.00** |

### ఎ) పునరావాసం, కృత్రిమ అవయవాల సరఫరా :

ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ ట్రైసైకిల్స్, వీల్‌చెయర్స్, కాలిపర్స్, క్రట్చెస్, కృత్రిమ అవయవాలు వంటి సహాయ సాధనాలను అవసరం ఉన్న వికలాంగులకు సరఫరా చేస్తున్నది. 2011-12 సంవత్సరంలో ప్రణాళిక క్రింద రూ. 250.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. 2012-13 సంవత్సరంలో సహాయ సాధనాలను, పరికరాలను సరఫరా చేసేందుకుగాను, ప్రణాళిక క్రింద రూ. 250.00 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది.

### బి) ఎపివిసిసికు నిర్వహణ సబ్సిడి :

సంస్థ పథకాల అమలు, వాటిని పర్యవేక్షించడానికి సంస్థహైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయాన్ని, జిల్లా కేంద్రాలన్నింటిలోనూ 23 జిల్లా మేనేజరు కార్యాలయాలను ఏర్పాటు చేసింది. 2011-2012 సంవత్సరంలో రాష్ట్రంలో గల సంస్థ ప్రధాన కార్యాలయాలు, జిల్లా కార్యాలయాల నిర్వహణ కోసం ప్రణాళిక క్రింద రూ.450.00 లక్షలు, ప్రణాళికేతరం క్రింది రూ. 34.85 లక్షలను కేటాయించడమయింది. 2012-13 సంవత్సరంలో ఇందుకోసం ప్రణాళిక క్రింద రూ. 450.00 లక్షలు, ప్రణాళికేతరం క్రింద  రూ. 42.17 లక్షలు ప్రతిపాదించడమ యింది.

## II. ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థలో పెట్టుబడులు :

ఎ) పరికరాలు, సాధనాల తయారి కోసం సంస్థ నియంత్రణ క్రింద 12 శిక్షణ – 50 ఉత్పత్తి కేంద్రాలు పనిచేస్తున్నాయి. కుష్టు వ్యాధిగ్రస్తులకు వైద్య చికిత్సతో పాటు చదువు సాగించడంలో వారికి సహాయం చేయడానికి హెచ్.ఆర్. పాఠశాలను కూడా సంస్థ నిర్వహిస్తున్నది.

**బి) వృత్తి విద్యాశిక్షణలు:** 12 టి.సి.పి.సి.లలో, ఐ.టి.ఐ., నాన్ ఐ.టి.ఐ ట్రేడ్స్‌లో వికలాంగులైన విద్యార్థులకు రక్షణ ఇవ్వడమయింది. తదుపరి ఈ సంస్థ కంప్యూటర్లు, లేస్ మేకింగ్, జర్నలిజం వంటి వాటికి ఆధునిక పద్ధతులలో ముఖ్యమైన శిక్షణను కూడ ఇస్తున్నది. పెద్ద యెత్తున పోటి పరీక్షలలో ప్రత్యేక శిక్షణను సమకూర్చుతుంది.

# బాలనేరస్థుల, సంక్షేమం, సంస్కరణల సర్వీసులు, వీధి బాలల సంక్షేమ శాఖ

# 2012 - 13 ఫలితాల బడ్జెట్

## I. శాఖ ఉనికి :

సాంఘిక రక్షణ అనేది నేర న్యాయ వ్యవస్థ క్రింద ఉండే ఒక ప్రధాన వృత్తి పరమైన సర్వీసు రంగంగా ఉంది. భారతీయ జైళ్ళ కమిటీ నుండి (1919-20) బాల నేరస్థుల సాంఘీక రక్షణ అనేది ఉద్భవించింది. అప్పటి నుండి యువ నేరస్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచటానికి అనేక చట్టాలను తీసుకురావటం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బాల నేరస్థులకు సంబంధించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చట్టాలను తీసుకువచ్చాయి. బాల నేరస్థులకు సంబంధించిన విషయాల పరిశీలనలో చట్టాలలో ఉన్న సందిగ్ధతను తొలగించడానికై ఒకే విధమైన కేంద్ర శాసనం ద్వారా "1986 బాలల న్యాయ చట్టాన్ని" చేయడం జరిగింది. అటు పిమ్మట ఈ చట్టం స్థానే బాల నేరస్థుల న్యాయ (బాలల సంరక్షణ, పరిరక్షణ) చట్టం-2000ను రూపొందించడమయింది. 2006లో ఈ చట్టానికి సవరణ చేయడమైనది. వయోజన ఖైదీల వ్యవహారం నుండి బాల నేరస్థుల సంక్షేమ రంగాన్ని వేరుగా ఉంచాలన్నది కేంద్ర ప్రభుత్వ విధానంగా ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జైళ్ళ శాఖను నిలువుగా విభజించి బాల నేరస్థుల సంక్షేమ, సంస్కరణల సర్వీసులు అనే ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసింది. ఈ శాఖ 10-04-1990 తేది నుండి పని చేస్తున్నది. ప్రొబేషన్ సంస్కరణల సర్వీసుల అంశాన్ని 1995 సం॥లో ఈ శాఖకు బదిలీ చేయడమైనది. మరియు 1997లో "వీధిబాలల సంక్షేమం" అంశాన్ని ఈ శాఖకు బదిలీ చేయడమైనది. అందుచేత ఈ శాఖ "బాల నేరస్థుల సంక్షేమ సంస్కరణల సర్వీసులు మరియు వీధిబాలల సంక్షేమ శాఖ"గా పిలువబడుతున్నది.

## II. లక్ష్యాలు :-

### ఎ. బాల నేరస్థుల సంక్షేమం :

ఒక సంస్థాగత రీతిలో నిర్లక్ష్యానికి గురియైన (సంరక్షణ, పరిరక్షణ అవసరమున్న బాలలు), అపరాధ బాలల (చట్టంతో సంఘర్షణ గల బాలలు)కు అభ్యుదయం మరియు పునరావాసానికై వృత్తి పరమైన రీతిలో అవసరమైన చర్యలను చేపట్టడానికై ఈ శాఖ పాటుపడుతుంది. ప్రస్తుతానికి,

నిర్లక్ష్యానికి గురైన వీధిబాలల మొత్తం జనాభాలో కొంత శాతం మేరకు మాత్రమే వర్తింపచేయగలిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బాలనేరస్థుల/బాలల సంస్థలలో బాల నేరస్థుల, వీధి బాలల సంక్షేమ సేవలను అభిలషణీయమయిన స్థాయికి మెరుగుపరిచే అవసరమయింది. బాల నేరస్థుల న్యాయ వ్యవస్థచే ఇంకా వర్తించబడని జిల్లాలలో అవసరమయిన బాలలు/బాలనేరస్థులకు సత్వర సమర్థవంతమయిన సర్వీసులను విస్తరించేయడానికి కృషి చేస్తుంది.

**బి. ప్రొబేషన్ :-**

1958 ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం ద్వారా సామాజిక వ్యవస్థ (అంటే కుటుంబం, సమాజం) తప్పు చేసిన వారిని కారాగారాలకి పంపటానికి బదులు వారిని సంస్కరించడం జరుగుతుందని హామీ ఇస్తుంది. ప్రొబేషనర్ల సంక్షేమం, పునరావాసం గురించి మార్గదర్శకం చేసి సమాలోచించడానికి, సమాజంలోని ప్రధాన స్రవంతిలో గౌరవమైన స్థానాన్ని పొందడం. కోసం అవసరమైన అన్ని సేవలను అందించడానికి గానూ ప్రొబేషన్ అధికారులు తరుచుగా వారి ఆధీనంలో ఉన్న ప్రొబేషనర్లను సందర్శిస్తారు. ఇది ఒక నివారణ యంత్రాంగం. జిల్లా ప్రొబేషన్ అధికారుల నిరంతర మార్గదర్శకత్వం, సమాలోచనతో తిరిగి నేర వ్యవస్థలోకి వెళ్ళడానికి ఇది అడ్డుకట్ట వేస్తుంది. ఆ విధంగా సమాజంలో నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుంది.

**సి. వీధిబాలల సంక్షేమం :-**

ఈ మధ్య కాలంలో వీధి బాలల తాకిడి ఎక్కువగా పట్టణ ప్రాంతానికి సంబంధించినదిగా ఉంటున్నది. వీధి పిల్లలు పెరిగి పోవడమనేది పట్టణ ప్రాంతాలకు బెడదగా రూపొందే అవకాశం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం సమస్య విచారణకు స్వీకరించి, స్వచ్ఛంద సేవా రంగం ద్వారా వీధి పిల్లల కార్యక్రమాన్ని చేపట్టడానికి 1994లో వీధి బాలల సంక్షేమం కోసం కేంద్ర పథకాన్ని రూపొందించింది. కేంద్ర ప్రభుత్వం 90% గ్రాంటును, స్వచ్ఛంద సంస్థలు 10% భరిస్తాయి.

వీధి బాలల సంక్షేమ పథకాన్ని, కేంద్ర ప్రభుత్వం ఇటీవలే రూపొందించిన "సమగ్ర బాలల పరిరక్షణ పథకం"లో విలీనం చేయడమైనది.

## III. కార్యకలాపాలు :-

## ఎ) బాలల సంక్షేమ సర్వీసులు :

2006 సవరణ చట్టంతో పాటు 2000 జువెనైల్ జస్టీసు (బాలల సంరక్షణ, పరిరక్షణ) చట్టం అనేది చట్టాన్ని ఉల్లంఘించిన బాలలు, బాలల సంరక్షణ, పరిరక్షణ అవసరమైన బాలలకు సంబంధించిన శాసన ఏకీకరణ, సవరణ చేయడానికి చేసిన ఒక చట్టం. ఇంకా వారి అభివృద్ధి అవసరాలను తీర్చడం ద్వారా తగిన సంరక్షణ, పరిరక్షణ, ఆదరణను కల్పించాలని ఈ చట్టం ఉద్దేశిస్తున్నది. ఇంకా పిల్లల శ్రేయస్సులను దృష్టిలో ఉంచుకొని న్యాయ నిర్ణయాన్ని, సమస్యలను పరిష్కరించడంలో బాల–స్నేహపూర్వక విధానాన్ని అనుసరించడాన్ని ఇది ఉద్దేశిస్తున్నది, వారి అంతిమ పునరావాసానికి చట్టం క్రిందికి వచ్చే అందుకు సంబంధించిన విషయాలను లేదా అందుకు సంబంధించిన పరిణామాలను ఈ చట్టం ఉద్దేశిస్తున్నది. “జువెనైల్” లేదా “బాలలు” అనగా 18 సం॥ వయస్సు పూర్తి కాని వారు అని అర్థం. చట్టాన్ని ఉల్లంఘించే బాలలు అనగా నేరానికి పాల్పడినట్లు అభియోగం మోపబడిన జువెనైలు అని అర్థం. ‘బాలలు’ అనగా సంరక్షణ, రక్షణ కావలసి యున్న బాలలు అని అర్థం.

## చట్టం క్రింద నిర్వహించుచున్న వివిధ సదనాలు :

### ఎ) అబ్జర్వేషన్ హోమ్‌లు :

ఈ చట్టం క్రింద ఏదైనా విచారణ పెండింగ్‌లో ఉండగా చట్టాన్ని ఉల్లంఘించే ఎవరైనా బాలలను తాత్కాలికంగా ఉద్దేశించినవి ఈ అబ్జర్వేషన్ హోమ్‌లు. బాలురకు 9 అబ్జర్వేషన్ హోమ్‌లు, హైదరాబాద్, వరంగల్, విజయవాడ, రాజమండ్రి, కర్నూలు, తిరుపతి, అనంతపురం, నిజామాబాద్, విశాఖపట్నంలలో ఉన్నవి.

### బి) ప్రత్యేక సదనాలు :

ఈ చట్టం క్రింద చట్టాన్ని ఉల్లంఘించే బాల నేరస్థుల, ప్రవేశం, పునరావాసం కోసం ప్రత్యేక సదనాలను ఉద్దేశించడమయినది. బాలుర కోసం హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నంలో

3 ప్రత్యేక  సదనాలు ఉన్నాయి. ఈ సదనాలలో జువెనైల్సుకు కంసాలి, ప్లంబింగ్, కేన్ వీవింగ్ వంటి వృత్తి విద్య శిక్షణలను ఇవ్వడమౌతుంది.

## సి) బాలల సదనాలు :

విచారణ పెండింగ్‌లో ఉండి సంరక్షణ, పరిరక్షణ అవసరమయిన బాలలను ఉంచడానికి దరిమిలా వారి సంరక్షణ, చికిత్స, విద్య, శిక్షణ, అభివృద్ధి, పునరావాసం కోసం ఈ బాలల సదనాలను ఉద్దేశించడమయినది. ఆరు బాలల సదనాలు హైదరాబాదు, విశాఖపట్టణం, ఏలూరు, కడప, తిరుపతి, వరంగల్‌లలో ఉన్నాయి.

## డి) బాలికల సదనాలు :

3 బాలికల ప్రత్యేక / పిల్లల సదనం, అబ్జర్వేషన్ సదనాలు హైదరాబాదు, విశాఖపట్నం, తిరుపతిలలో పనిచేస్తున్నాయి. ఎవరైనా బాలికా నేరస్థులకు సంబంధించి ఏదైనా విచారణ పెండింగ్‌లో, చట్టంతో వివాదంగల వారిని తాత్కాలికంగా వసతి కల్పించేందుకు బాల నేరస్థుల న్యాయ మండళ్ళు పేర్కొన్న బాలికల సంరక్షణను స్వీకరించేందుకు ఈ సదనాలను ఉద్దేశించడమైనది. అంతేకాక కేసువిచారణ పెండింగ్‌లో ఉండగా దరిమిలా వారి సంరక్షణ, భద్రత, విద్య, శిక్షణ, అభివృద్ధి, పునరావాసం కోసం సంరక్షణ మరియు రక్షణ అవసరం ఉన్న పిల్లలను ఈ బాలికల సదనాలలో చేర్చుకోవడమైంది.

సదనాలలో ఉన్నప్పుడు వారికి వైద్య సంరక్షణ, ఇతర అవసరాలతో పాటు ప్రభుత్వ సిలబస్ ప్రకారం విద్య మరియు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడమవుతుంది.

## ఇ) ఆఫ్టర్ కేర్ సదనం :

ఆఫ్టర్ కేర్ సదనం హైదరాబాద్‌లో పనిచేస్తుంది. బాలనేరస్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, బాలల సదనాలు వదిలి బయటకు వచ్చాక వారిపట్ల శ్రద్ధను తీసుకొని నిజాయితీతో కష్టపడి పనిచేసే వ్యక్తులుగా చేసి అర్థవంతమైన జీవితం గడపడానికి వీలుగా వారి పునరావాసానికి సంరక్షణ, మార్గదర్శకాన్ని అందిస్తున్నది.

# వ్యవస్థ స్వరూపం




## బి) బాలనేరస్థుల న్యాయ బోర్డుల ఏర్పాటు :

ఈ చట్టం క్రింద ప్రతి జిల్లాలో బాలనేరస్థుల న్యాయ బోర్డులను ఏర్పాటు చేయడమవుతుంది. ప్రతి బోర్డులలో మొదటి తరగతి మెజిస్ట్రేట్ అధిపతిగాను, ఇద్దరు సాంఘిక కార్యకర్త సభ్యులు (వారిలో ఒకరు మహిళా సభ్యురాలు) ఉంటారు. న్యాయ బోర్డుల అధికారాలను వినియోగించడానికి ఈ చట్టం క్రింద చట్టాన్ని ఉల్లంఘించే బాలనేరస్థులకు సంబంధించినట్టి బోర్డులలో విధులను నిర్వర్తిస్తారు. ప్రభుత్వం యొక్క జి.ఓ.ఎం.ఎస్.నెం. 8, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం వికలాంగుల సంక్షేమ (జె.జె.) శాఖ తేది 20.01.2011 ద్వారా బాల నేరస్థుల న్యాయ బోర్డులను రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసింది.

## సి) బాలల సంక్షేమ కమిటీ ఏర్పాటు :

బాలల సంక్షేమ కమిటీలో ఒక ఛైర్మన్, నలుగురు ఇతర సభ్యులు ఉంటారు (ఒక మహిళా సభ్యురాలు). ఈ చట్టం క్రింద రక్షణ, సంరక్షణను కోరే పిల్లలకు సంబంధించిన అట్టి

కమిటీల ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించడం, విధులను నిర్వర్తించడం కోసం ప్రతి జిల్లాల్లో శిశు సంక్షేమం కమిటీ విధులను నిర్వర్తిస్తున్నాయి. ఆ ప్రకారంగా ప్రభుత్వం, జి.ఓ.యమ్.యస్.నెం.9 తేది.20.01.2011 ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో బాలల సంక్షేమ కమిటీలను ఏర్పాటు చేస్తు ఉత్తర్వులు జారీ చేసింది.

## IV. సంస్కరణలు

### (ఎ) సంస్థాగేతర కార్యక్రమం :

జంట నగరాలలోని పట్టణ మురికి వాడలలో దేశ దిమ్మరులైన వారికోసం, మధ్యలో బడిమాని వేసిన వారి కోసం, చైల్డు గైడెన్స్ బ్యూరోను ఉద్దేశించడమయింది. ఇది హైదరాబాదులో ఒకటి, సికింద్రరాబాదులో మరొకటుంది. ఇది తమ తల్లి, దండ్రులతో ఉండే పిల్లల కోసం డేకేర్ సెంటర్‌ను నడుపుతున్నది. ఆ పిల్లలు తమకు ఇష్టమైన వృత్తిలో మార్గదర్శకం, శిక్షణ పొందేందుకు కేంద్రానికి వస్తారు. అది వారికి భవిష్యత్తులో పునరావాసం కోసం, రోజంతా వారు పనిలో నిమగ్నమై ఉండడం కోసం ఎంతగానో దోహదపడుతుంది.

### (బి) బాలలకు కౌన్సిలింగ్ సేవలు :

విపత్కర పరిస్థితులు/సంఘటనల వల్ల ఈ సదనాలలో బాలురు నివసిస్తున్నారు. వారి ప్రవర్తనలో మార్పు తెచ్చి సాధారణ జీవితాన్ని నడపడానికి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ అవసరం. ఈ సదనాలలో కౌన్సిలర్ సేవలు ఎంతైనా అవసరం వుంది. ఈ అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని "జె.జె. సదనాల్లో కౌన్సిలింగ్ సేవలు" అనే ఒక పైలెట్ ప్రాజెక్టును యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ & క్రైం (యు.ఎన్.ఓ.డి.సి.) న్యూఢిల్లీ వారి ఆర్థిక సహాయంతో అన్ని 21 సదనాల్లో 01-11-2009 తేదీ నుండి ఒక సంవత్సరం పాటు ఈ సేవలను అందించడమవుతుంది. ఈ ప్రాజెక్టు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నందున, శాఖీయ వనరులతో రెగ్యులర్ ప్రాతిపదికపై పిల్లలకు కౌన్సిలింగ్ సేవలను కొనసాగించడమవుతున్నది.

## (సి) కౌమారదశలో ఉన్న బాల బాలికలను 'యువ' అనే కార్యక్రమం ద్వారా కౌన్సిలింగ్ మరియు సలహా కేంద్రం:

కౌమారదశలోని బాల బాలికలకు మానసిక మరియు శారీరక ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన గూర్చి వారికి సూచనలు మరియు సలహాల అందించటం కొరకు ప్రభుత్వం జి.ఓ.నెం. 30 డబ్ల్యూ.డి.సి.డబ్ల్యూ.డి & డి.డబ్లూ (జె.జె) శాఖ ద్వారా తేది 07.07.2010 నాడు "యువ" అనే కౌన్సిలింగ్, మార్గదర్శక క్లినిక్ సలహా కేంద్రాన్ని హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రిలో ప్రారంభించింది. వైద్య ఆరోగ్య శాఖ మరియు యన్.జి.ఓ. వారి భాగస్వామ్యంలో ఈ సంస్థ వారి సమస్యలకు పరిష్కారం తెలియజేస్తుంది. అందులో భాగంగా వైద్యులు, ఇతర సిబ్బంది స్కూళ్లు, కళాశాలలకు వెళ్ళి విద్యార్థుల సమస్యలకు పరిష్కార సేవలు అందిస్తున్నారు.

## (డి) బాలల సదనాల నుండి పిల్లలను రెగ్యులర్ పాఠశాలలలో చేర్చడం :

16-05-2009 తేదీ, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం జె.జె. శాఖ జి.వో.ఎం.ఎస్.నెం. 16లో బాలల సదనాలలోని పిల్లలను రెగ్యులర్ పాఠశాలల్లో చేర్పించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ విధంగా 341 మంది బాలలను బయట పాఠశాలల్లో చేర్పించడమైనది.

## V ప్రొబేషన్ సర్వీసులు :

1958, నేరస్థుల ప్రొబేషన్ చట్టాన్ని అమలు పరచేందుకు 29 జిల్లా ప్రొబేషన్ అధికారులు గ్రేడ్-1, 40 జిల్లా ప్రొబేషన్ అధికారులు గ్రేడ్-II (8 ఇన్ టేక్ ప్రొబేషన్ అధికారులతో సహా) ఉన్నారు. వీరి పనిని హైదరాబాదు జిల్లా, హైదరాబాద్ రూరల్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, అనంతపూర్ మరియు చిత్తూరులలోని 8 మంది రీజనల్ ప్రొబేషన్ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షిస్తారు. ప్రొబేషన్ పనిని, డైరెక్టరేటు నుండి డైరెక్టర్ నియంత్రణ క్రింద అసిస్టెంట్ ఛీఫ్ ప్రొబేషన్ సూపరింటెండెంట్ సహకారంతో ఛీఫ్ ప్రొబేషన్ సూపరింటెండెంట్ సమీక్షించి, పర్యవేక్షిస్తారు.

## VI వీధి బాలల (ఇంటినుండి పారిపోయిన బాలలు) సంక్షేమం :

ఇంటినుండి పారిపోయిన వీధి బాలల విషయం ఇటీవలి కాలంలో చాలా మటుకు పట్టణ సమస్యగా ఉంది. పట్టణ ప్రాంతాలలో ఈ సమస్య అధికంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం

ఈ సమస్య తీవ్రతను పరిగణనలోనికి తీసుకొని, స్వచ్ఛంద సంస్థలు వీధిబాలల కార్యక్రమాన్ని చేపట్టేందుకు 1994లో "వీధిబాలల సంక్షేమ కేంద్ర పథకాన్ని" రూపొందించింది. ఈ అంశాన్ని 1997 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ నుండి ఈ శాఖకు బదిలీ చేయడమయింది. కేంద్ర ప్రభుత్వం 90 శాతాన్ని భరిస్తుంది. మిగిలిన పది శాతాన్ని స్వచ్ఛంద సంస్థ భరిస్తుంది. ఈ రంగంలో 3 సంవత్సరాల అనుభవం ఉన్న స్వచ్ఛంద సంస్థలు సహాయం కోసం అర్హమవుతాయి. అధికారుల బృందం తగురీతిగా తనిఖీచేసి, సహాయగ్రాంటు మంజూరు కోసం ప్రభుత్వేతర సంస్థల ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఈ శాఖ బాధ్యత వహిస్తుంది. ప్రస్తుతం వీధి బాలల సంక్షేమ పథకాన్ని కేంద్రప్రభుత్వం ఇటీవలే రూపొందించిన "సమగ్ర బాలల పరిరక్షణ పథకం"లో విలీనం చేయడమైనది.

# అధ్యాయం - 2
# 2012-13 బడ్జెటు ఫలితంలో ఛాప్టరు-2లోని పట్టికల నమూన

| వరుస సంఖ్య. | పథకం/కార్యక్రమం పేరు. | లక్ష్యం/ఫలితాలు | 2012-13 నిర్వహణ వ్యయం (రూ. లక్షలలో) ప్రణాళికేతర బడ్జెటు | ప్రణాళిక బడ్జెటు | ఉచిత అదనపు బడ్జెటు వనరులు | నిర్ణీత ప్రమాణాలు, విడుదల, చేయదగినవి, భౌతిక విజయాలు | ప్రాజెక్టుల ఫలితాలు | సకాలంలో ప్రక్రియ | రిమార్కులు రిస్క్/వాస్తవాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4(i) | 4(ii) | 4(iii) | 5 | 6 | 7 | 8 |
| 1. | జువెనైల్ జస్టిస్ నిమిత్తం ఒక కార్యక్రమం, పిల్లలకు సదనాల నిర్వహణ, భవనాల నిర్మాణం స్థాయిని పెంచడం. | లక్ష్యం : ఈ శాఖ నడుపుతున్న సదనాల నిర్వహణ, సంరక్షణ, పరిరక్షణ) అవసరమైన పిల్లల సంస్కరణ, పునరావాసం 2000, జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, పరిరక్షణ) పి.ఒ 1958 చట్టం నిబంధనల క్రింద ఈ శాఖ ద్వారా న్యాయ సంఘర్షణ చేస్తున్న బాలనేరస్తులు. సదనం భవనాల నిర్మాణం, స్థాయిని పెంచడం.<br>ఫలితం : 2011-12 సంవత్సరంలో ఈ శాఖ నిర్వహిస్తున్న సదనాలలోని 1200 మంది పిల్లలకు వసతి, దుస్తులు, విద్య, వృత్తి విద్యా శిక్షణలు, వైద్య సంరక్షణ సమకూర్చడమయింది. వారి కుటుంబాలతో వారిని కలవడం, అంతిమంగా పునరావాసం కల్పించడమయింది. చక్కగా రూపకల్పన చేసిన సదనాల భవన నిర్మాణం స్థాయిని పెంచడం. | | | | 1) సదనాల నిర్వహణ, పిల్లల పునరావాసం<br>2) సదనాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి<br>3) సదనాలలో సర్వీసుల స్థాయిని పెంచడం, ఆధునీకరించడం. మౌలిక సదుపాయాలు సమకూర్చడం.<br>4) వృత్తివిద్యా శిక్షణ, ఇతర ఉపాధి లక్ష్యంగా గల కోర్సులను ప్రవేశపెట్టడం.<br>5) పిల్లలు/బాల నేరస్థులు, సంస్థలను పర్యవేక్షించడానికి కంప్యూటరైజ్డ్ పని తీరును ప్రవేశపెట్టడం.<br>6) వృత్తి పరమైన మానసిక శాస్త్రవేత్తల ద్వారా కౌన్సిలింగ్‌ను ప్రవేశపెట్టడం. | ఇన్‌మేట్లు & ప్రొబేషన్స్ చాలా మంది కోసం సమర్ధ వంతమైన పునర ఏకీకరణ/పునరావాసం/ప్లేస్ మెంటును సాధించడం. | ఇది ఒక కొనసాగింపు చేచర్య నెలవారీ ప్రాతిపదికపై స్వతంత్ర్య వ్యక్తులు/ఏజెన్సీలు నియతకాలికంగా పర్యవేక్షించి, మదింపు చేస్తారు. | సిబ్బంది కొరత, కనీస సదుపాయాలు లేక పోడవం అనేవి పునరావాస ఏకీకరణ లేదా పునరావాసం ప్రక్రియను కొన్ని సమయాలలో అవరోధం కల్పిస్తాయి. |
| | 01.ప్రధానకార్య స్థాన కార్యలయం | | | | | | | | |
| | 02. ప్రాంతీయ కార్యలయాలు | | 428.38 | | | | | | |
| | 04. సదనాలు (ప్రణాళికేతరం) | | 1160.35 | | | | | | |
| | 05. శిక్షణ | | 1.95 | 5.00 | | | | | |
| | 11.సాధారణ రాష్ట్ర ప్రణాళిక | | | 596.75 | | | | | |
| | 04. సదనాలు (ప్రణాళిక) | | | 683.00 | | | | | |
| | 74. భవనాలు | | | | | | | | |
| | | మొత్తం | 1743.59 | 1284.75 | | | | | |

# అధ్యాయం - 3

## సంస్కరణలు & పాలసి విధానం

### ఎ. సహాయాజమాన్యం :

సదనాలలలోని పిల్లలకు పేవలను అందించే కార్యాలనిమిత్తం ప్రభుత్వం నడుపుతున్న సదనాల యాజమాన్యంలో ప్రభుత్వేతర సంస్థలకు ప్రమేయం కల్పించాలన్నదే సహాయాజమాన్యం యొక్క దృక్పథం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం దేశంలోనే మొట్టమొదటిది. దీనిని 2003 ఆంధ్రప్రదేశ్ బాలనేరస్థుల న్యాయం (పిల్లల రక్షణ, సంరక్షణ) నియమావళిలోని 38వ నియమం క్రింద నెలకొల్పడమైంది. సహ యాజమాన్యం వ్యవస్థ సదనం స్థాయిలోని హోం కమిటీలు డైరెక్టరేటు స్థాయిలో వర్కింగ్ కమిటీ, సచివాలయం స్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ ద్వారా సదనాలలోని పిల్లలకు అందించే సేవలను నిర్వహించి, పర్యవేక్షిస్తుంది.

ఈ శాఖలో "మహిళా మరియు బాలల పరిరక్షణ సాధికారత సొసైటీ"ని ఏర్పాటు చేసి దాని ఆధీనం క్రింద నిర్దుష్ట ప్రమాణాలు / అవసరాలను పేరుగాంచిన ఎన్‌జీవోలతో సహాయజమాన్యాన్ని కొనసాగించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

### బి. బాలల సంరక్షణ బృందాలు :

బాలల సంరక్షణ కోసం ఈ బృందాలు పనిచేస్తాయి. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, వీధులు, ఇతర దుర్భర ప్రాంతాల్లో వారిని కనుగొని ఈ కమిటీలు అప్పగిస్తాయి. బాల నేరస్థుల సంరక్షణ చట్టంలోని (బాలల సంరక్షణ, పరిరక్షణ) 32(1) విభాగం క్రింద పనిచేస్తున్నాయి.

- ❖ బాలల సంరక్షణ బృందాలు తమ సేవల ద్వారా ఎక్కువ మంది బాలబాలికలను సంరక్షిస్తున్నాయి.
- ❖ బాలల సంరక్షణ బృందాలు అనాధ పిల్లలను సంబంధిత బాలల సంక్షేమ కమిటీల ముందు హాజరు పరుస్తాయి.
- ❖ ఈ బృందాలను రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, తిరుపతి, నెల్లూరు, ఎర్రగుంట్ల, విశాఖపట్టణం, సామర్లకోట, విజయనగరం, ఖాజిపేట, వరంగల్లు, దోర్నకల్, కర్నూల్, హైదరాబాదు, సికింద్రాబాదు మొదలైన ప్రాంతాలలో సంరక్షణ మరియు రక్షణ

అవసరం ఉన్న పిల్లల రక్షణ కొరకు ఏర్పాటు చేయడమయింది. రాష్ట్రంలో సంరక్షణ, పరిరక్షణ అవసరమున్న బాలలకు సదరు ప్రాంతాలు కీలకమైన ప్రదేశాలుగా వున్నాయి.

- ఈ బృందంలో ప్రొబేషన్ (టీంలీడర్) ప్రాంతీయ ఇన్‌స్పెక్టర్, జిల్లా ప్రొబేషన్ అధికార్లు, సూపర్‌వైజర్లు వుంటారు. ఈ బృందం సభ్యులు పిల్లలను ఆధీనంలోకి తీసుకున్నపుడు వారి పట్ల అనుసరించవలసిన విధానాన్ని, బాలల సంక్షేమ కమిటీల సమక్షంలో హాజరు పరచడానికి అవసరమైన శిక్షణను ఇవ్వడమయింది.
- స్థానిక పోలీసులు, చైల్డ్ లైన్ (1098), ప్రసిద్ధి పొందిన ఎన్‌జిఓలు, యోగ్యమైన సంస్థలు, రైల్వేలు, ఎపిఎస్‌ఆర్‌టిసి, మున్సిపల్ అధికార్లు వంటి వారి నుండి సహకారం, సమన్వయాన్ని ఈ బృందం పొందుతుంది.

## సి) రైల్వే పోలీసు/ఎస్‌జెపియులకు అవగాహన కార్యక్రమం

స్టేషను హవుస్ అధికారులకు, రైల్వే పోలీసు స్టేషన్ల బాలల సంక్షేమ అధికారులకు, బాలల సంక్షేమ కమిటీల చైర్‌పర్సన్‌లకు, చైల్డ్ లైన్, తప్పిపోయిన బాలల కోసం పనిచేస్తున్న స్థానిక ఎన్‌జిఓలకు 2011 నవంబర్ 8 మరియు 9 తేదీలలో డా॥ ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి సంస్థలలో బాల నేరస్థుల న్యాయ చట్టంపై అందరు స్టేక్ హోల్డరులకు అవగాహన, సమన్వయంపై ఒక వర్క్‌షాపును నిర్వహించబమయింది.

## డి) బాలల సంరక్షణపై మల్టీ డిసిప్లినరీ స్టేక్ హోల్డర్లు:

యూనిసెఫ్, జ్యుడిషియల్ అకాడమీ సహకారంతో బాలనేరస్థుల న్యాయ (సిపిసి) చట్టం 2000-2006 అమలులో బాలల సంరక్షణపై 2012 ఫిబ్రవరి 12వ తేదీన మల్టీ డిసిప్లినరీ స్టేక్‌హోల్డర్ల పాత్ర, బాధ్యతల పట్ల వారికి అవగాహన కలిగించేందుకు జిల్లా జడ్జీలు, అడిషనల్ జాయింట్ కలెక్టర్లు, జిల్లా, రాష్ట్ర న్యాయ సేవల అధికారులు, పోలీసు సూపరింటెండెంట్లు, బాలనేరస్థుల న్యాయ బోర్డుల మేజిస్ట్రేట్లు, బాలల సంరక్షణ కమిటీల చైర్‌పర్సన్‌లు, డిడబ్ల్యు, సిడిఎ ప్రాజెక్టు డైరెక్టర్లు, హోం సూపరింటెండెంట్లు, ప్రొబేషను అధికారులు, ప్రముఖ ఎన్‌జిఓలకు ఒక వర్క్‌షాపును నిర్వహించడం జరిగింది.

## 2) 2012-2013 సంవత్సరానికి నూతన ప్రోత్సాహక చర్యలు/కార్యక్రమాలు:

### ఏకీకృత బాలల సంరక్షణ పథకం

కొత్తఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ మహిళా, బాలలసంక్షేమ మంత్రిత్వశాఖ ఏకీకృత బాలలసంరక్షణ పథకం అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశంలోని బాలల హక్కుల సంరక్షణ, భద్రతకు నూతన చర్యలను ప్రారంభించేందుకు ప్రస్తుతమున్న బాలల సంరక్షణ పథకాలను ఏకం చేస్తూ, వనరులను ఒకేచోట సమీకరిస్తూ ఈ పథకాన్ని రూపొందించడమయింది.

2010-11 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం శాఖీయ పథకాలకుగానూ కేంద్ర వాటాగా రూ. 378.45 లక్షలు, రాష్ట్ర వాటాగా రూ. 216.25 లక్షలు మొత్తం రూ. 594.70 లక్షలను మంజూరు చేసింది. నిధులను శాఖకు బదిలీ చేయడమయింది. ఐసిపిఎస్ ప్రమాణాల మేరకు వాటిని వినియోగించడమయినది.

దరిమిలా 2011-12లో కేంద్ర ప్రభుత్వం 15-11-2011 తేదీ నాటి ఉత్తర్వులలో కేంద్ర వాటాగా రూ. 2038.24లను రాష్ట్ర మ్యాచింగు వాటాగా రూ. 726.60లను గ్రాంటు-ఇన్-ఎయిడ్‌గా మంజూరు చేసింది. ఈ శాఖకు చెందిన 21 సదనాల నిర్వహణ గ్రాంటు, 10 సిడబ్ల్యుసిలు, జెజెబిల నిర్మాణ గ్రాంటు, 23 బాలల సంక్షేమ కమిటీలు / బాల నేరస్థుల న్యాయ బోర్డులకు నిర్వహణ గ్రాంటు నిమిత్తం కేంద్ర వాటాగా రూ. 605.05 లక్షలు, మ్యాచింగు వాటాగా రూ. 261.08 లక్షలు మొత్తం రూ. 866.13 లక్షలు ఈ గ్రాంటులో చేరి ఉన్నాయి.

### విరాళాలు:

దాతలు మరియు సంస్థలు, ప్రభుత్వ సంస్థల అభివృద్ధి కొరకు విరాళాలు ఇవ్వడానికి ఆశిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం యొక్క జి.ఓ. నెం. 36 తేది 21.07.2010 నాడు డబ్ల్యూ.డి., సి డబ్ల్యూ. & డి. డబ్ల్యూ (యమ్.ఐ) ద్వారా అన్ని రకాలైన విరాళాలు / భూములు / భవనాలు వంటివి, వ్యక్తిగత దాతలు మరియు సంస్థల నుండి స్వీకరించే విషయమై మరియు వాటి ద్వారా ప్రభుత్వ సంస్థలలోని రక్షిత బాలబాలికలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా విధివిధానాలను నిర్దేశించడమయినది.

# అనుబంధం - 1

## వ్యయం - ఉత్పత్తి, ఫలితాలు

(రూ. లక్షలలో)

| వ్యయం | 2011-12<br>బడ్జెట్ అంచనాలు | 2012-13<br>బడ్జెట్ అంచనాలు |
|---|---|---|
| ప్రణాళికేతరం | 1590.81 | 1743.59 |
| ప్రణాళిక | 1284.75 | 1284.75 |
| **మొత్తం** | 2875.56 | 3028.34 |

2011-12 సంవత్సరంలో మొత్తం బడ్జెటు 2875.56 లక్షలు సదనాలలోని బాల నేరస్థులకు సేవలు మరియు అభివృద్ధి, పునరావాసం కోసం కొత్తగా విశాఖపట్టణం, తిరుపతి మరియు వరంగల్ పట్టణాలలో ఏర్పాటు చేసిన (6) నూతన సదనముల ద్వారా బాలల న్యాయ సంరక్షణ 2000 చట్టం ద్వారా సేవలు అందించడమవుతున్నది. 1958 ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం ద్వారా ప్రొబేషనర్లు, మాజీ ఖైదీలు మరియు పరివీక్షణాధికారుల పర్యవేక్షణలో చేర్చబడిన వ్యక్తులకు తగినటువంటి సేవలు అందిస్తున్నారు.

# అధ్యాయం - 4
# 2009-10, 2010-11 & 2011-12 సంవత్సరాలలో భౌతిక నిర్వహణ సమీక్ష

| వరుస సంఖ్య. | అంశం | యూనిట్ | 2009-10 లక్ష్యం | 2009-10 సాధించినవి | 2010-11 లక్ష్యం | 2010-11 సాధించినవి | 2011-12 లక్ష్యం | 2011-12 సాధించినవి | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 4 | 6 | 7 | 8 | 9 |
| 1. | జె.జె.సదనాలలో బాలల నిర్వహణ | సదనాలు | 22 | 22 | 22 | 22 | 22 | 22 | 1) పిల్లలను చేర్చుకోవడం ఒక నిరంతర ప్రక్రియ. వారి కుటుంబ సభ్యులతో తిరిగి కలిపేందుకు సిడబ్ల్యుసి/జెజెబి న్యాయనిర్ణయం జరిపే వరకు ఇది కొనసాగుతుంది. మరియు వారికి తగిన వసతులు/సేవలు, విద్య, శిక్షణ ఇతర సేవలు అందించడం జరుగుతుంది. |
| 2. | క్రొత్త సదనాలను నెలకొల్పడం | క్రొత్త సదనాలు | 6 | 6 | 6 | - | 6 | - | 2) ఆరు క్రొత్త సదనాలను నెలకొల్పే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. |
| 3. | సదనాల భవన నిర్మాణం/ అప్‌గ్రేడేషన్ | సదనాల భవనాలు సిడబ్ల్యుసి అండ్ జెజెబిలకు ఒక్కొక్క దానికి 2 గదులు | 16 | 16 | 6 సదనాలు+ 13 సిడబ్ల్యుసి అండ్ 13 జెజెబి | 32 | 32 | 32 | ఏ.పి. డబ్ల్యూసిఎఫ్‌సి యొక్క ఇంజనీరింగ్ విభాగంచే పనులు చేపట్టడమైంది. అవి వివిధ దశలలో ఉన్నాయి. |

# అధ్యాయం - 5
# ఆర్థిక సమీక్ష

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య. | అంశం | 2009-10 | | | 2010-11 | | | 2011-12 | | | తేడాలకు కారణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెటు అంచనా | ఖర్చు | వ్యయ శాతం(%) | బడ్జెటు అంచనా | ఖర్చు | వ్యయ శాతం(%) | బడ్జెటు అంచనా | ఖర్చు | వ్యయ శాతం(%) | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1. | ప్రధాన కార్యస్థానం పరిపాలన | 100.3 | 80.3 | 80.03 | 111.48 | 95.56 | 85.72 | 141.87 | 140.87 | 99.30 | 1) సిబ్బంది సం॥లలో ఖాళీగా ఉన్నందున జీతాల వ్యయంలో లోటు ఏర్పడింది. |
| 2. | ప్రొబేషన్ సర్వీసులు | 288.46 | 237.46 | 82.32 | 322.2 | 291.28 | 90.4 | 388.58 | 327.03 | 84.16 | 2) ఖాళీల వల్ల జీతాల వ్యయంలో లోటు ఏర్పడింది. |
| 3. | సదనాలలో పిల్లలు/ బాలనేరస్థుల నిర్వహణ (ప్రణాళికేతరం) | 887.07 | 667.60 | 75.26 | 935.93 | 753.89 | 80.55 | 1060.36 | 834.97 | 78.74 | 3) సదనాలలో పదవులలో వివిధ కేటగిరీల ఖాళీలు ఉన్నందున ప్రభుత్వం వ్యయంపై ఆంక్షలు విధించింది.<br>(1) 2008-09 సం॥ చివరి నాటికి కేంద్ర ప్రభుత్వం 78.24 లక్షలు విడుదల చేసింది. ఆ మొత్తాన్ని 2009-10 సం॥లో వినియోగించడమవుతుంది. |
| 4. | సదనాలలో పిల్లలు/ బాలనేరస్థుల నిర్వహణ (ప్రణాళిక) | 540.84 | 139.41 | 25.78 | 583.83 | 237.23 | 40.63 | 601.753 | 260.56 | 43.30 | (2) 2009-10లో నూతన ఐ.సి.పి.ఎస్. ప్రతిపాదనలు ఖరారు కానందున కేంద్రం క్రొత్త మంజూరులు చేయలేదు. అందుకు ఖర్చులో లోటు ఏర్పడింది<br>(3) ఐసిపిఎస్ క్రింద కేంద్ర ప్రభుత్వ గ్రాంటును డబ్ల్యుడిసిబ్ల్యు & డిడబ్ల్యు, ఆంధ్రప్రదేశ్ మహిళలు, పిల్లల సంరక్షణ, సాధికారక సొసైటీ బడ్జెటు గ్రాంటు నుండి విడుదల చేయడమయింది. రూ. 296.55 లక్షలు ఈ శాఖ వాటాను సొసైటీ సిఓ బదిలీ చేశారు. అందుచేత, ఈ శాఖ బడ్జెటు గ్రాంటు నుండి ఎలాంటి వ్యయం లేదు. అదే విధంగా, 2010-11 సం॥రానికి కేంద్ర ప్రభుత్వం రూ. 594.70ల గ్రాంటును విడుదల చేసింది. ఆ మొతాన్తీన్ని డబ్ల్యుడిసిడబ్ల్యు శాఖ బడ్జెటు పద్దు నుండి విడుదల చేయడమయింది. అందువల్ల వ్యయంలో లోటు ఏర్పడింది. |
| 5. | భవన ప్రధాన పనుల నిర్మాణం (ప్రణాళిక) | 683.06 | 0.00 | 0.00 | 683.00 | 0 | 0 | 683.00 | 0 | 0 | |
| | మొత్తం : | 2499.73 | 1124.77 | 44.9962 | 2636.44 | 1377.96 | 52.2659 | 2875.56 | 1563.43 | 54.37 | (4) గ్రీన్ ఛానల్ క్రింద ప్రబుత్వం 5 ఖాతా పద్దులకు మాత్రమే ఆథరైజేషన్ ఇచ్చింది. అందువల్ల, ఇతర ఖాతా పద్దులలో వ్యయంలో లోటు ఏర్పడింది. |

# అధ్యాయం 6

## శాఖ పరిపాలక నియంత్రణ క్రింద చట్టబద్ధమైన, స్వయం ప్రతిపత్తి సంస్థల పనితీరు సమీక్ష

ఈ శాఖ నియంత్రణ క్రింద చట్టబద్ధమైన, స్వయంప్రతిపత్తి సంస్థలేవీ లేవు

### 2011-12 ఫలితం

(రూ. లక్షల్లో)

| వరుస సంఖ్య | రంగాలవారిగా పంపిణీ | కేటాయించిన మొత్తం | మంజూరు చేసిన మొత్తం | ఖర్చు | ఫలితం |
|---|---|---|---|---|---|
| 1. | ప్రధాన కార్యాలయం **(ప్రణాళికేతరం)** | 141.87 | 141.87 | 140.87 | స్టేక్ హోల్డర్‌లకు మెరుగైన సేవలనందించేలా పి.ఓ చట్టం మరియు జె.జె.చట్టం క్రింద పరిపాలనా నియంత్రణ, సమీక్ష మరియు కార్యకలాపాల పర్యవేక్షణ. |
| 2. | ప్రొబేషన్ సర్వీసులు **(ప్రణాళికేతరం)** | 388.58 | 388.58 | 327.03 | ప్రొబేషన్ మరియు మాజీ ఖైదీలకు సేవల విస్తరణ, డిపిఎసి ద్వారా పర్యవేక్షణ, కౌన్సిలింగు పునరావాసం సేవలు. |
| 3. | బాలనేరస్తుల న్యాయం **(ప్రణాళికేతరం)** | 1060.36 | 1060.36 | 834.97 | సదనాలలో చేర్చిన పిల్లలకు నిర్వహణ, పునరావాస సేవల విస్తరణ |
| 4. | జువెనైల్ న్యాయచట్టం (ప్రణాళిక) | 1284.75 | 601.75 | 260.56 | జువెనైల్ న్యాయం కోసం కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం క్రింద సదనాలు నిర్వహణ, ప్రస్తుతం కొత్త ఐసిపిఎస్ పథకంలో విలీనం చేయడమయింది. |
| | మొత్తం | **2875.56** | **2192.56** | **1563.43** | |

# వి. సునితా లక్ష్మా రెడ్డి

**ఇందిరా క్రాంతి పథం, పించన్లు, స్వయం సహాయక సంఘాలు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, వికలాంగుల మరియు బాలనేరస్థుల సంక్షేమ శాఖామాత్యులు**